




# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక





epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 16 వెల : 6.50






గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 19 జనవరి, 2024న మధ్యాహ్నం 3 గంటలకు సామాజిక సమతా సంకల్పసభలో పాల్గొని, సాయంత్రం 6 గంటలకు స్వరాజ్ మైదానంలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం





మ్యూజికల్ ఫౌంటెన్ & ఉద్యానవనం





అంబేద్కర్ జీవిత విశేషాలతో 36 కుడ్య చిత్రాలు





అంబేద్కర్ చైత్య మ్యూజియం

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రత్యేకతలు

- డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎత్తు 125 అడుగులు
- కింద పీఠం (పెడస్టల్) ఎత్తు 81 అడుగులు
- పెడస్టల్ సైజు 3,481 చదరపు అడుగులు
- పెడస్టల్ తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు 206 అడుగులు
- పెడస్టల్ లో జీ+2తో గదుల నిర్మాణం
- బౌద్ధ వాస్తు శిల్పకళలోని కాలచక్ర మహా మండల డిజైన్ తో పీఠం ఏర్పాటు..
- పీఠం (పెడస్టల్) మొత్తం జీ+2 ఐసొసిలెస్, ట్రెపీజియం ఆకారంలో ఆర్సీసీ నిర్మాణం..
- రాజస్థాన్ పింక్ శాండ్ స్టోన్ తాపడంతో పెడస్టల్ నిర్మాణం..

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ ప్రత్యేకతలు

- రూ. 404 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా స్వరాజ్ మైదాన్ ను తీర్చిదిద్దిన జగనన్న ప్రభుత్వం
- 18.81 ఎకరాల స్వరాజ్ మైదానంలో ఆహ్లాదకరమైన ఉద్యానవనం..
- పర్యాటకులను ఆకర్షించేలా, అంబేద్కర్ జీవిత విశేషాలు తెలియచేసి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్..
- డా. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను వివరించే కుడ్య చిత్రాలతో కూడిన కొలనేడ్..
- 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్..
- 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టు..
- చిన్నారులు ఆడుకోవటానికి ప్లే ఏరియా..
- స్మృతివనం ఆవరణలో మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు, స్మృతివనం చుట్టూ ఉదయం, సాయంకాల వేళల్లో వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకునేలా ప్రత్యేక మార్గాలు..



కాలచక్ర మహా మండపం



విహార ఆంఫి థియేటర్



14' ఎత్తు x 22' పొడవు నెమలి ఆకృతి



జీవ కళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు

# జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదు, అది రాష్ట్ర ప్రభుత్వ విధానం ..

డా. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 16 వెల : 6.50

భూగర్భ జలగణన అధికారిపై హత్యాయత్నం 6లో
అయోధ్యకు లక్ష చిన్న లడ్డూలు 350 బాక్సుల్లో తరలింపు





విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ మహాశిల్పం

## అంబేద్కర్ మహాశిల్పం
# నేడే ఆవిష్కరణ

● జాతికి అంకితం చేయనున్న సిఎం జగన్ ● 18 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనం ● రూ. 404 కోట్ల వ్యయంతో నిర్మించిన మహావిగ్రహం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ స్వరాజ్యమైదానంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ రచన రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంశ్య విగ్రహాన్ని శుక్రవారం సిఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఈ విగ్రహాన్ని నిర్మించారు.మొత్తం రూ.404 కోట్లతో 18.81 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దారు.ఈ విగ్రహం ఎత్తు 125 అడుగులు, కింద ≫7

# పేదల ఇళ్ల నిర్మాణానికి వడ్డీ చెల్లింపులు

## లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 46.9 కోట్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ జమ
## 22 లక్షల ఇళ్లలో 8.6 లక్షలు పూర్తి
### అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం: సిఎం జగన్



గురువారం తాడేపల్లిలో ఇళ్ల నిర్మాణ రుణ లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా వారికంటూ కొంత ఆస్తిని ఇవ్వగలిగామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదలందరికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయ పథంలో సాగుతున్నాయన్నారు. అడ్డంకులు, అవాంతరాలు పెట్టేందుకు ఎందరో ప్రయత్నించారని, అయిపప్పటికి ధర్మం విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారికి సొంతింటి కలను నేరవేర్చే దిశలో సిఎం జగన్ నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేసారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామాగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్దిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీనికూడా రీఎంబర్స్‌మెంట్ చేస్తున్నారు. తాజాగా వడ్డీ రాయితీకి అర్హులైన లబ్దిదారులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లింపు చేసారు.ప్రతి ఆరునెలలకు ఒక సారి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసారు.

ఇళ్ల నిర్మాణ రుణ లబ్ధిదారులకు వడ్డీ రీఎంబర్సు మెంటు మొత్తానికి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.12.77లక్షలమంది లబ్దిదారులకు పావలా వడ్డీ రుణాలను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించింది.ఇందులో వాయిదా మీరకుండా 4.07లక్షల మంది రుణం చెల్లింపు చేసారు.వారికి వడ్డీ రిఎంబర్స్‌మెంట్ మొత్తం రూ. 46.9 కోట్లు ఇవాళ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తాలను లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు.
ఈ కార్యక్రమానికి ముందు వర్చువల్‌గా ≫7

## అధికారంలోకి రాగానే
# భూరక్షణ చట్టం రద్దు

### సర్వేలన్నీ టిడిపి-జనసేన కూటమికే అనుకూలం: టిడిపి అధినేత చంద్రబాబు


గురువారం గుడివాడలో ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు

**గుడివాడ జనవరి 18 ప్రభాత వార్త :** తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూరక్షణ చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ భూరక్షణ చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ఈ భూరక్షణ చట్టం వాస్తవానికి భూ భక్షణ చట్టం అని ఆయన విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ అనాలోచిత చర్యలపై విరుచుకుని పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూరక్షణ చట్టం పేరుతో పేదల భూములను దోచుకోవాలని పథకం పన్నారు. జగన్ నీ బిడ్డనంటుప్రచారం చేస్తున్నారని నిజానికి రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని, తడిగుడ్డతో గొంతులు కోసే రకం అని విమర్శించారు. బాబాయిని చంపి చెల్లెలపై కేసు పెటినఘనుడు అన్నారు. కోడి కత్తి కేసులో దళితుడైన శ్రీనుని ఐదేళ్లుగా జైల్లో పెట్టాడన్నారు. జగనన్న బాణం అంటూ తిరిగిన చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడని విమర్శించారు.
విశ్వసనీయతపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా వుందని మద్యపాన నిషేధం చేస్తామంటూ ప్రచారంచేసి ఆశాఖపై రూ.36వేల కోట్లు అప్పుతెచ్చిన మోసగాడని ఆరోపించారు. జాబ్ క్యాలండ్, డీయస్సీ ప్రకటించకుండా యువతను మోసం చేశారాన్నరు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచానికి అనుసందానం చేసి వర్కు ఫ్రమ్ హోంని నడుపుతామని ప్రకటించారు. ప్రపంచంలో అన్నీ కంపెనీలను ఇక్కడికి తెచ్చి యువతకు ఉపాధి కల్పింస్తామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం రాతియుగంలోకి వెళ్లిందని రూ.13 లక్షల కోట్లు అప్పుతెచ్చి ఒక్కొక్క కుటుంబంపై రూ.4 నుంచి రూ.6 లక్షల భారం వేశారన్నారు. సంపద టిడిపి సృష్టిస్తే వైఎస్సార్సీ లూటి ≫7



## రామమందిరంపై పోస్టల్ స్టాంపు
### విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రామ మందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరి మాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ≫7

అయోధ్య విశేషాలు 5లో

## హోంమంత్రి తానేటి వనిత
# గోపాలపురానికి మార్పు

### నాలుగో జాబితా విడుదల చేసిన వైఎస్సార్సీ
### మరి కొందరు ఇన్‌చార్జీలను మార్చిన పార్టీ
### వివరాలు వెల్లడించిన మంత్రి బొత్స, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కసరత్తు,,నేతల చర్చల అనంతరం వైఎస్సార్సీ మరి కొన్ని స్థానాలకు ఇన్‌చార్జిలను మార్పు చేసింది. అభ్యర్థుల మార్పులు,చేర్పుల అనంతరం నాలుగవ విడుదత జాబితాను ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.ఒక పార్లమెంటు స్థానానికి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జీల వివరాలను జాబితాల్లో తెలిపారు.ప్రాంతీయ సమన్వయకర్తలు, ముఖ్యనేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.
మొదటి జాబితాలో 11 ,రెండో జాబితాలో 27, మూడో జాబితాలో 21 స్థానాలకు ఇన్‌చార్జీలను ప్రకటించారు.ఈ జాబితాలో హోం మంత్రి తానేటి వనితకు గోపాలపురం(ఎస్‌సీ) నియోజకవర్గానికి స్థాన చలనం చేసారు. జెడీ నెల్లూరు(ఎస్సీ) స్థానానికి ఎన్.రెడ్డప్ప,శింగనమల(ఎస్సీ) నియోజక వర్గానికి ఎం.వీరాంజనేయులును, ఇటీవలే టిడిపి నుంచి వైకాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ ఎంఎల్‌ఏ నల్లగట్ల స్వామిదాసుకు తిరువూరు(ఎస్సీ),. కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గానికి తలారి వెంకట్రావు, నంది కొట్కూరు(ఎస్సీ) నియోజకవర్గానికి సుధీర్ ధార, మడకశిర(ఎస్సీ) నియోజకవర్గానికి ఈర లక్కప్ప,కనిగిరి నియోజకవర్గానికి దుద్దాల నారాయణ యాదవ్,చిత్తూరు పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గానికి కె.నారాయణస్వామిని ఇన్‌చార్జీలుగా నియమించారు.

## కొనసాగుతున్న
# అంగన్‌వాడీల దీక్షలు

### రేపు అన్ని జిల్లాలలో రాస్తారోకోలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజు కొనసాగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీల సమావేశాన్ని బుధవారం విజయవాడలో నిర్వహించారు. అంగన్‌వాడీల నిరవధిక దీక్షలకు సంఘీభావంగా 20న అన్ని జిల్లాల్లో గంట పాటు రాస్తారోకోలు నిర్వహించాలని నిర్ణయం. సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసారు. నోటీసులకు అంగన్వాడీలు లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదంటూ షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను పార్వతీపురం మన్యం జిల్లాలోని అంగన్వాడీలు ఐసీడీఎస్ కార్యాలయాలలో అందించారు. అయితే కొన్ని చోట్ల సీడీపీవోలు ఆ పత్రాలను స్వీకరించలేదు. దీంతో అంగన్వాడీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. గురువారం ఐసిడీఎస్ కార్యాలయాలకు తమ సమాధాన పత్రాలను అతికిస్తామని స్పష్టం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఎస్మా, నోటీసులకు భయపడేది లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.అనంతపురం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించారు. వందలాది మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులు ఎండలో రోడ్డుపైనే కూర్చొని భోజనాలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. పుట్టపరినత హనుమాన్ సర్కిల్ నుంచి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలోని జ్యోతిబాపూలే పార్కు వదనద అంగన్వాడీలు ప్రభుత్వ నిర్లక్ష్య ≫7

## సుస్థిర అభివృద్ధి, లక్ష్యసాధనకోసం
# శ్రేష్ఠమైన వ్యూహాలు అమలు

### ఆరోగ్యకరమైన గ్రామంతోనే ఆరోగ్యవంతమైన సమాజం
### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్


గురువారం పద్మావతి వర్సిటీలో జాతీయవర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

**తిరుపతిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించటానికి శ్రేష్ఠమైన విధి విధానాలు అమలు చేయడంతో పాటు ఉత్తమ పద్ధతుల అమలకై వినూత్న విధానాలను అవలంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ సూచించారు. భారత పంచాయత్‌రాజ్ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఆరోగ్యకరమైన గ్రామం అనే అంశంపై మూడురోజుల జాతీయ వర్క్‌షాపును గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి ప్రారంభించారు. ఆరోగ్యకరమైన గ్రామం...సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకైఅవలంభించాల్సిన శ్రేష్టమైన వ్యూహాలు, ఉత్తమ పద్ధతులు అమలు చేయడమే జాతీయ వర్క్‌షాపు లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్త ఏర్పాటుతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులలో సర్పంచ్‌లు సలహాలు ఇచ్చేలా ఉండాలన్నారు. భారతదేశంలో పంచాయతీ రాజ్ అభివృద్ధిలో సర్పంచ్ కీలక వ్యక్తి అని అన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం కూడా అన్నారు. గ్రామ సర్పంచ్‌లలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలని, ≫7

# స్కిల్ స్కామ్ కేసు 23కు వాయిదా

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఎసిబి కోర్టులో మరోసారి స్కిల్ డెవలప్‌మెంటు కేసు విచారణకు వచ్చింది. కోర్టులో విచారణ సందర్భంగా, అప్రూవల్‌గా మారిన నిందితుడు సిరీష్ చంద్రకాంత్ షానువిచారించే క్రమంలో కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్యుమెంట్స్‌ను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అడిగారు. సిఐడి కోర్టులో సమర్పించిన డాక్యుమెంట్స్‌కు సంబంధించిన దానిపై పిటిషన్ దాఖలు చేయాలని చంద్రబాబు తరుపున న్యాయవాదులకు ఎసిబి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు సిరీష్ చంద్రకాంత్‌షా స్టేట్ మెంట్ రికార్డును ఎసిబి కోర్టు వాయిదా వేసింది, నారా చంద్రబాబునాయుడు తరపున లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల23వ తేదికి కోర్టు వాయిదా వేసింది.

మునిగిన పడవ 7లో
గుజరాత్‌లో ఘోర ప్రమాదం, 8 మంది విద్యార్థులు మృతి

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

- గురునానక్

# వన్యప్రాణులకు ఏదీ రక్షణ?


అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి.అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్లకార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇలా తమ పంటలకు, ప్రాణాలకు హాని కల్పిస్తున్న వన్య ప్రాణులను ఏదో రకంగా మట్టుపెడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాలో రాయలసీమ చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకు వస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి చంపు తున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. గతవారంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు పెద్దపులులు మృతిచెందిన కేసుకు సంబంధించి నలుగురు అధికారులను బుధవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విష ప్రయోగం ద్వారా పులిని మట్టు పెట్టారని ఆధారాలు లభించడంతో కొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అడవుల విధ్వంసం యధేచ్ఛగా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎర్రచందనం కోసం రాయ లసీమలోని కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలకు లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లింగ్ వెనుక ఉన్న బడా వ్యాపారులను అరెస్టు చేసినా ఇది ఆగడం లేదు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలో శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్ష శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఏదో ఒక రూపంలో ఏదో ఒకమార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మంది కూలీలు చనిపోయారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు. టేకు, ఇతర విలువైన వృక్ష సంపద తరలిపోతున్నది. అటు స్మగ్లర్లు, పదఘట్టనలు, ఇటు అడవుల విధ్వంసంతో ఆ ప్రాంతాలు అతలాకుతలమైపోతున్నాయి. దీంతో వన్యప్రాణులకు ఆహారం సంగతి అటుంచి తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావంతో ఆ ఏరియాలకు స్మగ్లర్ల కదలికలు కొంత తగ్గినా మళ్లీ ఇప్పుడు పుంజుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల వేట నిరాటంకంగా జరుగుతున్నట్లు చెప్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకు పైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందనే ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఆ ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు.పులుల సంఖ్య అంతగా పెరగడం లేదు. ఒకపక్క అడవులు తగ్గిపోవడం మరొకపక్క విజృంభించిన విష ప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింతగా సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### చిన్నదేశం పెద్ద సవాల్

జనవరి 9న భూటాన్ జాతీయ అసెంబ్లీకి జరిగిన తుది దశ ఎన్నికల్లో షేరింగ్ టోబ్గే నాయకత్వంలోని పీపుల్ డెమోక్రటిక్ పార్టీ 47సీట్లకుగాను 20సీట్లు కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం జరిగింది. ప్రపంచంలో అత్యధికజనాభా కలిగిన భారత్,చైనా మధ్యలో 14,824 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన చిన్నదేశం భూటాన్ తన ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టయినా పర్యాటక రంగం కరోనా వలన మందగించడంతో ఆ దేశ ఆర్థిక వృద్ధి గణనీయంగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో భూటాన్ ఆర్థిక వృద్ధి రేటు 1.7 శాతం. దీంతో ఆ దేశం నిరుద్యోగ శాతం 29గా నమోదైంది. స్థూలదేశీయ ఉత్పత్తికంటే స్థూలదేశీయ సంతోషానికే పెద్దపీటవేసే భూటాన్ రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా 2008లో రూపాంతరం చెందింది.

-సాయి సృజన్, పాలకుర్తి

### డాక్టరేట్‌లకు ఉపాధి!

తెలంగాణ రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పిహెచ్‌డి పట్టా పొందిన నిరుద్యోగులను గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో కాంట్రాక్టు విధానంలో లేదా దినసరి కూలీలుగా అయినాకూడా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. చాలా మంది ఉపాధి కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుంది. ప్రభుత్వ ముఖ్యశాఖలైన గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూశాఖ,పోలీసుశాఖ,ప్రభుత్వంప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలుకు వాటిని ప్రచారం చేయడానికి లబ్ధిదారుల ఎంపిక నిధుల విడుదల వంటి అంశాలను పరిశీలించడం ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగామ

### దారి దీపాలు

చాలా చోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం చూస్తుంటాం. విద్యుత్,నీరు,ఆహారం, డబ్బులు ఏదీ అవసరానికి మించి వాడరాదు. దుబారాకు చరమగీతం పాడాలి. ఇలాచేయడంవల్ల పుడమి తల్లి కూడా సంతోషిస్తుంది. తద్వారా ముందు తరానికి దారిదీపాలవుతాయి.

-ఆర్. వెంకటేశ్ చరణ్, బెంగళూరు

### చైనా వలలో మాల్దీవులు

ప్రపంచం అంతా మనలను చూస్తున్న వేళ్ల భారత విదేశాంగ విధానంలో మాలదీవులతో ఒక చిక్కొచ్చిపడింది. మాలదీవులలో చైనా అనుకూల వైఖరి అవలంబించే పార్టీ అధికారంలోకి వచ్చి చైనా ప్రతిపాదించిన వన్‌బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టు వలలో పడి ఒక శ్రీలంక, పాకిస్థాన్‌లాగా మారడానికి సిద్ధంగా ఉంది. కరోనా సమయంలో ప్రపంచదేశాలకు కరోనా టీకా సరఫరా చేసి భారత్ తన పేరు ప్రతిష్టలు పెంచుకుంటే మాలదీవులు మాత్రం వద్దుపొమ్మని అంటుంది. దాని పర్యవసానాలు మొన్న జరిగిన మేయర్ ఎన్నికల గుణపాఠంతో నేర్చుకుంటారో లేదా తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చేతులు కాల్చుకుంటుందో కాలమే సమాధానం చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ

### అసలు సమస్యలు పట్టించుకోండి

శిలలు,శిల్పాలు పాతకాలపు కమ్యూనికేషన్ సాధనాలు ప్రచార సాధనాలు. ఆధునిక యుగంలో వాటి అవసరం లేనేలేదు. నిజంగా శ్రీరాముడు గొప్పవాడు. అంబేద్కర్ గొప్పవాడు. అలాగని వారి విగ్రహాలు విపరీతంగా కట్టి వాటి ప్రతిష్ట కోసం వాటి ఉత్సవాల కోసం నోములు చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో ఏమీ ఆలోచించకుండా సమస్యల్ని చెప్పనీయకుండా మైండ్ డైవర్ట్ చేస్తూ అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు 19వ తారీఖున 22వ తారీఖున ప్రకటించడం అంత మంచిదికాదు. శ్రీరాముడు భావజాలం ఉన్న తెలుగు పాఠాలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిగొప్పదైన భారత రాజ్యాంగం గురించి పాఠ్యాంశంగా ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో కేజి నుండి పిజి వరకు ప్రవేశపెట్టి నూటికి నూరు మార్కులు వచ్చేలా చేయాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చేనేత కార్మికులలో నైపుణ్యాన్ని పెంచాలి

***మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధిచేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది.***

**చిలగాని జనార్ధన్**

మారుతోన్న కాలానుగుణంగా రాష్ట్రంలో చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమల్లో మార్పు రావడంలేదు. అధునాతన శిక్షణ ఉత్పత్తులు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలేవీ కల్పించడం లేదు. అల్పకాలికంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడం మినహా ఇప్పటివరకు దీర్ఘకాలిక ప్రణాళిక, అందుకు తగ్గచర్యలు తీసుకున్న దాఖలాలేవీ లేవు. ప్రచార ఆర్భాటాలకోసం పరిశ్రమలు నెలకొల్పుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మినహా క్షేత్రస్థాయిలో పరిశ్రమల అభివృద్ధి తద్వారా సాధించిన ప్రగతి ఏమీ లేదు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 15వేల మందికిపైగా కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలిస్టర్ బట్టకు ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ లేకపోవడం, ఇప్పటివరకు నేసిన వస్త్రాలు అమ్ముడుపోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేశారు. దీనికితోడు గత బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు సుమారు రూ. 250 కోట్లు ప్రభుత్వం నుండి రాకపోవడంతో చిన్న,మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.కొద్దికాలం క్రితం ఇక్కడి టెక్స్‌టైల్ పార్కులో ఇదే సంక్షోభం ఎదురైతే ఆర్వీఎం వస్త్రాల ఉత్పత్తికి ఆదేశాలిచ్చింది ప్రభుత్వం. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే పని దొరుకుతుంది. కాగా సిరిసిల్లలో 90 శాతం వరకు ఉత్పత్తిచేసే పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి కార్మికులకు పూర్తిస్థాయిలో పనిలేకుండాపోయింది. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసుకోవడంతో, సిరిసిల్ల పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడం లేదు. మహారాష్ట్రలోని మాలేగాంలో తక్కువ ధరకు పాలిస్టర్ వస్త్రాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తదితర బడా వ్యాపారవేత్తలు అక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35 కోట్లకుపైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. ఒకవైపు కొనుగోళ్లు జరగక, మరోవైపు తెలంగాణ సర్కారు నుండి వస్త్రాల ఆర్డర్స్ లేకపోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభం లోనికి నెట్టివేయబడింది. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చేసే చీరల ఉత్పత్తిపై సిరిసిల్ల కార్మికులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సుమారు కోటివరకు చీరల ఉత్పత్తిలో 12వేల మంది ఇక్కడి కార్మికులకు ఐదు నెలలపాటు ఉపాధి పొందుతున్నారు. ఇందుకు గత ప్రభుత్వం మూడు వందల కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. వీటితోపాటు క్రిస్మస్, రంజాన్ పండుగలకూ ఆయా సామాజిక వర్గాలకు దుస్తులు పంపిణీ చేసేది సర్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగిస్తుందా? లేక రద్దు చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.



ఇక్కడి కార్మికులకు ఐదు నెలల వరకు ఉపాధి మినహా, ఈ చీరల వినియోగం శూన్యమనే విమర్శలున్నాయి. గతంలో జనవరిలో ఆర్డర్ ఇచ్చి,మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ పరిస్థితుల్లో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సాహసిస్తుందా అనే సందేహాలువ్యక్తం అవుతున్నాయి.రాష్ట్రంలో టెక్స్‌టైల్ తయారీలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి2017లో అప్పటిప్రభుత్వం 1,190 ఎకరాల్లో పత్తిని పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుకుశ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. దీని పెట్టుబడి సామర్థ్యం రూ.11,586 కోట్లుగా నిర్ణయించింది. ఇందుకోసం 3,400 కోట్లు పెట్టుబడితో దాదాపు 23,800 ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేశ, విదేశాలకు చెందిన 22 మంది పారిశ్రామికులతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది గత సర్కారు.కాని కార్యాచరణకు నోచుకోలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 సంవత్సరంలో 59.26 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆపెరల్ పార్కు 88.74 ఎకరాలలో వీవింగ్ పార్కుకు శ్రీకారం చుట్టింది అప్పటి ప్రభుత్వం. ఇక్కడ కూడా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం పెట్టుకుంది. అయితే ఇవేమీ పూర్తికాకపోవడంతో లక్ష్యం నెరవేరలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పూర్తికి ఏం చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తినెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కుటీర పరిశ్రమగా చేనేత ఉండేది. అనేక కారణాలవల్ల ఈ పరిశ్రమ కుంచించుకుపోతుంది. ఇందులో నుండి ఇతర రంగాలకు వలసలు పెరుగుతుండగా కొత్తగా ఎవరూ ఇందులోకి వచ్చేందుకు సాహసించడం లేదు. చేనేత సహకార సంఘాలు కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ పోటీని తట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, బీమా లాంటి పథకాలు అమలు చేసినా, తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలేవీ ఇవ్వడం లేదు.2017లో నేతన్నకు చేయూత స్కీమ్‌ను ప్రవేశపెట్టి అప్పటి సర్కార్ 2023 వరకు కొనసాగించింది. చేనేత కార్మికుడి ఉత్పత్తి వేతనంలో ఎనిమిది శాతం బ్యాంకులో జమచేస్తే రాష్ట్రప్రభుత్వం 16శాతం జమ చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.56.71 కోట్లు విడుదల చేసింది. దీంతోపాటు 36వేల మంది నేతన్నలకు ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసింది. అనేక పథకాలు రూపొందించి అమలు చేసినా,శాశ్వత ప్రాతిపదికన లబ్ధిచేకూరడం లేదు.ఇందుకు మూస ధోరణి వస్త్రోత్పత్తులే ఇందుకు కారణంగా చెప్పాల్సి వస్తుంది. మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది. •

# మన విద్యావిధానంలో మార్పు రావాలి

**ఎన్.సీతారామయ్య**

ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేట్‌కు పట్టంకట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకుపాల్పడింది.దానికి కొద్దిరోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి)సమాచారం ప్రకారం 2022లో దేశం మొత్తం మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటి తరం విద్యార్థులకు ఎందుకని చీకటి కుహరంగా మారుతుంది. ఇరవైయేళ్ల క్రితం ఇంతగా లేని ఆత్మహత్యలు ఇప్పుడెందుకు యేడాదికి వెయ్యికి పైబడి చోటు చేసుకుంటున్నాయి. దేశంలో వేళ్లూనుకున్న నయా ఉదారవాద ఆర్థికవిధానాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి.సమాజ ఉత్థాన పతనాలను చరిత్ర ఆటుపోట్లను వివరించి, ఆత్మస్థైర్యాన్ని పెంచే సామాజిక శాస్త్రాల బోధన అవసరమే లేదని తేల్చిపడేశాయి. తీవ్రమైన పోటీ, ఒత్తిడి గొప్ప ఫలితాలను ఇస్తాయన్న యాంత్రిక ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికితోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరసనగళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీసింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటి నుంచో



ఉన్నప్పటికీ ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన ఆర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ కార్పొరేట్ చదువుల తోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించడం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్యతరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల మీద క్షణక్షణం ఒత్తిడిని రాజేస్తున్నాయి. దీనికితోడు అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లలను నిరంతర ఒత్తిడితో బలి చేయడం తప్ప ఎక్కడా ఉత్తేజాన్నిచ్చే ఆటపాటల జాడ లేదు. సాధించి తీరాలనే పోటీ ఉపదేశాలు తప్ప వినోద వికాసాలకు విలువలేదు. మార్కులూ ర్యాంకుల లెక్కలతోనే విద్యాసంస్థల మూలమూలలూ పిక్కటిల్లుతున్నాయి. ఇలాంటి ఊపిరి సలపని పీడన వాతావరణంలో నిర్దేశిత లక్ష్యాలను చేరలేదనో, చేరలేమనో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలు ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద ఆర్థికవిధానాల చట్రాన్ని బద్దలుకొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి.ఆటలూ, పాటలతో కూడిన చదువు,తలకు,తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించడానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి.గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే. కానీ జీవితం వాటన్నింటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను ఆమూలాంగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నేటి విద్యార్థులకు అందుబాటులోకి రావాలి. దానికి తగ్గట్టుగా విద్య విధానం మార్పు రావాలి. తల్లిదండ్రుల తీరుమారాలి. •

# డిజిటలైజేషన్‌తో ఎల్ఐసి వృద్ధి సాధించేనా?

**జి. కిషోర్ కుమార్**

దేశీయ పొదుపును ప్రోత్సహించడానికి, ప్రజల పొదుపుకు భద్రత కల్పించడానికి, జీవిత బీమా సౌకర్యాన్ని ఒక సామాజిక బాధ్యతగా, ప్రభుత్వం తరపున సావెరిన్ గ్యారెంటీ ఇచ్చి ప్రీమియం రూపంలో పొదుపును సమీకరించడానికి, ప్రైవేట్ వ్యక్తుల మోసాలబారి నుండి ప్రజల సొమ్మును పరిరక్షించడానికి జీవిత బీమా రంగ జాతీయికరణ స్వాతంత్ర్యానంతరం ఆర్థికరంగంలో ఒక ప్రధానమైన మైలురాయి. ప్రభుత్వం జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలహీనపరిచే చర్యలకు ఉపక్రమిస్తున్న ప్రస్తుత తరుణంలో, జీవిత బీమా పరిశ్రమను జాతీయికరణ చేయవలసి వచ్చిన పరిస్థితుల నేపథ్యాన్ని చర్చించాల్సిన అవశ్యకత ఉంది. జనవరి 19వ తేదీన జీవిత బీమా రంగ జాతీయికరణ దినోత్సవంగా భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక రంగంలో నిర్వహించిన కీలకపాత్ర గుర్తుచేసుకోవడం ఎంతైనా ముదావహం.19 జనవరి దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల వద్ద నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారతదేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు జనవరి 19, 1956 నుండి ఇప్పటివరకు ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడంలో ఎల్ఐసి కృతకృత్యమైనది. సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 67 సంవత్సరాలుగా జాతీయికరణ లక్ష్యసాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 31,మార్చి 2023 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగానూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టులలో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జలు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు.టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. 1956లో కేవలం ఐదు కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూ రెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ




నేడు జీవిత బీమా సంస్థ జాతీయికరణ దినోత్సవం

నియమాల ప్రకారం 100 కోట్ల పెట్టుబడిగా మార్పు చేసుకుంది. ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనేలక్ష్యంతో ప్రారంభమైన ఎల్ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత గ్రూపు ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది. 95 శాతం సర్‌ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన ఐదు శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో ఆరు దశాబ్దాలపైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది.ఎల్ఐసి 45,50,571.73 కోట్ల రూపాయల ఆస్తుల విలువను,40,81,326.41కోట్ల లైఫ్ ఫండ్‌ను కలిగి ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ. ఎల్ఐసి ప్రతి సంవత్సరం సుమారు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ 43,97,205 కోట్లుగా నమోదుచేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. ఎల్ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 1,831.08 కోట్లు ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది. భారతదేశ బీమా రంగంలో ప్రైవేట్, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీపడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వరంగ ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్ఐసి మొత్తం ఆదాయం 7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లెయిములను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6శాతం డెత్ క్లెయిములను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ఎక్కువ మంది పట్టాదారులను కలిగి ప్రపంచంలోనే ఎల్ఐసి అతి పెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్ఐసి ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయికరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎల్ఐసి, ఎస్‌బిఐను దాటి అత్యంత విలువైన ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వ అంతిమ లక్ష్యం, ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే. 2047 నాటికి అందరికి జీవిత బీమా అందించాలనే పేరుతో డిజటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికంగా ఉపయోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ మూలధన అవసరాల మార్పులు,ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, డైరెక్ట్ మార్కెటింగ్ మోడల్స్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావడానికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రయత్నిస్తోంది. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయీకరణ ముందు పరిస్థితులకు తీసుకువెళ్లే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైనమొత్తం ఫిర్యాదులలో 50.41శాతం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినదే గమనార్హం. •

19-01Pg5sexHMNWJQEC:Layout 1 1/1/02 5:54 AM Page 1



# అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం




## అసోం ప్రస్తుత సర్కార్ అవినీతిమయం

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ

**జోర్హాట్(అసోం), జనవరి 18:** దేశంలో అత్యంత అవినీతిప్రభుత్వం, అవినీతి సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అస్సాంలో మాత్రమేనని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోంలో అత్యంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అలాగే అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం అని పేర్కొన్నారు. శివసాగర్‌జిల్లాలోని హాలోటింగ్ వద్ద తనను కలిసేందుకు వచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయ్‌యాత్ర నాగాలాండ్‌నుంచి అసోంలోకి ప్రవేశించింది. దేశంలో ప్రజాధనం దోపిడీచేస్తూ మతవిద్వేషాలను బిజెపి, ఆర్‌ఎస్ఎస్‌లు రెచ్చగొడుతున్నాయని ఆయన అన్నారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో అసోం ప్రభుత్వ అవినీతి చిట్టాపై మాట్లాడతామని అన్నారు. తర్వాత జోర్హాట్ జిల్లాలోని నకారాచి వద్ద దేబేరా పార్ వీధి సభలో కూడా రాహుల్ మాట్లాడారు. గిరిజనులకు ద్రోహంచేస్తున్నారని, తేయాకు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉంచేసారని, అస్సాంలోని స్వదేశీ తెగలకు సంబంధించిన సమస్యలను కావాలనే పక్కనపెట్టారని ఆరోపించారు. అస్సాంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికే ఎక్కువప్రాధాన్యం ఇస్తోందన్నారు.

వాస్తవానికి అస్సాం ముఖ్యమంత్రి అంత అవినీతి పరుడు మరెక్కడా లేరని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కుటుంబం మొత్తం అవినీతితో రాజ్యమేలుతున్నారన్నారు. ఆయన పిల్లలు, ఆయన ఆయన భార్య మొత్తం అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బుతో అసోం ప్రజలను కొనుగోలు చేయవచ్చని భావిస్తున్నారన్నారు.

అయితే అసోం ప్రజలు అంత తెలివితక్కువ వారు కాదని, వారికి వెలకట్టలేరని రాహుల్ స్పష్టం చేసారు. ఆయన చేపట్టిన న్యాయ్‌యాత్ర బస్సు టాప్‌నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ యువతకు రాష్ట్రంలో ఉపాధిలేక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగంతో భారత్ వికసించలేదని, అన్ని ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామని, చిన్నమధ్యతరహా పరిశ్రమలను పునరుద్ధరించి ఎక్కువ కొలువులు సృష్టిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే అసోం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకం దరఖాస్తులకోసం క్యూలలో నిలుచున్న మహిళలు రాహుల్‌గాంధీ కాన్వాయ్ అటుగా రాగానే క్యూలను వదిలేసి రాహుల్‌ను కలిసి కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. నకచారి ప్రాంతంలో భారీ సంఖ్యలో మహిళలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డగించి మరీ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

రాహుల్‌కూడా బస్సునుంచి బయటకు వచ్చి వారందరికీ అభినందనలు తెలిపారు. అనేకమంది రాహుల్ పాదాలను తాకేందుకు ముందుకువస్తే వారిని వారించారు. మహిళలు మొత్తంగా రాహుల్ గాంధీతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. వారి జీవనశైలి, స్థితిగతులగురించి రాహుల్‌గాంధీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఈ విడియోలను ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌పై పోస్టుచేయడంతో భారీ స్పందన వచ్చింది.

# అయోధ్య విశేషాలు





## గర్భాలయంలోకి చేరిన 'రామ్‌లల్లా'!

**అయోధ్య, జనవరి 18:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అనుబంధంగా ఏడురోజల పాటు సప్తాహకార్యాచరణ సాగుతోంది. అయోధ్య కమిటీ ఎంపికచేసిన 51 అంగుళాల రాముని విగ్రహాన్ని గురువారం తెల్లవారుఝామున క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. వేదమంత్రోచ్ఛారణ, జైశ్రీరామ్ నినాదాలమధ్య ఆలయంలోనికి విగ్రహాన్ని చేరవేసారు. విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించే అవకాశం ఉందని శ్రీరామమందిర నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట వేడుకకు ముందువరకూ పూజాకార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రస్తుతం ఏడురోజుల పూజాసప్తాహం కొనసాగుతున్నట్లు తెలిపారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్‌చెక్కిన 51 అంగుళాల పొడవు 150 నుంచి 200 కిలోల బరువున్న రామ్‌లల్లా విగ్రహాన్ని అయోధ్య గర్భగుడిలో ప్రతిష్టాపన చేసేందుకు వీలుగా గర్భగుడిలోకి చేర్చే ప్రధాన ప్రక్రియ గురువారం ముగిసింది.

ఈనెల 21వరకూ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రాణప్రతిష్ఠరోజునకూడా కొన్ని కార్యక్రమాలుంటాయని ట్రస్ట్‌ప్రతినిధులు తెలిపారు. రామాలయంలో ప్రాణప్రతిష్ట మధ్యాహ్నాం 12.20 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నాం ఒంటిగంట లోపు ముగుస్తుంది. అంతకుముందు బుధవారం ప్రధాన విగ్రహం ప్రతీకాత్మక ప్రతిరూపాన్ని ఆలయంలోకి తెచ్చారు. కలశపూజనిర్వహించారు. ప్రస్తుతం 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్టకు సంబంధించిన క్రతువులు నిర్వహిస్తున్నారు.

# ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు



## అది ఆ రెండు దేశాల అంతర్గత వ్యహారం : భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడిన విషయం విదితమే. 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన రెండు స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులపై భారత్‌స్పందిస్తూ.. ఇది పూర్తిగా పాక్, ఇరాన్‌ల అంతర్గత వ్యవహారమని తెలిపింది. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని తేల్చి చెప్పిన విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకున్న చర్యలను అర్థం చేసుకోగలమని అన్నారు. అటు.. పాకిస్థాన్ కూడా ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేసింది. ఇరాన్ దాడుల్ని తీవ్రంగా పరిగణించిన పాక్.. ఇందుకు తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించినట్లుగానే క్షిపణి దాడులకు తెగబడింది. అయితే.. ఇరాన్‌లోని ఏడు ప్రాంతాల్లో బలూచ్ వేర్పాటువాద సంస్థలకు చెందిన శిక్షణ శిబిరాలే లక్ష్యంగా పాక్ దాడులు జరిపింది. అటు.. ఇరాన్ చేసిన దాడులకు నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాక్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో సంప్రదించేందుకు ఎన్నో మార్గాలు ఉండగా.. వాటిని కాదని ఇలా దాడులను ఎంచుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడింది.

మరోవైపు.. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్-అబ్దుల్లాహియా ఈ దాడులపై మాట్లాడారు. తమ దేశం 'ఇరానియన్ టెర్రరిస్ట్ గ్రూప్'ను లక్ష్యం చేసుకొని దాడులు చేసిందని.. సోదర దేశమైన పాకిస్థాన్ జాతీయుల్లో ఎవరినీ టార్గెట్ చేయలేదని స్పష్టతనిచ్చారు. కాగా.. ఇరాన్, పాక్ చేసుకున్న పరస్పర దాడుల్లో మొత్తం 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్లున్న అధికారులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా.. అమెరికా, చైనా దేశాలు సైతం ఈ దాడులపై స్పందించాయి. ఇరాన్ మూడు దేశాల సార్వభౌమ సరిహద్దులను 48 గంటల్లో ఉల్లంఘించిందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది. చైనా మాత్రం తటస్థ వైఖరిని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతను పెంచే చర్యలను నివారించాలని, తమ తమ ప్రాంతాలను శాంతియుతంగా ఉంచాలని ఇరుపక్షాలను కోరుతున్నామని చెప్పుకొచ్చారు.



### జమ్మూకాశ్మీర్‌లో పేలిన

# ల్యాండ్‌మైన్

### ఆర్మీ జవాన్ మృతి

**శ్రీనగర్, జనవరి 18:** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) సమీపంలో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టడంతో పేలుడు సంభవించి భారత ఆర్మీ జవాను ప్రాణాలు విడిచాడు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. రాజౌరీ జిల్లా నౌషేరాలో నియంత్రణ రేఖ వెంబడి సైనికులు పెట్రోలింగ్‌లో ఉండగా ఒక జవాను ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో ప్రమాదవశాత్తూ అది ట్రిగ్గర్ అయింది. దీంతో పేలుడు సంభవించడంతో ముగ్గురు ఆర్మీ జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఉధంపూర్‌లోని కమాండ్ ఆసుపత్రికి తరలించగా, ఒక సైనికుడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే మరణించిన జవాన్ వివరాలను భారత ఆర్మీ వెల్లడించలేదు.

# అయోధ్య ప్రారంభోత్సవం కోసం మోడీ అనుష్ఠానం ఇదే



**న్యూఢిల్లీ:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ అనుష్టానం పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నేలపై నిద్రపోతున్నారు.సాత్విక ఆహారం తీసుకోవడం కేవలం కొబ్బరి నీళ్లమాత్రమే తాగుతున్నారు. ఉదయం లేవగానే యోగా, వ్యాయామం ధ్యానం చేస్తూ గడుపుతున్నారు.'అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్ను పుట్టించిట్లుగా భావిస్తున్నాను. ఈ ఘట్టం మనసును ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది.నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నారు అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచానికీ పవిత్ర సందర్భం' అని ప్రధాని మోడీ తెలిపారు.జనవరి 22న అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగనుంది.దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రధానితోపాటుగా దేశ విదేశాల నుండి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. ఆలయాన్ని నిర్మించిన కార్మికులు కుటుంబాలకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.వారిలో సామాన్యల నుంచి దేశాధినేతలున్నారు.

# కృత్రిమ మేధలో ఐదు లక్షలమందికి టిసిఎస్ శిక్షణ




**న్యూఢిల్లీ, జనవరి 18:** ఐటిసేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీసర్వీసెస్ తన మొత్తం వర్క్‌ఫోర్స్‌కు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఐదు లక్షలమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చి ప్రస్తుత అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. టిసిఎస్ ఇప్పటికే 250కిపైగా జనరేటివ్ కృత్రిమ మేధ ప్రాజెక్టుల్లో ఉంది. ప్రపంచంలోనే ఏకైక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణపొంది ఇంజనీర్ల సంస్థగా తయారుచేయాలని చూస్తోంది ఇప్పటికే టిసిఎస్ 1.50 లక్షలమంది ఉద్యోగులకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చింది. ఏడునెలల కాలంలోనే ఉద్యోగులకు ఈ విభాగంలో తర్ఫీదునిచ్చింది. టిసిఎస్ ఇటీవలే ఇందుకోసం ఎఐ ఎక్స్‌పీరియన్స్‌జోన్‌ను ప్రకటించింది. ఈ జోన్‌లో ఉద్యోగులు, అభ్యర్థులకు అభ్యాసపూర్వక శిక్షణతోపాటు వివిధ మేజర్ సంస్థలనుంచి వచ్చే ఆఫర్లలోకూడా అభ్యర్థులకు చేయూతనిస్తుంది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలనుంచి వచ్చే ఆఫర్లపరంగా ఇంజనీర్లకు పలు సూచనలు మార్గదర్శకాలతోపాటు తర్ఫీదు నిస్తుందని టిసిఎస్ ఎఐక్లౌడ్‌యూనిట్ హెడ్ శివగనేశన్ తెలిపారు. పారిశ్రామిక, ఐటి కార్పొరేట్ రంగంలో కృత్రిమ మేధకు అపార అవకాశాలున్నాయని అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభ్యాసపూర్వక శిక్షణ తర్ఫీదుతో ఇంజనీర్లను తయారుచేస్తున్నట్లు తెలిపారు. వర్క్‌ఫోర్స్‌కు ముందు శిక్షణ ఇవ్వడం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకుపోవడం వంటి అంశాలపై కీలక శిక్షణ ఇస్తోంది. జనరేషన్ అడాప్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై గడచిన ఏడునెలలుగా 1.50 లక్షలమందికి శిక్షణ ఇచ్చినట్లు శివగనేశన్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవం ఉన్న వర్క్‌ఫోర్స్ సంస్థగా టిసిఎస్‌ను రూపొందించనున్నట్లు టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ అధికారి హానయరిక్ విన్ తెలిపారు.

# రామమందిర వేడుక సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే హాలిడే

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరో నాలుగు రోజుల్లో ప్రాణప్రతిష్ట నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ వేడుక దృష్ట్యా జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సగం రోజు మాత్రమే పనిచేస్తాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ప్రకటించింది. రామ్ లల్లా ప్రాణప్రతిష్ట వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా దేశంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు జనవరి 22న మధ్యాహ్నాం 2.30 వరకు మూసిఉంటాయి అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత శాఖ పేర్కొంది. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రోజు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## 'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

### సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు



**న్యూఢిల్లీ, జనవరి 18:** కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితో పాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యచేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈకేసులో 11 మంది దోషులు 15 యేళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం కొన్ని కథనాలు వెలువడ్డాయి.

# ప్రధానిమోడీ పర్యటనకు 22 వేలమందితో బందోబస్తు

**చెన్నై, జనవరి 18:** ప్రధానిమోడీ పర్యటనకోసం గ్రేటర్ చెన్నై నగర పోలీసులు 22 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. శుక్రవారం ప్రధానిమోడీ చెన్నై పర్యటనకు వస్తున్నారు. ఆరవ ఖేలో ఇండియా యువ క్రీడోత్సవాలను ప్రారంభిస్తారు. పెరియామెట్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ క్రీడలనుప్రారంభిస్తారు. గ్రేటర్‌చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్‌రాథోర్ ప్రత్యేక భద్రతా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్‌యూనిట్లు, సాయుధ రిజర్వు, కమాండో ఫోర్స్, పోలీస్ సిబ్బందిని మోడీ పర్యటన బందోబస్తుకు వినియోగిస్తున్నారు. వీటితోపాటు తమిళనాడు స్పెషల్‌పోలీస్ సిబ్బందిని కూడా బందోబస్తుకు నియమించారు.


ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు రాథోర్ చెప్పారు. నగరంలో మోడీ పర్యటన రూటులో రెడ్‌జోన్లను కూడా గుర్తించారు. అలాగే కొన్ని ముఖ్య కీలకకేంద్రాలను కూడా గుర్తించి ఆప్రాంతాల్లో నోఫ్లైడ్రోన్ జోన్‌లుగా ప్రకటించారు. ఇతర వైమానిక ఉపకరణాలు ఏవీకూడా మోడీ పర్యటన ఆసాంతం ఎగరకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటే ప్రధాని మోడీ అక్కడ పార్టీ పరమైన సమావేశంలోకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

# ఇండిగో,ముంబయి ఎయిర్‌పోర్టులకు భారీ జరిమానా

**ముంబయి,జనవరి 18:** విమానం ఆలస్యం కావడంతో ప్రయాణీకులురన్‌వే పక్కనే నేలపై కూర్చుని భోజనం చేసిన ఘటనలో ఇండిగో విమానయాన సంస్థ, ముంబయి ఎయిర్‌పోర్టుపై డైరెక్టరేట్‌జనరల్ కార్యాలయం సివిల్‌ఏవియేషన్ సెక్యూరిటీ ఆగ్రహం వ్యక్తంచేసాయి. అంతేకాకుండా అటు ముంబయి ఎయిర్‌పోర్టు, ఇటు ఇండిగో విమానయాన సంస్థకు జరిమానా విదించాయి. ప్రయాణీకుల అసహనానికి కారణమైన ఇండిగో సంస్థపై రూ.1.5 కోట్ల జరిమానా, ముంబయి ఎయిర్‌పోర్టుకు 90 లక్షల రూపాయల జరిమానాలు విధించాయి. జనవరి 15వ తేదీన గోవానుంచి బయలుదేరిన విమానం ఢిల్లీకి వెళ్లాల్సిఉంది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పొగమంచుకారణంగా ఢిల్లీకి బదులు ముంబయిలో దిగింది. చాలాసేపు విమానంలోనే వేచి ఉన్న ప్రయాణీకులు విసిగిపోయి కిందకు దిగొచ్చి రన్‌వేపక్కనే కూర్చుని భోజనాలుచేసారు. ఈ ఘటనను పౌరవిమానయానశాఖ సీరియస్‌గా తీసుకుంది,. రన్‌వేపై ప్రయాణీకుల కదలికలను నియంత్రించకుండా ముంబయి ఎయిర్‌పోర్టు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపించారని డిజిసిఎ ఆగ్రహం వ్యక్తంచేసింది.

# జాంబియాలో కలరా విజృంభణ

## 400 మంది మృతి, 10వేల మందికి సోకిన వ్యాధి



**లుసాకా, జనవరి 18:** ఆఫ్రికా దేశం అయిన జాంబియా కలరా విజృంభణతో వణికిపోతోంది. రోజురోజుకు కలరావ్యాధి వ్యాప్తి ఎక్కువ కావడంతో అక్కడి ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కలరా సోకిన వారి సంఖ్య ఆ వ్యాధి సోకి చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం అక్కడ తీవ్ర సంచలనంగా మారుతోంది. తాజాగా విస్తరిస్తున్న కలరా కారణంగా జాంబియాలో మృతిచెందదిన వారి సంఖ్య 400 దాటింది. మరో 10 వేల మందికి సోకినట్లు జాంబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు. కలరా భయంతో జాంబియాలోని పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం కట్టడి చర్యలను ముమ్మరం చేసింది. గతేడాది అక్టోబర్ నెలలో జాంబియాలో కలరా వ్యాప్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆ దేశంలో 412 మంది మరణించగా 10,413 కేసులు నమోదయ్యాయి.

దేశంలోని సగం జిల్లాలు, 10 ప్రావిన్సుల్లోని తొమ్మిదింటిలో కలరాను కనుగొన్నట్లు జాంబియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2 కోట్ల జనాభా ఉన్న జాంబియాలో రోజుకు 400 కంటే ఎక్కువ కలరా కేసులు నమోదవుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే జాంబియాలో కలరాని నివారించేందుకు సామూహిక టీకా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. దీంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. కలరా సోకి తీవ్ర అవస్థలు పడుతున్న రోగులకు దేశ రాజధాని లుసాకాలో ఉన్న భారీ ఫుట్‌బాల్ స్టేడియంలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసింది. బాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సోకితే తీవ్రమైన డయేరియాకు కారణం అవుతుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 2023 ప్రారంభం నుంచే మలావీ, మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాల్లో కలరా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో అతీ తీవ్రమైన కలరా వ్యాప్తి 2023లో మలావీ దేశంలో అత్యంత దారుణంగా ఉందని గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నైజీరియా, ఉగాండా, దేశాలతో పాటు మరో 30 దేశాలు గత కొన్ని యేళ్లుగా కలరా విజృంభణకు గురయ్యారని తెలిపింది. ఎన్నోసార్లు కలరా వ్యాప్తి చెందింది. అయితే ఇందులో ఎక్కువ కేసులు రాజధాని లుసాకాలోనే నమోదు కావడం సంచలనంగా మారింది. 60 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఫుట్‌బాల్ స్టేడియాన్ని జాంబియా ప్రభుత్వం తాత్కాలిక ఆసుపత్రిగా మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి జాంబియాకు దాదాపుగా 14 లక్షల కలరా డోసుల వ్యాక్సిన్ అందింది. త్వరలోనే మరో 2 లక్షల డోసులు వస్తాయని జాంబియా అధికారులు అంచనావేస్తున్నారు.

# శ్రీనగర్ కాల్పులకు యాసిన్‌మాలిక్ పర్యవేక్షణ

## ఢిల్లీకోర్టులో జెకెఎల్‌ఎఫ్ నేతను గుర్తించిన ప్రత్యక్ష సాక్షి



**న్యూఢిల్లీ, జనవరి 18:** జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 1990లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిపై జరిగిన కాల్పుల్లో వేర్పాటు వాద నాయకుడు యాసిన్‌మాలిక్ ఉన్నాడని నాటి సంఘటన ప్రత్యక్ష సాక్షి కోర్టులో వాంగ్మూలం ఇచ్చాడు. ఐఎఎఫ్ అధికారి రవిఖాన్ మరో ముగ్గురు ఆనాడు యాసిన్ జరిపిన కాల్పుల్లో మృతిచెందారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1990 జనవరి 25న యాసిన్ మాలిక్ రావల్పోరా ప్రాంతంలో ఈ కాల్పులకు తెగబడినట్లు తేలింది. ఐఎఎఫ్ సిబ్బందిలో ఒకరయిన రాజ్‌వర్ ఉమేశ్వర్ సింగ్‌మాలిక్‌ను గుర్తుపట్టాడు. సిబిఐ విచారణలోభాగంగా వర్చు వల్‌గా జరిపిన విచారణలో యాసిన్‌మాలిక్‌ను గుర్తించినట్లు తేలింది. మాలిక్‌ను 2018 నుంచి ఢిల్లీలోని తీహార్‌జైలులోఉంచారు. యాసిన్ మాలిక్ ఆధ్వర్యంలోని ఉగ్రవాదుల బృందం ఐఎఎఫ్ సిబ్బందిపై కాల్పులుజరిపారు. ఈదాడిలో నలు గురుచనిపోగా 22మంది తీవ్రగాయాలపాల య్యారు.

ఆనాడు జెకెఎల్‌ఎఫ్ నేతగా యాసిన్ మాలిక్ కొనసాగాడని తేలింది. 1990లో మాలిక్‌ను అరెస్టుచేసారు. సిబిఐ అదే ఏడాది ఆతనిపై ఛార్జిషీటు నమోదుచేసింది. ఆ తర్వాత విచారణ జరగలేదు. 1994లో ఈ మాలిక్ విడుదలయ్యాడు. హైకోర్టు ఆయనపై విచారణకు స్టే ఇచ్చింది. ఆ తర్వాత మాలిక్ జెకెఎల్‌ఎఫ్‌ను చీల్చి అహింసావాద విభాగానికి నాయకుడిగా వచ్చాడు.సంస్థ వ్యవస్థాపకుడు అమానుల్లాఖాన్ మాత్రం హింసాత్మక విభాగానికి నాయకుడుగా కొనసాగాడు.

19-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 7:18 AM Page 1





# దేశంలోనే సంక్షేమపాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

### టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి
### చంద్రబాబు సమక్షంలో పలువురు నేతలు పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి స్మృతికి నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు, కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు.. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని టిడిపిజాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు.ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది అన్నారు. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.. పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికి దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. తిరిగి రామరాజ్య స్థాపనకు ఎన్టీఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలి అని అన్నారు.. అందుకే తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా.. అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా..తాను "రా కదలిరా" అని పిలుపునిచ్చానన్నారు. తెలుగు ప్రజలారా రండి..ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం.. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పిద్దామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టిడిపిలో చేరారు.. పార్టీకేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వేకోడూరు వైకాపా నేత ముక్కా రూపానందరెడ్డి, , చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, శ్రీకాకుళంకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికిచెందిన పివి పవన్‌కుమార్‌రెడ్డి, మడకశిరకు చెందిన యంవి రమేష్‌రెడ్డి తదితరులు టిడిపిలోచేరారు.. వీరికి చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లారు.. రక్తదాతలను అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోతుంటే ప్రాణాలతో బయటపడ్డ శతాధిక గిరిజన వృద్ధురాలు



**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో ఈనెల 16 తేదీ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కతనపల్లిముసలయ్య అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు సర్వం కాలిపోయింది. ఈఇంటిని చేర్చి ఉన్న ఒక పాకలో నడవలేని స్థితిలో ఉన్నముసలయ్య మేనత్త గగ్రి నూకాలమ్మ (120)సం. అనే శతాధిక వృద్ధురాలు ప్రాణాలతో బయట పడింది. చుట్టూ దట్టమైన పొగలో మంటలు అందరూ నిద్రలోకి చేరుకునే సమయంలో ఈప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన వృద్ధురాలు పాకుతూ బయటకు వచ్చింది. అప్పటికే కుడి కాలు మంటల వల్ల గాయమైంది. కతనపల్లి ముసలయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, వైసిపి పార్టీ శ్రేణులు రూ.17 వేలు నగదు,బియ్యం , కూరగాయలు, వస్త్రాలు, పాత్రలను గురువారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, పార్టీ శ్రేణులు అందించారు,

## కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసన దీక్ష

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై హత్యాయత్నం చేసిన కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వాలని,సీఎం జగన్ కోర్టు వచ్చి సాక్ష్యం చెప్పాలని కోరుతూ అతని తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసనదీక్షను చేపట్టారు. వారు విజయవాడ గాంధీనగర్ వద్ద ధర్నా చౌక్‌లో నిరసన చేపడతామని ప్రకటించినా,పోలీసులు అనుమతినివ్వకపోవడంతో వారి నివాసగృహంలోనే ఆందోళన చేపట్టారు. అయిదేళ్ళ తన కుమారుడికి జైలు రిమాండ్‌లో ఉంటున్నా,ఆతని బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.

## రాష్ట్రంలో విద్యాసంస్థలకు 22న అధికారిక సెలవు ప్రకటించాలి : బిజెపి నేత దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విజయవాడలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు.ఆ సందర్భంగా శెలవు ప్రకటించినట్లే ఈ నెల 22వ తేదీన ఒక అద్భుతమైన ఘట్టం అయోధ్యలో ఆవిష్కృతం అంవుతుందని, రామమందిరం ప్రారంభంతో భారతీయుల దశాబ్దాల కల అన్నారు. నెరవేర బోతోందని రూ.22న బాలరామని విగ్రహ ప్రతిష్ట నిర్వహించబోతున్నారని అన్నారు. గురువారం అమరావతిలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 21వ తేదీ వరకు మాత్రమే సెలవు ప్రకించారని, 22వ తేదీన దేశం మొత్తం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా ఆ రోజు సెలవు ప్రకటించలేదని విమ ర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావి



ష్కరణ వల్ల 21వ తేదీన వరకు సెలవు ఇవ్వడాన్ని బిజేపీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని పురం దేశ్వరి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రధాని మోదీ చేయూత ఇచ్చారన్నారు. 22 బాలరాముని ప్రతిష్ట కార్యక్రమం వీక్షించేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 21వ తేదీ వరకు మాత్రమే జగన్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడం వెనక ప్రభుత్వం దురుద్దేశం ఉందని అర్ధమవుతోందన్నారు.రు.22న కూడా సెలవు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఆ రోజు సెలవు ఇవ్వలేదని ఆరోపించారు.

## కోట్లాది హృదయాల్లో కొలువైన కారణ జన్ముడు ఎన్టీఆర్ :నారా లోకేష్ రక్తదానం



**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** కోట్లాది హృదయాల్లో కొలువైన కారణజన్ముడు ఎన్టీఆర్ అని, ఆయన వర్ధంతి పురస్కరించుకుని నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర ్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత మాజీ మంత్రి ఎమె ్మస్సెస్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో లోకేష్ రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు పార్టీ ప్రముఖులతోపాటు మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

### అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా
# నేడు ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,జనవరి 18,ప్రభాతవార్త** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు జరుగనున్న సామాజిక న్యాయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవ సభ కార్యక్రమం సందర్భంగా బెజవాడ నగరంలో ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. నేటి ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు హైదరాబాద్ నుండి విశాఖ వైపుకు వెళ్ళే భారీ మధ్యతరహా రవాణా వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,నూజివీడు, హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళిం చబడతాయని, విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ,మధ్యతరహా రవాణా వాహనాలు హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,అవనిగడ్డ,రేపల్లె, చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయన్నారు. గుంటూరు నుండి విశాఖ వైపుకు వెళ్ళే వాహనాలు బుడంపాడు వద్ద నుండి తెనాలి,వేమూరు,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు మళ్ళించబడతాయన్నారు. చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు భారీ,మధ్యతరహా వాహనాలు బాపట్ల జిల్లా మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ, నడికుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్ వైపుకు మళ్ళించబడతాయన్నారు. బెజవాడ నగరంలో నేటి ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగ్,బెంజి సర్కిలు పాత ఫ్లైఓవర్ మీదుగా పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,రామవరప్పాడు రింగ్,బెంజిసర్కిల్ పాత ఫ్లై ఓవర్ మీదుగా పియన్‌బియస్‌కు వెళ్ళాలన్నారు పియన్‌బిఎస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్‌టియస్ రోడ్డులో శారదా కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలన్నారు. పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్లే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ఆర్టీసి జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,సీతన్నపేట గేటు వద్ద బిఆర్‌టియస్‌రోడ్డు మీదుగా పడవల రేవు,గుణదల,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులు బెంజి సర్కిలు నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు. పియన్‌బియస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మద్య గేటు నుండి రాజీవ్ గాంధీ పార్కు,కనకదుర్గా ఫ్లైఓవర్-స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు. బెంజి సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నుండి బెంజి సర్కిలు వరకు బందరు రోడ్డుపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలు అనుమతించబడవు. అదే విధంగా రూట్ నెం.5లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని పేర్కొన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డు,సీతారామపురం సిగ్నల్ జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ వరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన వాహనాలను అనుమతించమన్నారు. శిఖామణి సెంటర్ నుండి వాటర్ ట్యాంకు రోడ్డు లోకి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని స్పష్టం చేశారు.

## అంబేద్కర్ స్మృతివనం ప్రారంభించే అర్హత సిఎం జగన్‌కు లేదు
### - పిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళపైగా దళితులకు తీరని అన్యాయం చేసి,వారి జీవితాలను ఛిన్నాభిన్నంచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రారంభించే అర్హత లేదని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ధ్వజమెత్తారు. దళితుల మార్గదర్శకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే నైతికత కూడా లేదన్నారు. అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు విరుద్ధంగా సిఎం జగన్ రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్‌సిల అభ్యున్నతికోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం నిజం కాదా అని ప్రశ్నించారు.గురువారం తిరుపతిలో పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరచిట్టిబాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీల సంక్షేమానికి సక్రమంగా విని యోగించి ఉంటే వారి జీవి తాలు బాగుపడేవన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పెట్టి ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా, దళితులకు రుణాలు ఇవ్వ కుండా వారి అభివృద్ధిని అడ్డు కున్నది జగన్ కాదా అని నిల దీశారు. రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పి,

సొంతపార్టీ లోని కొంతమంది ఎస్సీ ఎమ్మెల్యేలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా చివరికి వారితో మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదన్నారు. ఎస్‌సిల అభిప్రాయాలు పరిగణలోనికి తీసుకోకుండా మరో నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలను మార్చడం సబబేనా అని విమర్శించారు.

## భూగర్భ జల గణన అధికారిపై హత్యాయత్నం
### అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు చేసిన దివ్యాంగుల సంఘం నాయకులు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయానికి కూత వేటు దూరంలో జిల్లా స్థాయి అధికారిపై బుధవారం రాత్రి హత్యాయత్నం జరగడం కలకలం రేపింది. పోలీసులు అందించిన మేరకు వివరాల ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి 10:00 గంటల సమయంలో బయట పనులు ముగించుకొని ఇంటిలోపలికి వెళుతున్న సమయంలో అప్పటికే అక్కడ వేచి చూస్తున్న కొందరు గుర్తు తెలియని దుండగులు మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. దీంతో దుండగుల దాడిలో గాయపడ్డ రాజశేఖర్ తన మిత్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై వెంటనే స్పందించిన పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే దుండుగులు అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడ్డ రాజశేఖర్ రెడ్డిని ప్రథమ చికిత్స నిమిత్తం పుట్టపర్తి పట్టణంలోని సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భూగర్భ జలాల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై గతంలో ఒక సారి దాడి జరగగా, తనకు ప్రాణహాని ఉందని, డిసెంబర్‌లో జిల్లా పోలీసు అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. తన కుటుంబ సభ్యులు, తన శాఖ పై అధికారులే తనను హతమార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ దిశగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మరో మారు ఈ దాడి జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనపై గురువారం అర్బన్ సిఐ కొండారెడ్డి మాటాల్డఉతూ, రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్ద సిసి టివి ఫుటేజీ ఆధారంగా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు. అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు భూగర్భ జల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై దాడి చేసిన దుండగులను త్వరగా అరెస్ట్ చేయాలని, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణుకు ఫిర్యాదు చేశారు.

## దుర్గమ్మకు వెండి కానుకలు విరాళం

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు భక్తులు రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లను హుండీలలో సమర్పించుకున్నట్లు ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. గురువారం ప్రారంభించిన హుండీలెక్కింపుల్లో మొదటిరోజు ఈ కానుకలు నగదు రూపంలో లభించాయన్నారు. ఇక బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజిలు చొప్పున భక్తులు దుర్గమ్మకు కానుకలుగా సమర్పించుకున్నారని ఇఒ పేర్కొన్నారు. ఈ లెక్కింపులలో ఇఒతో



వెండి కానుకలను దేవదాయ సహాయ కమీషనర్ శాంతికి అందజేస్తున్న దాతలు

పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఏఇఒలు, దేవదాయ శాఖ ఏసి శాంతి, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో వినియోగం నిమిత్తం పలువురు భక్తులు గురువారం వెండి కానుకలను సమర్పించుకున్నారు. గుంటూరుకు చెందిన జి నారాయణ తీర్థ 585 గ్రాముల వెండి బిందెను దేవదాయ శాఖ సహాయ కమీషనర్ శాంతి దా ్వరా దేవస్థానానికి అందజేశారు. అలాగే ఉండ్రాజవరంకు చెందిన కె శ్రీకాంత్ మరియు కుటుంబసభ్యులు 3495 గ్రాముల బరువైన 6 వెండి దిమ్మెలను, వెండి బూందీని ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు దుర్గమ్మదర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ఠతో చరిత్రలో చిరస్థాయిగా జగన్ - ఎంపి కేశినేని నాని

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** నగరం నడిబొడ్డున సకల జనుల ఆశాకిరణం అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సీఎం జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) పేదవర్గాలన్ని సంక్షేమ ఫలాలలను అందుకోవాలని,వివక్షలేని,వర్గ రహిత సమాజం రావాలని బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశించారన్నారు.ఆయన బాటలోనే ఏపీ సీఎం జగన్ నడుస్తున్నారు.అంటరానితనం,కుల వివక్షపైన అంబేద్కర్ పోరాటం చేసారు.పేదలను ఉన్నత స్థాయిలో ఉంచాలని ఆశించే నాయకుడు సీఎం జగన్ అన్నారు.విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై చంద్రబాబు రాజకీయం చేస్తున్నాడన్నారు.ఇది టీడీపీ నేతకు సమంజసం కాదన్నారు.చంద్రబాబు బలహీనవర్గాలకు ఏమీ చేయడం,రాజ్యాంగ నిర్మాతను గౌరవించడం తెలియదన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విగ్రహం విషయంలో అడ్డగోలుగా మాట్లాడితే తాను సహించనన్నారు.ఆయన చిట్టా విప్పుతే,చాలా నష్టపోతారని హెచ్చరించారు.కేశినేని నాని శుక్రవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కృతమవుతున్న సందర్భంగా గురువారం సంబంధిత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహం విజయవాడలో ఆవిష్కరిస్తున్నారు.సీఎం జగన్ ఆలోచనలకు స్ఫూర్తి అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ ఆశించినట్లు వివక్షలేని సమాజం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.పేదలను ఉన్నతస్థాయిలో ఉంచాలని తమ నాయకుడు,సీఎం జగన్ ఆచరణీయ కృషి చేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## అయోధ్యకు లక్ష చిన్నలడ్డూలు - 350 బాక్సుల్లో తరలింపు




తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి దేశంలో మరో ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహప్రతి ష్టాపన మహోత్సవాన భక్తులకు లడ్డూప్రసా దాలు అందించేందుకు తిరుమల తిరుపతి దేవ స్థానం ఏర్పాట్లు చేసింది. 25గ్రాముల బరు వుతో ప్రత్యేకంగా తయారుచేసిన ఈ లక్ష లడ్డూలు అయోధ్యకు సిద్ధమయ్యాయి. రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరయ్యే భక్తులకు తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా అందించనున్నారు. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ -1లో 350మంది శ్రీవారి సేవకులు ఈ లడ్డూల తయారీలో పాల్గొన్నారు. ఈ లడ్డూలను 350 బాక్సుల్లో అయోధ్యకు పంపుతున్నారు. 22వతేదీ సోమవారం అయోధ్యనగరంలో 500 సంవత్సరాల నిరీక్షణకు ,ఉత్కంఠకు తెరపడేలా శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం వేళ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా లడ్డూలు అందించేలా చూస్తున్నారు. పవిత్రంగా, గోవింద నామంతో భక్తితో చేపట్టిన చిన్న లడ్డూల తయారీలో డిప్యూటీ ఇఒ (జనరల్) శివప్రసాద్, పోటు ఎఇఒ శ్రీనివాసులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10నుండి దేవునిగడప లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా వైఎస్ఆర్ జిల్లా దేవునికడవలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 10వతేదీ నుండి 18వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 9వతేదీ శుక్రవారం సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 15వతేదీ ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరగనుంది. 300 రూపాయలు చెల్లించి ఇద్దరు గృహస్థభక్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. 19వతేదీ సాయంత్రం 6గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. దేవుని కడప ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం,రాత్రి పెద్దశేషవాహనం, 12వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహవాహనం, 13వతేదీ ఉదయం కల్పవృ క్షవాహనం, రాత్రి హనుమంతవాహనం, 14వతేదీ ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి గరుడవాహనం, 15వతేదీ ఉదయం కల్యాణోత్సవం,రాత్రి గజవాహనం, ఫిబ్రవరి 16న ఉదయం రథోత్సవం, రాత్రి ధూళివాహనం, 17న ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వవాహనం, 18వతేదీ ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజా వరోహణంతో ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం,రాత్రి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, భక్తిసంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి
### టిటిడి బోర్డు మాజీ సభ్యుడు శివకుమార్





**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు టిటిడి మాజీ బోర్డు సభ్యుడు శివకుమార్ తెలిపారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే గురువారం ఉదయం శ్రీవారిని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు.

## వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆకాంక్షలు ఫలించాలి టిఆర్ఎస్ ఎంపి రంజిత్‌రెడ్డి

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందని, ప్రజలు తీర్పు మరోలా జరిగిందని తెలంగాణా ఎంపి రంజిత్‌రెడ్డి తెలిపారు. రానున్న ఎంపి ఎన్నికల్లోనూ ప్రజలు మద్దతునిచ్చే పార్టీనే గెలుస్తుందని,అయితే ప్రజల ఆకాంక్ష ఎలా ఉంటుందనేది తెలుస్తుందన్నారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతిలో బోగస్ ఓట్లకు ఎపిక్ కార్డుల డౌన్‌లోడ్, మార్ఫింగ్ పాపం ఎవరిదీ!? - టిడిపి నేతల నిరసన



**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో రెండుసంవత్సరాల క్రిందట జరిగిన తిరుపతి ఎంపి ఉప ఎన్నికల సమయంలో భారీగా బోగస్ ఓట్లు చేర్చి అధికార పార్టీ అభ్యర్థి గెలుపుకు సహకరించిన అధికారులు నేడు తగిన శిక్షఅనుభవించాల్సిందేనని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. తిరుపతి ఎంపి ఉప ఎన్నికల సమయంలో ఎపిక్ కార్డులు అక్రమంగా డౌన్‌లోడ్ చేసి, వాటిని మార్ఫింగ్ చేయడం, దొంగ ఓట్ల వ్యవహారంపై అప్పటి తిరుపతి కమిషనర్ ,ప్రస్తుత అన్నమయ్యజిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషను బాధ్యుడ్ని చేసి ఈసి చర్యలు తీసుకుందన్నారు. కమిషనర్ ఐడితో వేలసంఖ్యలో ఎపిక్ కార్డుల్ని డౌన్‌లోడ్ చేయించిన వైసిపి నేతలు ఎవరనేది వెలుగులోకి రావాలని, అందుకు సహకరించిన ఇంకా కొంతమంది అధికారులు కూడా ఈసి విచారణలో తేలాలని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్,ఆర్‌సి మునికృష్ణ, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, కంకా ణాల రజినీకాంత్‌నాయుడు, సురేంద్ర కుమార్ వట్టికుంట చిన్నబాబు తదితరులు డిమాండ్ చేశారు. తిరుపతిలో ఇప్పుడు ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి దొంగ ఓట్లు నమోదుపై కూడా విచారణ చేయాలని, ఓటరుగా నమోదైన వారి ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసి 2024 జనవరి ముసాయిదాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 19 జనవరి, 2024


## చింతకాయల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



11లో

## పారిశ్రామిక పెట్టుబడులే తెలంగాణ సీఎం లక్ష్యం.....



**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త**

మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిశ్రమల వస్తే ఏంటీ..? రాకపోతే ఏంటీ..? మళ్లీ అధికారంలోకి వచ్చేస్తే చాలు రాష్ట్రం ఏమైనా పర్వాలేదు అంటూ..ఏపీ శాషనసభ, లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా తమ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్‌చార్జిలను మార్చుకుంటూ బిజీ బిజీ అయ్యారు .... ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకానికి అర్ధమైంది విజనరీ లీడర్ కు ప్రిజనరీ లీడర్‌కు ఉన్న తేడా... మరో మూడు నెలల తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం...మళ్ళీ మన రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం తథ్యం అని ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ ఐదేళ్లలో నాలుగు సార్లు సమావేశాలు జరిగితే 2022లో మాత్రం ప్రపంచ ఆర్థిక సదస్సు వంకతో ప్రత్యేక విమానంలో వయా లండన్‌మీదుగా వెళ్లి తమ పిల్లలను కలసి తరువాత దావోస్ సదస్సును తూతూ 0మంత్రంగా ముగించేశారు. ప్రస్తుతం మన రాష్ట్రం ఆర్థిక పరిస్థితి చాలా దయానీయంగా పరిశ్రమలు లేక యువత హైదరాబాద్ బెంగళూరు చెన్నైలకు వలసలు పోతున్నప్పటికీ జగన్మోహన్‌రెడ్డి లో కొంచమైన చలనం లేకపోవడం సిగ్గు చేటు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి కక్ష సాధింపు విధానాలతో సుమారు రూ. 1.25లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి తరలిపోయాయి. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలనుకున్న వారు కూడా ఏపీకి తరలివస్తే ఇప్పుడు మాత్రం రాష్ట్రంలో ఏళ్లుగా పరిశ్రమలు నిర్వహిస్తున్న మిగతా 11లో

**దావుస్ ప్రపంచ ఆర్ధిక సదస్సులో బిజీబిజీ......! -ఏపీ సీఎం మళ్లీ అధికారంలోకి రావటమే లక్ష్యం... -పరిశ్రమలు వస్తే ఏంటి...? రాకపోతే ఏంటీ...? -ఏపీ ఎన్నికల ప్రచారంలో నిమగ్నం... -ట్విటర్ వేదికగా మాజీ మంత్రి గంటా**

## విశాఖలో ఎమ్మెల్యే కాలేజీకి జరిమానా



11లో

లబ్ధిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరటమే

## వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు వెల్లడి


11లో

## ఉత్తరాంధ్ర నుంచే వైసీపీ ఎన్నికల భేరీ

ఈనెల 25న భీమిలిలో సీఎం జగన్మోహన్‌రెడ్డి భారీ సభ



**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త**

వైసీపీ పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్తరాంధ్ర నుంచే శంఖారావం పూరించనుంది. వైసీపీ అధినేత సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈనెల 25వ తేదీన భీమిలిలో భారీ బహిరంగ సభ నిర్వహించి క్యాడెర్ ను ఉత్తేజ పర్చనున్నారు. ఇదే విషయాన్ని ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి గురువారం విలేకరుల సమావేశం లో తెలిపారు. ఆరోజు ఒక్కో నియోజకవర్గం మిగతా 11లో

ఎన్టీఆర్‌ని ఆదర్శంగా తీసుకొని

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం


11లో

## రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ కార్యక్రమంలో ఆడారి


11లో

## అర్హులందరికీ సంక్షేమం

అందరికీ సమన్యాయం -జగనన్న పాలనా విధానం : అవంతి


11లో

13,994 మంది లబ్ధిదారులకు

## రూ.1.34కోట్ల వడ్డీ రాయితీ


10లో

## విశాఖలో ఫిబ్రవరి 19 నుంచి 27 వరకు మిలాన్ -2024

భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన సిపి రవిశంకర్



8లో

## తెలుగుజాతి గౌరవాన్ని చాటి చెప్పిన గొప్పనాయకుడు ఎన్టీఆర్ : టీడీపీ నేతలు



11లో

## చెట్లు తొలగింపుపై ఆదేశాలిచ్చిన జీవీఎంసీ కమిషనర్‌కు కృతజ్ఞతలు



11లో

## నలుగురు వైసీపీ కార్పొరేటర్లు సస్పెన్షన్

11లో

ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిల నియామకం

## వైసీపీకే నష్టం : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

ఏపీ సీఎం జగన్, ఆయన సోదరి, ఏపి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై మాజీ మంత్రి టీడీపీ గంటా శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిలను నియమించడం వైసీపీకి నష్టమని గంటా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇన్నాళ్లూ వైసీపీ వైపు మళ్లిందని, ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ పార్టీ వైపు వస్తుందని గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంత శాతం వస్తుందో చెప్పలేమని, ఓటు బ్యాంకు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వస్తుందని ఆయన విశ్లేషించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని గంటా శ్రీనివాస్ జోస్యం చెప్పారు. ఓడిపోతామని సీఎం జగన్‌కు తెలుసునని చెప్పారు. అందుకోసమే దొంగ ఓట్లపై మిగతా 11లో

నేడు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి

## తీర్థ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి


10లో

## షోకాజ్ నోటీసులకు సమాధానం ఇవ్వాలి



ముంచంగిపుట్టు, జనవరి 18, ప్రభాతవార్త

షోకాజ్ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముట్టడి చేసిన అంగన్వాడి కార్యకర్తలు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు న్యాయమైనా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ 37 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకుండా జట్టిలం చేస్తు షోకాజ్ నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేస్తుందని, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. లేదంటే భవిష్యత్‌లో ఉద్రిక్తంగా ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. ఇందులో యూనియన్ నాయకులు ఎస్.ఈశ్వరమ్మ, ఎస్.కాంతమ్మ, మౌళమ్మా, సుజాత, భవాని, సత్యవతి, కుమారి, చిలకమ్మ, తదితరులున్నారు.

## పాడేరులో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



పాడేరు, జనవరి18,ప్రభాతవార్త

భారత కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని రోడ్డు ట్రాన్స్‌పోర్టు, హైవేల మంత్రిత్వ శాఖ నుండి ఆదేశాలు జారీ అయ్యాయని పాడేరు ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభోత్సవ సభను పాడేరు డిపో మేనేజర్, డిస్టిక్ పబ్లిక్ ట్రాన్సుపోర్టు ఆఫీసర్ వి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఆర్టీసి విశాఖపట్నం రీజియన్ అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ ఎం.ఎస్.ఎస్. నాయుడు హాజరు అయి రోడ్డు భద్రత, డ్రైవర్ల విధులు, మెకానిక్ సిబ్బంది బాధ్యతలు గురించి ప్రసంగించారు. ఈ సభలో గ్యారేజ్ ఇంచార్జ్ వి.రమణ, ట్రాఫిక్ ఇంచార్జ్ డి.అప్పారావు, ఎస్.డి.ఐ. ఎస్కే వల్లి, డిపో హెడ్ క్లర్క్ డి.వి. శ్రీనివాస్ అకౌంటెంట్ కె.ఎల్.కృష్ణ, యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు, మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రమాదరహిత డ్రైవింగ్ లక్ష్యంగా పనిచేయాలని కార్యనిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం, ఏకాగ్రత భంగం లేకుండా బస్సులు నడపాలని, ప్రజలమన్ననలను పొందాలని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

## నేడు పాడేరులో స్పందన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,జనవరి18, ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీ శుక్రవారం జిల్లాలో జరుగనున్న జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం యధావిధిగా పాడేరులో జరుగనున్న స్పందనకు ప్రజలు హాజరై వారి సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోజు జరగనున్న స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ ఉదయం 10గంటలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## సామాజిక సమానత్వ యోధుడు డా.బి.ఆర్.అంబేద్కర్ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,జనవరి18, ప్రభాతవార్త



సామాజిక సమానత్వ యోధుడు డా.బి.ఆర్.అంబేద్కర ని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అన్నారు. సామాజిక సమతా సంకల్పంలో భాగంగా పాతబస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌తో కలసి పూల మాల వేసి గురువారం నివాళులర్పించారు. పాత బస్టాండ్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు సమతా సంకల్ప ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 19న విజయవాడలో ప్రారంభిస్తున్నారని చెప్పారు. దేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారని చెప్పారు. ప్రపంచ దేశాలలో ఉన్న రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి కొన్ని ముఖ్యమైన అంశాలు సేకరించి రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. భారత దేశంలో అందరకి సమాన హక్కులు కల్పించి, మహిళలకు, పురుషులకు ఓటు సమానంగా హక్కు కల్పించిన ఘనత ఆయనకు చెందుతుందన్నారు. భారత దేశంలో అత్యంత అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. 75 ఏళ్లుగా రాజ్యాంగంలో ఎటువంటి సమస్యలు తలెత్తలేదన్నారు. అందరికి సమాన అవకాశాలు హక్కులు కల్పించారని అందుకే స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అని అంబేద్కర్ విగ్రహానికి పేరు పెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్.ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, ఎస్.డి.సి.వి.వి.ఎస్ శర్మ, ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, డి.ఇ.ఓ గౌరీ శంకర్, డిఎల్‌డిఓ, డి.శాంత లక్ష్మి డిఎల్‌పిఓ, పి.ఎస్.కుమార్, సర్పంచ్ కొట్ట గుల్లి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి



మాడుగుల, జనవరి 18, ప్రభాతవార్త

కె కోటపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నటసార్వ భౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 24వ వర్ధంతి సందర్భంగా కె.కోటపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి పీవీజీ కుమార్‌తో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, కె.కోటపాడు మాజీ సర్పంచ్ దొకల నరసింహమూర్తి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇంజరపు బ్రహ్మజీ, మాడుగుల నియోజకవర్గ ఎస్ సి సెల్ కోఆర్డినేటర్ భూపతి అప్పలరాజు, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామానాయుడు, మాజీ జడ్పీటీసీ కసిరెడ్డి అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కస్తూరు సూరిబాబు, లెక్కల మల్లేశ్వరరావు, పూడి నారాయణ మూర్తి, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, బందారు నరసింహ నాయుడు,ఎ కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, బోలెం బుల్లిదొర పైల నాయుడు మూర్తి, జల్దెడ్డి రాము, ఎద్ర రమేష్, రెడ్డి రామస్వామి, రొంగలి చిరంజీవి, మండలం లోని వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సమన్వయంతో గ్రామాల అభివృద్ధి

### గ్రామవార్డ్ సభ్యుని స్థాయి నుండి గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారానే నేడు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నాను : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, జనవరి18, ప్రభాతవార్త



మన దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థలు దేశ పరిపాలన వ్యవస్థకు ప్రజా స్వామ్యానికి మౌలిక నిర్మాణాలు. ఇంత పెద్ద దేశంలో ప్రత్యక్ష ప్రజా స్వామ్యానికి, ప్రజల ఆకాంక్షలకు, నిత్య జీవన అవసరాల యాజమాన్యానికి పంచాయితీ రాజ్ వ్యవస్థలు ఆధారాలు అని రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. పంచాయితీలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ఆరోగ్యకర గ్రామం సాధన అనేటువంటి థీంలో భాగంగా తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యుని స్థాయి నుండి గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారానే ప్రజలు తనని ఉప సర్పంచ్, సర్పంచ్, మండల పరిషత్ సభ్యుడుగా, మండల పరిషత్ ఉప అధ్యక్షుడుగా, అధ్యక్షుడుగా, జిల్లా ప్రజా పరిషత్ సభ్యుడుగా నిలబెట్టారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి తన జీవితంలో గత 40సం.గా నిత్యం పంచాయితీరాజ్ వ్యవస్థతో పెరిగానని తెలిపారు. ఆరోగ్యకర గ్రామ అమలులో కీలకం వివిధ శాఖల మధ్య కన్వర్జెన్స్, ముఖ్యంగా పంచాయితీ రాజ్, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం అవసరమని, ఆరోగ్య కరమైన గ్రామాలకు ముందస్తు అవసరాలు తెలిపారు. పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, మురుగు నీటి వ్యవస్థల నిర్వహణ, పీహెచ్‌సీ ద్వారా సేవలు, దోమల బ్రీడింగ్ అరి కట్టడం, అంగన్ వాడీలు, పాఠశాలల ద్వారా పిల్లలకు, గర్భిణులకు అనుబంధ పోష్టిక ఆహారం, ఆరోగ్య మౌలిక సదుపాయాలు, టెలి మెడిసిన్, అందుబాటులో ఆరోగ్య సదుపాయాలు, ఆరోగ్య విద్య, మంచి రోడ్ కనెక్టివిటి, సమగ్ర ప్రజా పంపిణీ విధానం, వివాహ వ్యవస్థ, గర్భధారణలపై అవగాహన, కౌమార ఆరోగ్యం (పోషకాహారం, శానిటరీ నాప్కిన్ వాడకం, టీల్ల పిల్లలకు రోగ నిరోధకత, అంటు వ్యాధులకు చికిత్స, నివారణ, అంటు వ్యాధులు కాని జీవన శైలి వల్ల వచ్చే వ్యాధులు (మధుమేహం, క్యాన్సర్ లాంటి) చికిత్స నివారణ, మానసిక ఆరోగ్యం వైద్యాలకు సంబంధించిన వ్యాధులు మొదలైనవి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్రామ పంచాయితీలలో వస్తున్న ఆరోగ్య ఆరోగ్య సురక్షతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు రాష్ట్రంలో గ్రామ పంచాయితీలలో 10,032 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం జరిగిందని, ఈ కేంద్రాలలో ఒక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఒక ఎఎన్ఎం, 3,4 ఆశా వర్కర్లు పని చేస్తున్నారని, 14 రకాల డయాగ్నస్టిక్ సేవలు, 105 రకాల మందులు ఈ కేంద్రాలలో అందుబాటులో ఉంచామని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలో అందరు పేదలకు 25 లక్షల వరకు ఖర్చు అయ్యే 3255 వ్యాధులకు ఉచిత చికిత్స అందజేస్తున్నామని తెలిపారు. ఈ 3 రోజుల్లో వర్క్ షాప్ ద్వారా ఒక సమగ్రమైన ఆరోగ్య పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలకు కావాలసిన విధానాలు రూప కల్పన జరిగి ప్రజలు పంచాయితీల పరిపుష్ఠం అయ్యి సంపూర్ణ ఆరోగ్య భారతం ఏర్పడటానికి దోహదపడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ పంచాయితీ రాజ్ శాఖ ఆంధ్ర ప్రదేశ్ బుడితి రాజశేఖర్, అదనపు కార్యదర్శి, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ పంచాయితీరాజ్ శాఖ వికాస్ ఆనంద్, వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన పంచాయితీ రాజ్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



మాడుగుల, జనవరి 18, ప్రభాతవార్త

మాడుగుల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా మాడుగుల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి పీవీజీ కుమార్‌తో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాడుగుల టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ, క్లస్టర్ ఇన్‌చార్జి పుప్పాల రమేష్, లెక్కల కాసిబాబు, పి.సూర్యనారాయణ వర్మ, ఢిల్లీ నానాజీ, జొన్నపల్లి రమేష్, పల్లెల రాము, తుడుము నూకరాజు, మరువాడ ఈశ్వరరావు, తుంపాల రామకొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డా.నందమూరి తారకరామారావుకు ఘననివాళులు

పీఎం పాలెం, జనవరి 18, ప్రభాతవార్త



జనం కోసం జన్మించిన రుషి..మరణంలేని మహా మనిషి కథానాయకుడిగా అలరించి మహానాయకుడై మెప్పించి జనహృదయాల్లో శాశ్వతస్థానం పొందిన నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా 7వ వార్డు మధురవాడ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, చంద్రంపాలెంలో ఎన్టీఆర్ విగ్రహంకు 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిల్లా వెంకటరావు పూలమాల వేసి నివాళులర్పించారు. 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిల్లా వెంకటరావు, 7వ వార్డు ప్రెసిడెంట్ పిల్లా నర్సింగ్, 7వ వార్డు సెక్రెటరీ కానురి అత్చుత్, నాగొతి సూర్యప్రకాష్, టిఎన్‌యుసి నాగొతీ శివాజీ, సీనియర్ నాయకులు పోతినా నాయుడు, పోతీన బుజ్జి రాము పీసా చిన్నారావు శంకర్ కృష్ణకిషొర్ మామిడి దుర్గారావు చంటి నొడగల భవాని, బండయ్య శ్రీను ఎన్టీఆర్ అభిమానులు టీడీపీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు



అరకులోయ, జనవరి 18, ప్రభాతవార్త

అరకలోయ మండల కేంద్రంలో గురువారం తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాపితం చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా టిడిపి అరకు అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు, అరకు అసెంబ్లీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర, అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్, మాడుగుల మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడులు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిపి స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొన్నుదొర రామారావు, దొన్ను దొర, శ్రావణ్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు తోనే కాంగ్రెస్ నియంత పాలన నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ఉపశమనం లభించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వరకు స్వాతంత్రం ఉన్నా లేని పరిస్థితులే ఉన్నాయని ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే ప్రజా ప్రభుత్వ పాలన ఎలా ఉంటుందో, ప్రజల వద్దకు పాలన ఏ మాదిరిగా ఉంటుందన్న విషయాన్ని ఆయన పాలన ద్వారా తెలియజేశారన్నారు. ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో అన్న అనగానే గుర్తొచ్చే పేరు ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా తెలుగు ప్రజల మధ్య లేకపోయినా వారి గుండెల్లో ఎప్పుడూ జీవించే ఉంటారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధించే దిశగా తామంతా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో అరకు మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, వైస్ సర్పంచ్ చందు నిర్మల, వార్డు మెంబర్ త్రినాథ్, మాజీ సర్పంచ్ మహదేవ్, మాజీ ఎంపీటీసీ బొరి బొరి లక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు కళావతి, నూకరత్నం, ద్రౌపది, సదా, గోపాల్, వనాది, దామోదర్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన పార్టీ నాయకులు...

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఉద్ధండపురం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఐటీడీపీ టిడిపి ఇంఛార్జ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ అధ్యక్షు లు తుమ్మల వెంకటరమణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం అయిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని నేటికీ ఆయన తెలుగు వారి గుండెల్లో బ్రతికే వున్నారని అన్నారు. దేశ విదేశాలకు తెలుగు వారి ఖ్యాతిని వ్యాపింపజేసిన అన్న ఎన్టీఆర్ పార్టీలకు అతీత మైన ఆరాధ్యుడని తెలియజేశారు. నాలాంటి వారెందరికో రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన మహనీయుడు తారకరామారావు అని అన్నారు. సీనీ రంగంలో గాని, రాజకీయ రంగంలో గాని చరిత్ర సృష్టించిన చరిత్రకారుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. చీకటి బ్రతుకులు బ్రతుకుతున్న పేద వర్గాల బ్రతుకులు వెలుగులోకి తెచ్చిన నందమూరి తారకరామారావు ఆదర్శనీయుడని అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకెళ్ళి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు సమకూర్చి పేదల పాలిట ఎన్టీఆర్ తెలిపారు. అనంతరం తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ శ్రేణులతో కలసి స్వీట్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడదాం.. జనసైనికులై సైనికుల పనిచేద్దాం : జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి శివదత్తు



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల కోసం ఇప్పటినుంచి పార్టీ నిర్ణయాలకు శిరసా వహిస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరం కష్టపడదామని ఒక ప్రణాళిక ప్రకారం ముంద డుగు వేద్దామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు పార్టీ ముఖ్యులకు పిలుపునిచ్చారు. గురువారం నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద కొంతమంది జనసేన పార్టీ అభిమానులతోని రానున్న కాలంలో పార్టీలో చేరే కార్యకర్తలతోని ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా శివ దత్తు మాట్లాడుతూ 2024లో జనసేన పార్టీ ఈ రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించబోతుం దని పేద బడుగు బలహీన వర్గాలు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి జనసేన రాష్ట్ర పార్టీల సూచనల మేరకు సత్తా చాటుదామని అన్నారు. జిల్లా పార్టీ కార్యదర్శి ఎంపీటీసీ సభ్యులు, ఆకేటి గోవిందరావు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో జనసేన పార్టీ గ్రామ గ్రామాన తీసుకెళ్లి విషయంలో కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు, అనకాపల్లి పార్లమెంట్ పార్టీ నాయకులు గెద్దం బుజ్జితోపాటు నూతనంగా ఎన్నికైన పార్టీ నాయకులు సారధ్యంలో అందరం పని చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, పిక్కి స్వామి, నక్కపల్లి రాజు, చందర్రావు, జోగారావు ఉన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

అరకులోయ, జనవరి 18, ప్రభాతవార్త

అరకులోయ విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక జరుగుతుందని ఏపీఈపీ డీసీఎల్ ఈ ఈ వీడివీ రామకృష్ణ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫోరం చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక జరుగుతుందని తెలిపారు. అరకు సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలతో పాటు, నిర్వహణపై తగు సూచనలు కూడా ఇవ్వాలని ఆయన కోరారు.

## కూనంనేనిని సన్మానించిన సి.పి.ఐ నాయకులు..

ఎటపాక, జనవరి 18, ప్రభాతవార్త



ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే సి.పిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును గెలిపొందిన సందర్భంగా ఎటపాక మండల సీపీఐ నాయకులు అయన నివాసంలో అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూనంనేని నియోజకవర్గ ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తారని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. కందుకూరి సుదీర్, వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, నాగరాజు, మూతయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి

మాధవధార, జనవరి 18, ప్రభాతవార్త



మన తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా 51వ వార్డు స్వర్గీయ సనపల సీతారామాంజనేయులు కుమారుడు సనపల కీర్తి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావుకి బిర్లా జంక్షన్ వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలదండలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు క్లస్టర్ ఇన్‌చార్జ్ జయరాజ్, బిసి జిల్లా ఉప అధ్యక్షులు మూల అప్పారావు, యూనిట్ ఇన్చార్జులు షణ్ముఖరావు బొడ్డుపల్లి లలిత మణికంఠ వార్డు మహిళా ప్రెసిడెంట్ ధవళకుమారి భూత్ ఇన్‌చార్జులు ప్రమీలారావు, కింతలి శ్రీను, మేఘనాథ్, సత్యం నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమం అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం



గాజువాక, జనవరి 18,ప్రభాతవార్త

బీసీ రోడ్డు టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి అనంతరం ఎమ్మెల్యే తిప్ప నాగిరెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల సామాజిక న్యాయ మహాశిల్పం ఈనెల 19న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న సందర్భంగా గాజువాక నియోజవర్గ ప్రతి వార్డులో కూడా గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు అందరూ తరలి వెళ్లాలని ఆ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహానికి రూ.400 కోట్లతో సామాజిక న్యాయ మహాశిల్పం శుక్రవారం 19న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాని సభ అధ్యక్షుడు మార్టుపూడి పరదేశి, 74వ వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, దళిత నేతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, జనవరి 18, ప్రభాతవార్త

ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు విద్య, వైద్యం ఈ రెండు మాత్రమే పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. మిగితావి ఏవి కూడ ఉచితంగా ఇవ్వరాదు అని అన్నారు. ఉచితాలు అరిష్టాలకు దారి తీసే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వానికి సంపాదన ఉంటే విద్య, వైద్యం, రవాణా గాని, రహదారులు మీద ఖర్చు చేయాలి. తాత్కాలిక ప్రయోజనాలు ఇచ్చే ఉచితాలు రాష్ట్రానికి, దేశానికీ మంచిది కాదు.ఉచిత పథకాలు వలన టాక్స్ పేయెర్స్ అందరూ కూడ చాలా అసంతృప్తిగా ఉన్నారు. చదువుకున్న వారు ఎవ్వరు కూడ ఈ పథకాలు తీసుకోకూడదు. మనం కష్టపడి సంపాదించేలా ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి. ఫ్యాక్టరీలు, ఆఫీసులు, ఐటి కంపెనీలు వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాలనీ అన్నారు. ఈ ఉచితాలు వలన రెండవ జెనరేషన్ పూర్తిగా నష్టపోతుంది. ఈ ఉచితాలు వలన మన దేశం ఎప్పటికి కూడా అభివృద్ధి చెందుతున్న దేశంగా మాత్రమే మిగిలిపోతుంది. ఎప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా మారదు. ప్రపంచంలో భారతదేశం మూడవ ఆర్థిక శక్తిగా మారబోతుంది. అమెరికా, చైనా దేశాలతో పోటీపడే దిశగా వస్తుంది. కావున రాష్ట్ర, దేశ ప్రజలు, పాలకులు ఉచితాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు వినయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## విశాఖలో ఫిబ్రవరి 19 నుండి 27 వరకు మిలాన్-2024

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఫిబ్రవరి 19 నుండి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా బీచ్‌రోడ్‌లో నిర్వహించనున్న మిలాన్-2024 భద్రతా ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యాన్నర్ గురువారం పోలీస్ సమావేశ మందిరంలో పలువురు నేవీ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మిలాన్ నేపథ్యంలో నగరానికి పలువురు ఇతర దేశాల నుంచి పలువురు ప్రముఖులు, ఉపరాష్ట్రపతి, కేంద్ర రక్షణశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు వి.వి.ఐ.పి, వి.ఐ.పిలు వచ్చు అవకాశం ఉన్నందున, విశాఖ పర్యటన భద్రతకు అవసరమైన అధికారులు, సిబ్బంది కోసం, సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, వి.ఐ.పి కాన్వెయ్‌లు, వాటిని నిలిపే ప్రాంతాలు, అధికారులు, సిబ్బంది వసతి ఏర్పాట్లు తదితర అంశాలు చర్చించారు. సిపితో పాటుగా డీ.సీ.పీ-1(లా అండ్ ఆర్డర్) కే.శ్రీనివాసరావు, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) కె.ఆనంద రెడ్డి, డి.సి.పి (క్రైమ్స్) పల్లా వెంకటరత్నం, నేవీ ఉన్నతాధికారుల నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 31 ఫిర్యాదులు

### వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30ని.లు కేటాయించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ శుక్రవారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1, 15వ తేదీల్లో ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నంబరులో అందుబాటు లో ఉండి 31మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.

**వృద్ధుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులు...**

డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యాలక్రమంలో వృద్ధుల ఫిర్యాదుల కోసం సీపీ అదనంగా 30ని.లు కేటాయించారు. దీంతో పలువురు వృద్ధులు తమ సమస్యలను సీపీకి వెల్లడించుకొన్నారు. పెందుర్తికి చెందిన 61 ఏళ్ల వృద్ధుడు తన కోడలు తన తల్లిదండ్రులతో వచ్చి వారిపైన దాడి చేసి కొడుకును వారిని ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. ఆరిలోవకి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు సాయిబాబా జంక్షన్ వద్ద ట్రాఫిక్‌కు సంబంధించి సమస్యలు చెప్పి ఒక ట్రాఫిక్ పోలీసును నియమించాలని ఫిర్యాదు చేశారు. షీలానగర్‌కి చెందిన 65ఏళ్ల వృద్ధుడు తను ఇంటి దగ్గరలో ఉన్న చర్చి వద్ద పెద్ద సౌండ్స్ పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వేపగుంట కు చెందిన 65 ఏళ్ల వృద్ధుడు తను నివసిస్తున్న ప్రదేశంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని రాత్రి పూట చాల ఇబ్బందిగా ఉందని నైట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఫిర్యాదు చేశారు. మహారాణిపేటకి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు తన ఇంటిలో అద్దెకు ఉంటున్న వారు అద్దె కట్టకుండా ఇల్లు ఖాళీ చెయ్యకుండా ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. అక్కయ్యపాలెంకి చెందిన 63 ఏళ్ల వృద్ధుడు తను నివసిస్తున్న ప్రదేశంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని అదేవిధంగా వాహనాలు పార్కింగ్ చేసి ఇబ్బంది కలిగిస్తున్నారని ఫిర్యాదు చేశాడు. మర్రిపాలెంకి చెందిన 73 ఏళ్ల వృద్ధురాలు తన పక్క ఇంటి వారు వాళ్ళ పిల్లల చదువుల నిమిత్తం రూ.30 వేలు అప్పుగా తీసుకొని ఇవ్వకుండా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసింది. టూటౌన్‌కి చెందిన 74 ఏళ్ల వృద్ధురాలు తను అపార్ట్‌మెంట్‌లో నాలుగు ఫ్లాట్స్‌ను వారికీ తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొని మోసం చేశారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసింది.

## రా... కదలిరా సభను విజయవంతం చేద్దాం

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జనవరి18, ప్రభాతవార్త

ఈనెల 20న డుంబ్రిగుడ మండలం అరకు జైపూర్ జంక్షన్‌లో జరగనున్న రా కదలిరా సభకు అరకు నియోజకవర్గం, పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం కార్యకర్తలు పార్టీ శ్రేణులు క్లస్టర్ ఇన్‌చార్జులు యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జులు, అభిమానులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరు హాజరై రా కదలిరా బారి బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.

## శోభాయాత్రను విజయవంతం చెయ్యండి



పాడేరు, జనవరి18, ప్రభాతవార్త

ఈ నెల 21న పాడేరులో జరిగే శోభాయాత్ర (ర్యాలీ)ని విజయవంతం చెయ్యాలని అయోధ్య శ్రీ రామతీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు లకే భాస్కర్, పాంగి మత్స్య కొండ బాబు పిలుపునిచ్చారు. గురువారం పాడేరు పట్టణంలోని సాయి బాబా గుడి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ఉన్న దుకాణాల యజమానులకు అయోధ్య శ్రీ రాముని అక్షింతలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 500 ఏళ్ళ నిరీక్షణ తరువాత భారతీయుల చిరకాల కోరిక అయోధ్య నిర్మాణం జరిగి ప్రాణ ప్రతిష్టకు సిద్ధం అవుతున్న సందర్భంగా ఈ నెల 21న పాడేరు పట్టణంలో జూనియర్ కళాశాల మైదానం నుంచి కింద బజారు మీదుగా వయా అంబేద్కర్ జంక్షన్ నుంచీ ఆర్.టీ.సి కాంప్లెక్స్ వరకు శోభయాత్ర (ర్యాలీ) నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పట్టణ పురప్రజలు, హిందూ బంధువులు, యువత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శివ రామకృష్ణ, పాంగి మత్స్య కొండబాబు, మఠం శ్రీనివాస్ నాయుడు, ఏం.ఏం.ఎల్ పాత్రుడు, మూర్తి, కామరాజు, సుభద్ర, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగినటువంటి చోడవరం నియోజకవర్గం వైఎస్సార్సీపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. (చోడవరం, ప్రభాతవార్త)

# 'ఆంధ్ర'దేశానికి 'అన్న'..ఎవరూలేరు 'మిన్న'..!

### ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి-మహిళలకు చీరలుపంపిణీ



కొయ్యూరు, జనవరి18, ప్రభాతవార్త

ఆంధ్రదేశానికి అన్న, ఇంకెవరూలేరు మిన్న'అంటూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌ను ఉద్దేశించి పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో జిసిసిమాజీచైర్మన్, టిడిపినేత ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా టిడిపినేతలు ఎంవివిప్రసాద్, దుచ్చరిచిట్టిబాబు, అనిశెట్టిచిరంజి, లోతాభీమరాజు, కురుజుశ్రీనుబాబు తదితరులు మాట్లాడుతూ-ఎన్టీఆర్ యుగపురుషుడంటూ, అతను ఒక వ్యక్తికాదని, ఒక సమూహశక్తిఅని, అతను ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో సంభంధించిన వ్యక్తికాదని, యావత్‌ప్రపంచానికి ఒక దిక్చూచిలాంటివారని, రాజకీయాలకు ఆయన ఒక నూతన ఒరవడనీ కొనియాడారు. తెలుగుప్రజల ఖ్యాతిని, నీటిని ప్రపంచానికి చాటిచెప్పిన ఏకైకవ్యక్తి ఎన్టీఆర్ అంటూ అన్నారు. అతని పాలనలో రాష్ట్రప్రజలకు సంక్షేమపథకాలు అందాయన్నారు. అలాగే చంద్రబాబును మరలా సిఎంగా చేసుకోవడానికి ప్రతీఒక్కరూ నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా టిడిపినేతలు రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, ఖాన్, మేడిబోయిన చక్రరావు, కొట్టేడిభాస్కరావు, వాసంరాంబాబు, మొట్టడం రాజశేఖర్, కొర్రుపుల్లయ్య. పాగిరాజుబాబు, కాకూరుచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### 'రా..కదలి రా' విజయవంతం చేయాలి ఎంవివి ప్రసాద్

కాగా ఈనెల20న అరకులో నిర్వహించనున్న రా..కదలిరా' భారీబహిరంగసభను విజయవంతానికి ప్రతీఒక్కరూ కృషిచేయాలని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ పిలుపునిచ్చారు. టిడిపిఅధినేత చంద్రబాబు హాజరుకానున్న ఈ బహిరంగసభకు ప్రతీఒక్క టిడిపికార్యకర్త, అభిమాని విధిగా కదలిరావాలని ఆయన కోరారు.

# బాసటగా ఉంటాం..భరోసా కల్పిస్తాం..!

### అంగన్వాడిదీక్షా శిబిరంలో జిసిసి మాజీచైర్మన్ ఎంవివి, టిడిపి నేతలు

కొయ్యూరు, జనవరి18, ప్రభాతవార్త



న్యాయమైన కోర్కెలను పరిష్కారించాలంటూ గతకొన్నిరోజులుగా వివిధ రూపాల్లో నిరశనదీక్షలు కొనసాగిస్తున్న అంగనవాడివర్కర్లు, హెల్పర్లకు బాసటగా ఉంటామని, అలాగేరానున్న టిడిపి ప్రభుత్వంలో వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామంటూ టిడిపినేత, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీవేతనాలు రూ.26వేల వరకు పెంచాలంటూ గతకొన్ని రోజులుగా మండలకేంద్రంలో నిరశనదీక్షలు నిర్వహిస్తున్న అంగనవాడికార్యకర్తల శిబిరానికి గురువారం ఆయన టిడిపినేతలు దుచ్చరిచిట్టిబాబు, లోతాభీమరాజు, అనిశెట్టిచిరంజీవి, మేడిబోయిన చక్రరావు, రాజేంద్రపాలెం, కొయ్యూరు సర్పంచులు పీటాసింహాచలం, మాకాడబాలరాజు తదితరులతో కలిసి వెళ్లిన ఆయన అంగనవాడిలకు పూర్తిమద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలతో కలిసి ఆయన నినాదాలుచేసారు. అంగనవాడిలపట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరి తీవ్రఅభ్యంతరకరమన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు వైసిపితీరుపట్ల అసంతృప్తితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడివర్కర్ల, హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అచ్చియమ్మ, ముత్యాలమ్మ, పలువురు వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# బిసిచైర్మన్, నవరత్నాల చైర్మన్లతో 'గాడి'దంపతులు



కొయ్యూరు, జనవరి18, ప్రభాతవార్త

రాష్ట్ర బిసికార్పోరేషన్ చైర్మన్ లెక్కలనాయుడుబాబు, నవరత్నాలచైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తిలను గురువారం మండలవైసిపినేతలు బిసిడైరెక్టర్ గాడినాగ మణి, గాడిసత్యనారాయణ గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం విజయవాడలో జరిగిన వెలమ, మరియు బిసిలతో జరిగిన ప్రత్యేక సమావేశానికి హాజరైన గాడినాగమణి, గాడిసత్యనారాయణ ఈమేరకు ఇరువురు చైర్మన్లను కలిసి పలుసమస్యలను విన్నవించారు. ముఖ్యంగా ఆర్థికంగా బాగా వెనకబడిఉన్న బిసిల అభ్యున్నతికై ప్రత్యేక పథకాలు తీసుకురావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనలుమూలల నుండి విచ్చేసిన పలువురు బిసిసోదరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవం అన్న ఎన్టీఆర్ గ్రామగ్రామాన.. ఘనంగా వర్ధంతి వేడుకలు

గొలుగొండ జనవరి 18,ప్రభాతవార్త



తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వర్ధంతి వేడుకలు గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు ఘనంగా నవివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు గొలుగొండలో, ఎఎల్ పురంలో చిటికెల తారకవేణుగోపాల్ నివాళులు అర్పించి అమరహే ఎన్టిఆర్ అంటూ నినాదాలు చేసారు. వీరితో పాటు సిహెచ్ నాగాపురం, కొంగసింగి, పాతకృష్ణాదేవిపేట, కొమిర, పాకలపాడుతో పాటు అన్ని పంచాయితీల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడికను ఘనంగా నిర్వహించారు. మందుగా ఎన్‌టిఆర్ విగ్రమలకు, చిత్రపటానికి పూలవేసి నివాళ్లు అర్పించారు. అలాగే పార్టీ జెండాను అవిష్కరించి నినాదాలు చేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ ప్రజల అరాధ్యనటుడు నాయకుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. తెలుగువారి అత్మగౌరవాన్ని డిల్లీలో వినిపించి ప్రప్రంచంలో తెలుగు ప్రాముఖ్యతను ఇముడింపచేసిన మహానుబావుడిని కోనియాడారు. అలాగే తెలుగు ప్రజల అరాధ్యుడిగా నటనలోను, ప్రజానాయకుడిగా ప్రజల మనస్సుల్లో స్దిరస్థాయిగా నిలిచారని అన్నారు. అంతటి మహానుబావుడి చూపిన బాటలోనే ప్రజలకు చేవచేస్తు పార్టీ మందుకు సాగుతుందని అన్నారు. అలాగే ప్రజలే దేవుళ్ళు పల్లెలే దేవాలయాని ప్రజలకు చేవచేయాలని పార్టీని స్థాపించి 9నెల్లోనే అధికారం చేపట్టి అనేక ప్రజాసంక్షేమ పదకాలు అమలుచేసి పేదవాడికి పట్టిడన్నం పెట్టిన మహానాయకుడని కోనియాడారు. ప్రజల అశాజ్యోతి ఎన్‌టిఆర్‌ని అంతటి మహాను భావుడి చూపిన అనుగుణల్లో నడవాలన్నారు. మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడును చూడాలని తిరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కాలని ఆకాంక్షించారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగాలన్నారు. ఎవల్ పురంలో చిటికెల తారకవేణుగోపాల్ అధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంభమూర్తి, గద్దం సత్యనారాయణ, టిడిపి ప్రస్తుత సర్పంచ్లు అడిదర్రెడ్డి గోపాలకృష్ణ, కొల్లు సత్యనారాయణ, గెద్దం ఆనంద్, కొల్లు రాంబాబు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచుల పారేపల్లి నాగేశ్వరరావు, సుర్ల బాబ్జి, రామారావు, రామన్న, బొప్పన ప్రసాద్, గండేపల్లి రాము, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూనవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



కూనవరం , జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కూనవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని, పార్టీ పెట్టిన 9 నెలలోనే అధికారాన్ని చేపట్టడం జరిగిందని, ఇది ఒ చరిత్ర అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా పురుషుడని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో హక్కును కూడా తీసుకు వచ్చిన ఘనత ఆయనదేనన్నారు. రాష్ట్ర రాజకీయాలలో ఒక దేశ రాజకీయాల్లోను చెరగని ముద్రను వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ ప్రకాశరావు, మాజీ జెడ్పిటిసి ఎడపల్లి కన్యకా పరమేశ్వరి, సీనియర్ నాయకులు ఎడపల్లి భాస్కర్, తెలుగు యువత నాయకులు గడేసుల రంజిత్, చలకాని ఉమ, గడ్డిపాటి ప్రసాద్, సింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం, విఆర్‌పురం మండలాల ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలపై ర్యాలీ



కూనవరం, జనవరి 18, ప్రభాతవార్త

అంగన్వాడీలు తమ సమస్యలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కూనవరం, విఆర్‌పురం మండలాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని భీమవరం క్రాస్ రోడ్డు నుండి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సంజాయిషీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొమరం పెంటయ్య, విఆర్‌పురం నాయకులు పూనెం సత్యనారాయణలు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. రాబోయే కాలంలో అంగన్వాడీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాయని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరింపు చర్యలకు గురి చేస్తుందన్నారు. అటువంటి బెదిరింపులకు భయపడే ప్రశక్తే లేదన్నారు. రాబోయే రోజుల్లో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేసి తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుబ్బారావు, ఇరు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఏయు విసిగా ప్రసాద్‌రెడ్డి నియామకంతో వైసీపీ పతనం మొదలైంది



### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్‌గోపాల్

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

ఎన్నోవివాదాలు ఉన్నా ప్రసాద్‌రెడ్డి ని తిరిగి ఏయూ విసిగా నియమించడంతో వైసీపీ పతనం ప్రారంభమైందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ అన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థను ప్యాకేజీల వ్యవస్థగా వైసీపీ మార్చేసిందని అవినీతి రహిత పారిపాలన అందిస్తున్నానని ప్రగల్భాలు పలుకుతున్న ఆ పార్టీ అవినీతిపరులకు అండగా నిలిచే ప్రభుత్వమని తేటతెల్లమైందని ఆయన తెలిపారు. ప్రసాద్ రెడ్డి అవినీతి అవకతవకలపై హైకోర్టులో కేసులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అవినీతికి పెద్ద పీట వేసిందని ఆయన ఎద్దేవాచేసారు. ఏయూ వీసి పదవి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఏమైపోయారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం దళిత గిరిజన వ్యతిరేక ప్రభుత్వమని ప్రజలు గుర్తించాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రసాద్‌రెడ్డి అవినీతి అవకతవకలపై విచారణ జరిపి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఏయూ వీసిగా ప్రసాద్‌రెడ్డి నియామకాన్ని తక్షణమే ప్రభుత్వం పునరాలోచించి రద్దు చేయ్యాలని ఆయన డిమాండ్ చేసారు.

# నేడు ఛలో విజయవాడలో పాల్గొనాలి

జగదాంబ, జనవరి 18, ప్రభాతవార్త



అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల ఎత్తుగల కాంస్య విగ్రహంను విజయవాడ నడిబొడ్డున ఈనెల 19 శుక్రవారం విగ్రహవిష్కరణ, అంబేడ్కర్ స్మృతివనంను ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అంకితం చేస్తున కార్యక్రమానికి దళితులు, దళిత నాయకులు, దళిత సంఘాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమానికి హాజరయ్యేందుకు 'ఛలో విజయవాడ'కు వేలాదిగా తరలిరావాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, దళిత నాయకుడు, అభినవ అంబేద్కర్, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం బిఎకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సామాజక వర్గాలంతా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపాలని కోరారు. 7 వేల మంది వరకుషెడ్యూల్డ్ కులాల న్యాయవాదులున్నారని వీరంతా ఛలో విజయవాడకు తరలిరావాలని విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండాపాయకరావుపేట ఎస్సీ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డుకార్పొరేటర్ కెవిఎన్ శశికళ, వైఎస్సార్‌సిపి క్రియాశీలక సభ్యులు వాగుపల్లిచిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లలో కులగణన..ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

కులాల వారీ జనాభా వారి ప్రస్తుత సామాజిక విద్య, ఆర్ధిక పురోభివృద్ధి తెలుసుకోవడానికి సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి కుల గణన ప్రక్రియను ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో విశాఖపట్నంజిల్లా పరిధిలో కూడా శుక్రవారం నుంచి కులగణన చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక మొబైల్ యూప్ సహాయంతో ఇంటింటికి వెళ్ళి వివరాలు సేకరిస్తారని పేరొన్నారు. ఇది వరకే ఈ సర్వే పై వివిధ వర్గాల ప్రజలు, ప్రతినిధులు అభిప్రాయాలను తెలుసుకోవడానికి జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించామని గుర్తు చేసారు. జోనల్, మండల, సచివాలయ స్థాయిలో సిబ్బంది అందరికీ ఈ సర్వే పై సమగ్ర శిక్షణ కూడా అందించినట్లు వివరించారు. వివిధ కారణాల వల్ల సర్వే వాయిదా పడిందని శుక్రవారం నుంచి జిల్లాలో జరుగుతుందని వెల్లడించారు. సర్వేలో భాగంగా వివరాలు సేకరించే సిబ్బంది ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని ప్రకటన ద్వారా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత విభాగాల అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జనవరి 19-28 ఇంటింటి సర్వే, జనవరి 29నుండి ఫిబ్రవరి 2 వరకు మిగిలిపోయిన ఇళ్లు వ్యక్తుల వివరాల సేకరణ , ఫిబ్రవరి 15వరకు సచివాలయ స్థాయిలో డేటా క్రోడీకరణ ఇతర ప్రక్రియలు చేపడతారని వివరించారు.

# 20న రెల్లి కులస్తులకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ఒక్కరోజు దీక్ష

జగదాంబ, జనవరి 18, ప్రభాతవార్త

రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఈనెల 20న జివిఎంసి మహాత్మా గాంధీవిగ్రహం వద్ద ఒక్కరోజు నిరాహారదీక్ష నిర్వహించనున్నటు రెల్లికుల ప్రతినిధి చెన్నాతిరుమలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా, దళితుల్లో దళితులైన రెల్లికుల స్తులను అన్ని రాజకీయ పార్టీలు ఓ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న రెల్లి కులస్థులనుమ్మెల్సీ పదవి కేటాయించాలని డిమాండ్ చేస్తు 20వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకునిర్వహిస్తామని తెలిపారు. ఈ దీక్షలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెల్లికుల ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఒక్కరోజు దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ 81796 05267లో సంప్రదించాలని కోరారు.

# ఏయూ విసి ప్రసాద్‌రెడ్డిని తొలగించాలి

### విద్యార్థి యువజన సంఘాల నేతలు డిమాండ్

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలకు తలమానికంగా ఉన్నటువంటి ఆంధ్రవిశ్వావిద్యాలయంను వైసీపీ కార్యాలయంగా మార్చడంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేనటువంటి వైసీపీ పార్టీ కార్యకర్త ప్రసాదరెడ్డిని రెండవసారి విసిగా నియమించడానికి అఖిల భారత విద్యార్థి సమైక్య అఖిల భారత యువజన సమైక్య నేతలు ఆరోపించారు. గురువారం సాయంత్రం ఏయూ మెయిన్‌గేట్ ఎదురుగా నిరసన చేపట్టారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ యూనివర్శిటీ చరిత్రను యూనివర్శిటీ పరువును పూర్తిగా తుంగలోకి తొక్కుతూ రాజకీయ పార్టీ కార్యక్రమాలకు అడ్డాగా ఆంధ్ర యూనివర్శిటీని గతంలో వీసీగా ఉన్న ప్రసాద్‌రెడ్డి మార్చారని విమర్శించారు. ఆయన పై ఇప్పటికీ కోర్టులో కేసు ఉందని అనేక విద్యార్థి పౌర ప్రజాసంఘాలు, మేధావులు ప్రసాద్‌రెడ్డి అక్రమాలను ప్రశ్నించాన్నారని గుర్తు చేసారు. మరలా ఆవేవి పట్టనట్టు ప్రభుత్వం మళ్లీ అదే ప్రసాద్‌రెడ్డిని నియమించి యూనివర్శిటీ పరువును మంటకలిపితే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌గా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్చూరు రాజేంద్రబాబు. రాష్ట్రప్రధాన కార్యదర్శి నక్కిలెనిన్‌బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజాన్సన్ బాబులతోపాటు విద్యార్థి యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# జిల్లాలో 14,872 మంది గృహ లబ్దిదారులకు వడ్డీరాయితీ నిధులు

### లబ్ధిదారుల ఖాతాల్లో రూ.9018 లక్షలు జమ చేసిన ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి -వర్చువల్‌గా జిల్లా నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున -నగర మేయర్ ముఖ్యమంత్రితో మనోగతాన్ని పంచుకున్న గృహ లబ్ధిదారు కనక హైమావతి

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో 14,872 మంది లబ్దిదారులు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ 90.18 లక్షలు లబ్దిపొందినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో రూ.35 వేలు రుణాలు పొందిన గృహ లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్‌నొక్కి విడుదల చేశారు. తొలి దఫిగా 4.07 లక్షల మంది ఖాతాల్లో రూ.47 కోట్లు ముఖ్యమంత్రి జమ చేశారు. వర్చువల్ గా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1.35 లక్షల మంది లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందులో 1.30 లక్షల మంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందుకు అనుమతులు మంజూరు చేశామని వివరించారు. వాటిలో ప్రస్తుతం 94 వేలకు పైగా ఇళ్ళు దాదాపు పూర్తియ్యాయని సీఎంగా రావాలని అకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రితో తన మనోగతాన్ని పంచుకున్నారు.

# పారదర్శకత లోపించకుండా ఓటర్ల జాబితా రూపకల్పన

### అధికారులతో ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు సమీక్ష

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

ఓటర్ల జాబితా రూపకల్పనలో పారద్శకత లోపించకుండా పటిష్ట చేపట్టాలని పక్కా జాబితాను రూపొందించి ప్రచురించాలని పరిశీలకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు జిల్లా అధికారులను ఆదేశించారు. యువ ఓటర్ల నమోదుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తప్పులు దొర్లకుండా జాబితాను రూపొందించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాలులో జాయింట్ కలెక్టర్ డీరో వ ఈఆర్వోలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితా రూపాకల్పన సవరణ ప్రక్రియపై సమీక్షించారు. పక్కా జాబితాను రూపొందించేందుకు అనురించే విధానాలపై దిశానిర్దేశం చేసారు. సమీక్షలో భాగంగా నియోజకవర్గాల వారీగా జాబితాలను పరిశీలిస్తూ ఆయన పలు అంశాలపై ఆరా తీశారు. జిల్లాలోని జనాభా, ఓటరుల , పోలింగ్ స్టేషన్ నిష్పత్తి తదితర వివరాలను అడిగితెలుసుకున్నారు. ఒకే చోట ఐదుకు మించి ఉన్న పోలింగ్ స్టేషన్ల వివరాలను అడుగుతూ భద్రతాపరమైన లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఫైనల్ జాబితా ప్రచురణ కాఫీలను రాజకీయ పార్టీల జిల్లా ప్రెసిడెంట్ లేదా సెక్రటరీలకు అందజేయాలని చెప్పారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ జాబితాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సెల్రక్టోరల్ అధికారుల నియామకం రిపోర్టింగ్ అధారిటి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులేమైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలని ఈఆర్వోలను పరిశీలకులు జె.శ్యామలరావు ఆదేశించారు. అందరూ సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్నచర్యలు గురించి జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధ్ ఓటర్ల జాబితా పరిశీలకులకు వివరించారు. ఈ నెల 22 తేదీన ఫైనల్ లిస్టు ప్రచురించనున్న నేపధ్యంలో పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు నిర్ణీత కాలం పరిష్కారం చూపామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ , ఈఆర్ఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కరరెడ్డి , లక్ష్మారెడ్డి, మూర్తి, శేషశైలజ, అఖిల, ఎన్నికల సెల్ అధికారులు ,ఎన్నికల డిటీలు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నది మోడీ లక్ష్యం

జగదాంబ, జనవరి 18, ప్రభాతవార్త

వికసిత్ భారత్ సంకల్పయాత్రకు విశేష స్పందన లభిస్తుందని భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే భార ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నర్సింహారావు తెలిపారు. కొత్తవలస మండలం తుమ్మికాపల్లిలో నిర్వాఇంచిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ప్రసంగించారు. దేశంలో అని రంగాలో మౌలిక సదుపాయాలు కల్పిచడం, అభివృద్ధి చెందినదేశంగాతయారు చేయడం ప్రధానమంత్రి ఆశయమని తెలిపారు. మేడిన్ ఇండియాలో భాగంగా మనకు కావాల్సిన వస్తువులను మనమే తయారుచేసుకునేవిధంగా దేశాన్ని ముందుక తీసుకువెళ్లాలని ప్రధానిఆశయమని తెలిపారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మికపల్లి, వీరభద్రపురం సర్పంచ్‌లు విరోతు కొండలరావు, గేదెల త్రినాధమూర్తి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నమోరి యాదవ్, బిజెపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధానకర్యదర్శ ఎస్.దానేష్, ఉపాధ్యక్షురాలు సిహెచ్‌జగదీశ్వరి, నియోజకవర్గ కో కన్వీనర్ చొక్కాకుల అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాన్యం దేవుడు, త్రినాధరావు, పి.శ్రీనివాసరావు, చిరంజీవరావు, ఎండిఒ వై.పద్మజ, ఉప సర్పంచ్‌లు అదూరి సతీష్, కఇ బుజ్జి, సచిఆలయంసిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏయూ విసిగా ప్రసాద్‌రెడ్డిని తొలగించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా వివాదాస్పదుడైన ప్రాసాదరెడ్డిని రెండోసారి నియమించడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తీవ్రంగా తప్పుబడుతూ తక్షణమే ప్రసాదరెడ్డిని విసిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పైడిరాజు ప్రకటన విడుదల చేసారు. ఎంపీ విజయసాయిరెడ్డికి ప్రధాన అనుచరుడిగా, వైసీపీ పార్టీ నాయకుడిగావ్యవహిస్తూ అత్యంత వివాదాస్పదుడిగా పేరుగాంచిన ప్రసాద్‌రెడ్డిని ఆంధ్రా యూనివర్శిటీ వైఎస్ ఛాన్సులర్‌గా మరోసారి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తుర్వులు జారీ చేయడం వ్యంగ్యంగా విమర్శించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని అతిక్రమించి విసి ప్రసార్‌రెడ్డి అధ్యపకులతో ప్రవేట్ కళాశాల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేసి వైసీపీ అభ్యర్ధికి ఓటు వేయకుంటే తీవ్ర పరిణామాలుంటాయనే హెచ్చరికలు జారీ చేసిన ఘటన నాడు కుదిపేసిందని అందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొట్టినప్పటికీ ఆయన పై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అలాంటిదేమి చేయలేదని ఆరోపించారు.

# కోట్లాది ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్



### -రక్తదానం చేసిన అభిమానులు

జగదాంబ, జనవరి 18, ప్రభాతవార్త

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని విశాఖ తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సేకరించిన లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో ఎన్టీఆర్ అభిమాని, విశాఖ తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి రక్తదానం చేసారు. ఎన్టీఆర్ మరణించి నేటికి 28 ఏళ్ళు గడుస్తున్నా ఆయన కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు వేగి రాధాకృష్ణ, ఎస్ఎస్ఎన్ మూర్తి, యోగి, గోపాలకృష్ణ బాయ్యఅబు, శ్రీను (గన్) గుంపిన అప్పలరాజు, పట్నాల శ్రీనివాసరావుసోమిశెట్టిసూరిబాబు, 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజక వర్గ సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి, 31వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి వానపల్లి గాయత్రి పనుకుమారి, పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ తోటరత్నం, మహిళా ప్రధాన కార్యదరి ్శ గనగళ్ళసత్య, పలికిల శ్రీదేవి, అబ్దుల్ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పోరాటానికి సంఘీభావంగా అఖిలపక్ష కార్మిక సంఘాల రాష్ట్ర నిరసనలు

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారించాలని జీతాలు పెంచాలని గ్రాడ్యుటీ చెల్లించాలని తదితర ముఖ్యడిమాండ్లతో చేస్తున్న నిరవధిక సమ్మెనేటికి 38 రోజులకు చేరుకుంది. ప్రభుత్వం వీరి జీతాల పెంచకుండా కాలయాపన చేస్తూ వీరి ఉద్యమాన్ని అనగా తొక్కేందుకు ఎస్ మా లాంటి చట్టాలను ప్రయోగిస్తుంది. అంగన్వాడీ న్యామైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఏఐటియుసి, ఐఎఫ్టీయు తదితర కార్మిక సంఘాల గురువారం జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద సమావేశం అయ్యారు. ఈసమావేశ అనంతరం సిఐటియు విశాఖ జిల్లా ఈ సమావేశ అనంతరం సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన అంగన్వాడీలకు అండగా అఖిలపక్ష కార్మిక సంఘాలు నిలబడతాయన్నారు. అందులో భ్రాగంగా శనివారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లల కేంద్రాల్లోనూ రాస్తారోకోలు నిర్వహిస్తున్నామన్నారు.

# నేడు సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 18, ప్రభాతవార్త

మెలోడిక్రియేటర్స్, శృతిలయ రసరాగమాధురి, ఖాజలి, సరిగమప సాంస్కృతిక సంస్థల ఆధవర్యంలో ఈనెల 19వతేద సాంత్రం 6 గంటలకుఅల్లూరి విజ్ఞానకేంద్రం ఎసి ఆడిటోరియంలో 'గుర్తుకొస్తున్నాయి' పేరిట సినీ సంగీత విభావరిని మెలోడిక్రియేటర్స్, శృతిలయ, రసరాగమాధురి, కళాంజలి ,సరిగమప సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మెలోడిక్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్.వి.సత్యనారాయణ, కార్యదర్శి ఎంవిరాజశేఖర్ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవిబి ఎస్ లే అవుట్ 11కేవీ శాంతిపురం 11కేవీ సీతంపేట ఫీడర్, విద్యుత్ మరమ్మత్తులు , చెట్టు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఎన్‌ఆర్ఐ హస్పిటల్ అపోజిట్ ఏరియా, బి ఎస్ లే ఔట్ ఏరియా, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, 4త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియా శాంతిపురం ఏరియా సీతంపేట ఏరియా, తదితర ప్రాంతాలలో అంతరాయలు ఏర్పాడుతుందని ఈ ఈ జోన్ 1 విశాఖపట్నం, బి సింహాచలంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి యుగపురుషుడు ఎన్టీఆర్

### వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు -తెలుగు జాతి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ -ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రగడ, టిడిపి నేతలు



మునగపాక జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని యలమంచిలి నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు వెళ్లి తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో కేవలం 9 నెలలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. తెలుగు జాతీ పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. దివంగత నేత నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు.



## ఎన్టీఆర్ వీరాభిమాని ఆడారి కన్నారావుకు సన్మానం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దివంగత నేత నందమూరి తారక రామారావుకు వీర అభిమానిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన యలమంచిలి నియోజవర్గ టిడిపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ బస్‌స్టాప్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దాడి ముసిలినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరశెట్టి శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ళ రాజేష్, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగ రావు, టిడిపి సీనియర్ నాయకులు మొల్లేటి సత్యనారాయణ, కొర్రపాటి వీర రాజశేఖర్, నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘం సాధికార సభ్యులు సబ్బి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పుల్లింగుల గోవిందు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష్,మండల తెలుగు యువత అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, వెలగ మురళి, పెంటకోట శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, పూసర్ల సత్యనారాయణ, కోరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన నాయకుల్లో ఒకరు దివంగత ఎన్టీ రామారావు : చలపతిరావు



యలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన నాయకుల్లో దిగంగత ఎన్టీ రామారావు అని అప్పట్లో రాజకీయం అంటే ఏమి తెలియని గ్రామీణ ప్రజలకు దివంగత ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి గ్రామీణ ప్రజలకు రాజకీయం అంటే తెలియని రోజుల్లో తెలియజేశారని అందుకే ఎన్టీ రామారావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పలు చలపతిరావు అన్నారు. గురువారం దివంగత ఎన్టీ రామారావు, (28)వ వర్ధంతి సందర్భంగా యలమంచిలి పట్టణంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద పేద ప్రజలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించి గ్రామీణ ప్రజల్లో రాజకీయ చైతన్యం రప్పించి 9 నెలల్లో ముఖ్యమంత్రి అయిన ఘనత దేశంలోనే ఎన్టీ రామారావు దక్కిందన్నారు. కిలో రెండు రూపాయలు బియ్యం, పేదలకు జనతా వస్త్రాలు పంపిణీ చేసిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ సెక్రటరీ ఆడారి రమణబాబు, కరణం రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపల్ ఈ పరిధిలో గల వార్డులు సచివాలయాల్లో కుల గణన సర్వే

### మున్సిపల్ కమిషనర్ కేపి కొండలరావు

యలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో 25 వార్డులు 13 సచివాలయాలు ఏరియాలో ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం తెలిపిన విధానాలు ప్రకారం 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు కుల గణన సర్వే నిర్వహించబడును అని మున్సిపల్ కమిషనర్ కేపి కొండలరావు తెలిపారు. కుల గణన సర్వే జరిగినప్పుడు గ్రామాలలో లేని కుటుంబానికి 29 నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు తమ సచివాలయాలు పరిధిలో సర్వే చేయబడును అని తెలియజేశారు.

## నేడు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి....



యలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు ఉత్తరాంధ్రలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవాలకు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. శుక్రవారం వేకువ జాము నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నంతో ఆలయ ప్రాంగణం వద్ద మధ్యాహ్నం నుండి అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ అన్న ప్రసాదం రాత్రి వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. సాయంత్రం గుడి ఆవరణ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. కనకమాలక్ష్మి తీర్థ మహోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గపూర్ నేతృత్వంలో టౌన్ ఎస్ఐ పాపినాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## గిరిజనులు ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ పొందవచ్చు



రంపచోడవరం, జనవరి 18, ప్రభాతవార్త

ఏజెన్సీలోని గిరిజనులు ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ తీసుకువచ్చని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంప్ కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లో చదువుకున్న యువతీ యువకులు ఇకనుండి ఆన్లైన్ ద్వారా ఆధార్ కార్డ్, కాస్ట్ సర్టిఫికెట్, ఫోటోలు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేసుకోవచ్చని అదేవిధంగా గతంలో ఎంప్లాయ్మెంట్ తీసుకున్న వాటిని ఆన్లైన్ ద్వారానే రెన్యువల్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాంగణంలోని ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వద్ద కూడా సంబంధిత సర్టిఫికెట్లతో వచ్చి ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఎంప్లాయ్మెంట్‌కి సంబంధించిన ఎంప్లాయ్మెంట్ ఏపి.జీవో.ఇన్ అనే వెబ్‌సైట్లో ఎంప్లాయ్మెంట్ రిజిస్ట్రేషన్ కొరకు అప్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కరపత్రాలను ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండె పోగు అబ్బా లోమ్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఎ.సంగీత. కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

గాజువాక, జనవరి 18, ప్రభాతవార్త



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపురం మల్కాపురంలో గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత ఏడు వార్డుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీలు మెడిటేషన్ ద్వారా కోట్లాది మందికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారు

గాజువాక, జనవరి 18, ప్రభాతవార్త



గాజువాక బీసీ రోడ్డు బానోజీ తోటలో బ్రహ్మకుమారీస్ వ్యవస్థాపకుని యాభైదవ సంస్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 134 దేశాలలో బ్రహ్మకుమారీలు మెడిటేషన్ ద్వారా కోట్లాది మందికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ, బీజేపీ నగర వైకాపా కార్యదర్శి సరగడం పత్మిరావు, పులి రమణారెడ్డి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపి జీవీఎల్ చేతులమీదుగా ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లను పంపిణీ



గాజువాక జనవరి 18,ప్రభాతవార్త

బీజేపి ఉజ్వల పథకంలో భాగంగా ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లను బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు చేతుల మీదుగా అందజేశారు. పెదగంట్యాడ బాలచెరువు శివాలయం ప్రాంగణంలో వార్డు అధ్యక్షులు జిలకర్ర రమణ ఆధ్యక్షతన పేదలకు బీజేపి కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం ద్వారా ముప్పై ఆరుగురు మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ స్టౌవ్ బండ రెగ్యులేటర్ అందజేశారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ దేశంలో 11 కోట్ల కుటుంబాలకు ప్రధాని మోదీ గతంలోనే పేదలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు అందజేసారని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ కానుకగా మరో డబ్బై ఐదు లక్షల కనెక్షన్లు ఇస్తున్నారని అన్నారు. ఎనిమిది వేల రూపాయలు విలువ చేసే వంట గ్యాస్ పేద మహిళలకు అందజేయడం శుభపరిణామమని అన్నారు. నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ వంట గ్యాస్ లేని పేదలు తనను సంప్రదిస్తే ఉజ్వల పథకంలో ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిలకర్ర భువనేశ్వరి కిలాని ముసలయ్య, ములకలపల్లి ప్రకాష్, గరికిన పైడిరాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

గాజువాక జనవరి 18,ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డు దుర్గా నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొని మాజీ ముఖ్యమంత్రి, తెదేపా వ్యవస్థాపకులు పద్మశ్రీ, నటరత్న, డాక్టర్ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మజ్జి మాలి నాయుడు మాట్లాడుతూ అన్న మన రాష్ట్రానికి చేసినటువంటి సేవ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయ సాధనకై కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుబిల్లి రాము, డొప్ప సన్యాసిరావు, నాగిరెడ్ల నర్సింగరావు, దిలీప్, సింగ్, చండీప్రసాద్, సూరిబాబు, నాగరాజు, చందు, శ్రీను, నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజమే దేవాలయం....ప్రజలే దేవుళ్ళు అదే ఎన్టీఆర్ నినాదం

### ఎన్టీఆర్ సేవలు మరువలేనివి : మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక జనవరి 18,ప్రభాతవార్త

పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రుల అభిమాన నటుడు, నవరస నటన సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గాజువాక తెదేపా శ్రేణులు గురువారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలను వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే భారతదేశ రాజకీయాలలో పెను సంచలనాలకు కేంద్ర బిందువు అయ్యింది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో నాయకులు పాలకులు కాదు సేవకులు అని నిరూపించిన నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ, అనే నినాదంతో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరిచినటువంటి నాయకుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు అతను అమలుపరిచినటువంటి ఎన్నో కార్యక్రమాలను నేడు భారతదేశ వ్యాప్తంగా అమలుపరుస్తున్నారని అన్నారు. అదే స్ఫూర్తిని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు. నేటి ఈ వైసిపి పాలకులు అవినీతి అక్రమ సంపాదనే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, రేపు రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఈ పాలకులకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గాజువాక నియోజక వర్గం సమ న్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, మొల్లి ముత్యాల నాయుడు, నాయకులు స్టీల్ ప్లాంట్ నిర్వాసిత నాయకులు పులి వెంకట రమణారెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాదరావు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు రట్టి వాసు, కర్రీ దశేంద్ర, పెంటయ్య, దాట్ల శ్రీనివాసరాజు, విశాఖ పార్లమెంటరీ టీడీపి మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, సుజాత, సమ్మిడి ఉమా, కాకి స్వరూపారాణి కోరుకొండ మంగ, గోమాడ వాసు బుల్లెట్ శ్రీను, నమ్మి రాము, ముద్దాన లక్ష్మీనారాయణ గోడ్డి గురుమూర్తి పాల్గొన్నారు.

## చిత్రలేఖనం సృజనాత్మకతను పెంచుతుంది

గాజువాక జనవరి 18,ప్రభాతవార్త



చిత్రలేఖనం సృజనాత్మకతను పెంచుతుందని, సునిశిత పరిశీలన జ్ఞానాన్ని ఇస్తుందని ప్రముఖ చిత్రకారులు మంథ లక్ష్మణమూర్తి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన వర్క్ షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ చిత్రలేఖనం ఒత్తిడిని తగ్గిస్తుందని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, పేరు ప్రఖ్యాతులను, ఆత్మసంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ప్రతి చిత్రకారుడు స్వంతంగా చిత్రాలను వేయాలని, అనుకరణ తగ్గించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ చిత్రకారులు, పాత్రికేయులు సుంకర చలపతిరావు మాట్లాడుతూ లక్ష్మణ మూర్తి అనేక దేశాలలోని ఆర్ట్ ఎగ్జిబిషన్స్ తిలకించారని, తన చిత్రాలను అంతర్జాతీయ పోటీలకు పంపారని, అవార్డులు గెలుచుకున్నారని అన్నారు. ప్రకృతి దృశ్యాలను చిత్రాలుగా వేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ఉంటున్నారని, ఆయన ఇండియా వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ చిత్రకారులు జి.ఎస్.రాజు, సి.ఎస్.ఎన్. రాజు, మనోహర్, శివ, సురేష్, వెంకటరమణ, వంశీ, శంకర్, సూర్యనారాయణ, ప్రముఖ పాత్రికేయులు, రచయితలు రామారావు, కె.నరసింహం, కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, లక్ష్మణ మూర్తి, కుటుంబ సభ్యులు సత్యవతి, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంలో ప్రజారంజక ప్రభుత్వం స్థాపించిన ఘనుడు ఎన్.టి.ఆర్

వి.ఆర్.పురం, జనవరి 18, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి, ప్రజారంజక ప్రభుత్వాన్ని నెలకొల్పిన ఘనుడు నందమూరి తారక రామారావు అని వక్తలు పేర్కొన్నారు. గురువారం ఎన్.టి.ఆర్ 28వ వర్ధంతి వేడుకలను వి.ఆర్.పురం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళి అర్పించారు. టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట శ్రీనివాస్, బురక కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావులు మాట్లాడారు. ఎన్.టి.ఆర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎంతో కృషి చేశారన్నారు. జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ల వెంకటేశ్వర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి పాయం రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాశరావు, నాయకులు అచ్చి రాజ్, గొంది చంద్రయ్య, మల్లికార్జున రావు, కారం సిరమయ్య, బురక సారయ్య, వెంకటస్వామి, ముత్యాల రమేష్, ముత్యాల చంద్రశేఖర్, కోడిశేల దుర్గారావు, రేవు సింహాచలం, కోట్ల శ్రీను, నాలారపు దుర్గారావు, పట్టి శివ, పట్టి సత్యనారాయణ, నాలారపు సత్యనారాయణ, తెల్లం అప్పారావు మడకం సుబ్బారావు పాల్గొన్నారు.

## 13,994 మంది లబ్ధిదారులకు రూ.1.34కోట్ల వడ్డీ రాయితీ



### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

జిల్లాలో 13 వేల 994 మంది గృహ లబ్ధిదారులకు రూ.1.34 కోట్ల వడ్డీ రాయితీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మహిళలకు చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల సాకారమయ్యేందుకు ప్రభుత్వం జిల్లాలోని 1394 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అదనపు రుణంపై మొదటి విడత వడ్డీ రాయితీగా ఇవ్వడం జరిగిందన్నారు. గురువారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ నవరత్నాలు పేదలందరికి ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రాయతీ జమ చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందరూ చూశారు. జిల్లా వ్యాప్తంగా 43,904 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.35 వేలు చొప్పున రూ.154.67 కోట్ల మేర అదనపు రుణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఆ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు తదుపరి దశకు చెందిన ఇళ్ళ నిర్మాణ పురోగతి సాధించిన వారిలో ఇప్పటి వరకూ 13 994 మందికి రూ. 1,33,67,055లు మేర తొలి విడత వడ్డీ రాయతీ సొమ్ము ఆయా లబ్దిదారుల ఖాతాకు జమ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క లబ్దిదారులు సొంత ఇంటి నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహం ద్వారా ప్రయోజనం పొందచ్చన్నారు. ఈ సమావేశంలో ఎస్ డి సి, గృహ నిర్మాణ శాఖ పిడి కే.రమామణి, డిఆర్‌డిఎ పి.డి. శచీదేవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



హుకుంపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తులసీరావు మాట్లా డుతూ తెదేపా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కలలు కన్న రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నేడు సంక్షేమ కార్యక్రమాలు నాటి ఎన్టీఆర్ ఆలోచన విదానలేనని పేర్కొన్నారు. మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు తోడుగా నిలచి, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించి నీరు పేద కుటుంబాలకు అన్నగా నిలిచిన ఎన్టీ ఆర్ ఏప్పటికి ప్రజల గుండెల్లో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, స్థానిక ఎంపీటీసీలు కొమ్మరమ, మహేష్, వెంకటరమణరాజు, కామేశ్వరరావు, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడక రోడ్డు నుండి నెహ్రూ చౌక్ వరకు మారథాన్



అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలలో భాగంగా గురువారం అనకాపల్లిలో జాతీయ రహదారిలోని పూడిమడక రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ నెహ్రూచౌక్ వరకు మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలను గూర్చి, బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనం గురించి వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజుల వాణి, డిఆర్‌డిఎ పి.డి.శచీదేవి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు డిఎస్‌డిఓ ఎల్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం...సురక్షితంగా ప్రయాణీకులు

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై తృటిలో ఘోర ప్రమాదం తప్పింది బుధవారం రాత్రి పాయకరావుపేట నుంచి యలమంచిలి రహదారి మార్గంలో ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉండడాన్ని గమనించలేని రహదారి ప్రయాణికులు మొదటి వెళ్తున్న ఒక కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుకలు వస్తున్న రెండు కార్లు బలంగా ఢీకొట్టే కారు డ్రైవర్లు యజమానులు ఒక్కసారిగా అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పూర్తిగా కార్లు ధ్వంసం అయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడి ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం వల్ల రోడ్డుపై వాహనాలు నిల్చుకోవడంతో స్థానికులు పోలీసులు కారులో ఉన్న వారిని బయటికి తీసి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## ఘనంగా ఎన్టీఆర్ నివాళులు పేదలకు చీరలు పంపిణీ



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అద్దూరి లోవరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ జోహార్ జోహార్, ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ ,కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణల చేతుల మీదుగా సుమారు 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు గింజల లక్ష్మణరావు, వెదుళ్ళ పాపారావు, సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), నేనేపల్లి రాఘవ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోసల శ్రీకాంత్, గోసల తాతారావు, పిక్కిసత్తియ్య పిక్కి గంగరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), మీగడ సత్యనారాయణమూర్తి, అల్లాడతాతారావు, అల్లాడ సన్యాసిరావు, కొండ్ర కాసులు, అల్లు చంటి, చందనాడ పెదకాపు, టైలర్ అప్పన్న, నాగిరెడ్డి వెంకటరమణ, అల్లాడ రాము, మీసాల ఉమామహేశ్వరరావు, అడ్డూరి నాగభూషణం, పెద్దిరెడ్డి రమేష్, సకురు నాగేశ్వరరావు, పచ్చి పులుసు నాగేశ్వరరావు, కోసూరు శ్రీను, అజీమ్, గొనగాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్‌కి ఘనంగా నివాళులు...



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మండలంలోని డొంకాడ గ్రామ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ప్రగడ మాణిక్యం, ప్రగడ బుజ్జి, పార్టీ అధ్యక్షుడు దివానం, సెక్రటరీ బాబుజ్జి, ఐటీడీపీ ఇంచార్జ్ శివాజీ గణేష్, టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.

## ప్రతి రూపాయికి ఫలితం చూపిద్దాం: శిక్షణ శిబిరంలో వీసం నానాజీ...



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావించే పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే విషయంలో పంచాయితీల అభివృద్ధికి ఉపయోగించే ప్రతి రూపాయికి ప్రజల అభివృద్ధిని చూసే విధంగా ప్రణాళికలు ఉండే టట్లు చూసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పిలుపునిచ్చారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఎండిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా రిసోర్స్ పర్సన్స్ మజ్జి శ్రీనివాసరావు, నరసింహరాజు సారధ్యంలో ప్రణాళిక అధికారి దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024 సంవత్సరం శిక్షణ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ప్రతి ఏడాది పంచాయితీల అభివృద్ధి విషయంలో ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి అందుకు అనుగుణంగా మన ప్రణాళిక ఉండాలని అన్నారు. బడ్జెట్ ఏర్పాటు చేసుకోనే ముందు మనకు ఉన్న వనరుల బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సహకారాన్ని బట్టి సిద్ధం చేసుకోవాలని కోరారు. నక్కపల్లి మండలం పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతితులు సహకరించాలని ప్రజాప్రతినిధులకు గ్రామ సచివాలయ సిబ్బంది సహకారం అందజేయాలని కోరారు. తహశీల్దార్ అంబేద్కర్ సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## వికసిత భారత్ పోస్టర్ ఆవిష్కరణ....



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్రప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్‌లో మరింత అభివృద్ధి పథంలో ఉండేలా రూపొందించిన వికసిత భారత్ అవగాహన కార్యక్రమం నక్కపల్లి సచివాలయం పరిధిలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఈవోపిఆర్డి బి.సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి కె.నరేష్‌లు పూర్తిస్థాయిలో వివరించారు. గురువారం ఉదయం సచివాలయం పరిధిలో ఉన్న వ్యవసాయ కేంద్రం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తెలియజేసేలా సంబంధిత పోస్టర్‌లను స్థానిక మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, బిజెపి ఉత్తరాంధ్ర నాయకులు రవిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ గ్రామ పెద్దలు తదితరులు చేతులమీదుగా ఆవిష్కరించారు. గతవారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో అన్నిశాఖల మండలస్థాయి అధికారులు విచ్చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొలాలలో ఉండే మొక్కలకు పిచికారీ చేయడానికి, ఎరువులను అందించడానికి వీలుగా ఆ డ్రోన్ ద్వారా సులువుగా చేయవచ్చని అన్నారు. రైతులు ఎవరైనా ఈ డ్రోన్ ద్వారా పంటలను పండించుకోవడానికి వారి కోరికమేరకు సబ్సిడీలపై వీటిని సరఫరా చేస్తామని అధికారులు తెలియజేశారు. మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ పలు గ్రామాలలో దీనిపై అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి పివిపి రాజశేఖర్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలు విషయంలో సచివాలయ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇస్తున్న రీసెర్చ్ పర్సన్స్ మజ్జి శ్రీనివాసరావు నరసింహరాజులు ఉన్న దృశ్యం.. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజులు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## చింతకాయల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు పునాదివేసింది నందరమూరి తారకరామారావు అని తెలిపారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రి , డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్ లు ఇచ్చింది నందమూరి తారకరామారావు అని వివరించారు. ఎన్టీఆర్ టిడ్కో గృహాలు పూర్తి స్థాయిలో లబ్దిదారులకు ఇచ్చినప్పుడే ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించినట్లే అని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్స్ కార్యకర్తలు తదిదతరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్ధిక సహాయం

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

నర్సీపట్నం మునిసపాలిటీ, 23వ వార్డులో కమలేశ్ అనే కార్యకర్తకు ఆర్థరైటీస్ సమస్య వల్ల హిప్ రీప్లేస్మెంట్ చికిత్స నిమిత్తం లక్ష రూపాయలు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అందజేశారు. ఈకార్యకర్తకి కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ కుటుంబం అంతా అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ , సీనియర్ నాయకుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర నుంచే వైసీపీ ఎన్నికల భేరీ

7వ పేజీ తరువాయి..

నుంచి కనీసం 5,6వే లమందిని తీసికుని వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశానన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో కూడా సీఎం జగన్మోహన్రెడ్డి సమావేశం అవుతారని భీమిలిలో జరిగే బహిరంగ సభ ద్వారా కేడర్కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారని వై వ సుబ్బారెడ్డి తెలిపారు. వైసీపీలో అసంతృప్తులు తొలగించడం ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పులకు గల కారణాల్ని నేరుగా ఆయనే వివరిస్తారని వైవీ తెలిపారు.ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం ఐదు ప్రాంతీయ సమావేశాల్ని నిర్వహించనున్నామని వచ్చే ఎన్నికల్లో తమ లక్ష్యం 175కు 175స్థానాలు అనేనని తేల్చి చెప్పారు. విశాఖలో ఈ మేరకు వైవీ సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలతో కీలక సమావేశం కూడా నిర్వహించారు. సమావేశానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు, మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరటమే..

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

లబ్ధిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నిస్వార్ధ పాలన సాగిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు ఉత్తర నియోజకవర్గం పరిది అక్కయ్యపాలెం షాదీఖానా లో గురువారం సాయంత్రం జరిగిన జీవో నంబర్ 388, ప్రకారం కీన్వయాన్స్ డీడ్ ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజలకు విద్య ఉపాధి ఆరోగ్యం చేరువ చేసే విధంగా అహర్నిశలు శ్రమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించడంతోపాటుగా లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు కలిగే విధంగా పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో ఇళ్ల పట్టాల పంపిణీ లో 35లక్షల మంది లబ్ది దారులకు లబ్ది చేకూరిందని అలాగే ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార తహసీల్ధార్ కార్యాలయం పరిధిలో 148 మంది లబ్ధి దారులకు గుర్తించగా గోపాలపట్నం తహశీల్ధార్ కార్యాలయంలో పరిధిలో 210మంది లబ్దిదారులను గుర్తించి ఈ రోజు ఆయా లబ్ధి దారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించి అనంతరం 45సంవత్సరాలుగా పరిష్కారం కానీ గాజువాక భూ సమస్యను పరిష్కరించి లబ్దిదారులకు భూ హక్కు కల్పించాలని గుర్తు చేశారు. అలాగే సింహాచలం పంచగ్రామాల సమస్యను త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె అనిల్కుమార్రాజు, కె వి యన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

## పారిశ్రామిక పెట్టుబడులే తెలంగాణ సీఎం లక్ష్యం.....

7వ పేజీ తరువాయి..

వారు రాష్ట్రం నుంచి పారిపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోంది ఈ నాలుగేళ్ళ 9నెలల కాలంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక 1,345మంది యువతీ యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ నివేదిక ప్రకారం పట్టభద్రుల్లో నిరుద్యోగిత రేటు 24 శాతంతో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు... ఈనాయకులు బెదిరంపులతో పెద్ద సంఖ్యలో సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు మూతపడేలా చేయ్యడంతో వేలాది మంద ఉపాధి కోల్పోయారు. ఎన్నికలకు ముందు 2.50లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి రాష్ట్ర యువతను నట్టేట ముంచేసి వారి జీవితాలను అగమ్యగోచరంలోకి నెట్టేశారు. 2015నుంచి 2019 వరకు ప్రతి సంవత్సరం దావోస్ సదస్సులకు హాజరయ్యి అనేక కంపెనీలతో మాట్లాడి రాష్ట్రానికే వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర చరిత్రలో ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుంది 2015 జనవరిలో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో చంద్రబాబు ప్రసంగించి మన రాష్ట్ర ప్రభుత్వం విజన్ ఎలా ఉండబోతుందో ఆ సదస్సులో చంద్రబాబు వివరించి అందరి దృష్టిని రాష్ట్రం వైపు చేసేలా చేశారు అని కొనియాడారు. కానీ ఇప్పుడు మాత్రం జగన్మోహన్రెడ్డికి కనీసం సదస్సుకు హాజరు కావడానికే తీరికలేదు అని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకానికి అర్థమైంది విజనరీ లీడర్కు ...ప్రిజనరీ లీడర్కు ఉన్నతేడా...మరో మూడు నెలల తరువాత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం మళ్ళీ మన రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం తథ్యం అని జోష్యం చేప్పారు.

## తెలుగుజాతీ గౌరవాన్ని చాటి చెప్పిన గొప్పనాయకుడు ఎన్టీఆర్ : టీడీపీ నేతలు

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుజాతీ గౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ అని టీడీపీ నేతలు పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత తెలుగులోగిళ్లలో ప్రభంజనం సృష్టించారని అన్నారు. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. తొలుత ఆయన విగ్రహానికి మాజీ మంత్రి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,పార్లమెంట్ ఇన్చార్జి ఎమ్ శ్రీభరత్, శాసనసభ సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, మాజీ శాసనసభ సభ్యులు గండి బాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ దోడే పట్టాభిరామ్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు.

## రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ కార్యక్రమంలో ఆడారి

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

గత ప్రభుత్వం 388జీవోతో సుమారుగా 60అళ్లు పట్టాలకు 100గజాలుపై బడి స్థలం వుండి ఇళ్ల నిర్మాణం చేసుకున్న వారికి ఆ ప్రభుత్వానికి డబ్బులు కట్టించుకుని ఇంటి పట్టాలు ఇచ్చారు. వాటికి రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇస్తామని అని మాట ఇచ్చారు. అయినప్పటికీ రిజిస్ట్రేషన్ జరగలేదు. ఈ నేపధ్యంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారందరికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి ఉచితంగా రిజిస్ట్రేషన్ పూర్తి అయిన లబ్దిదారులకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్ చొరవ తీసుకుని ప్రభుత్వంతో మాట్లాడి నియోజకవర్గం పరిధిలో ఉన్న అందరికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేశారు. ఈమేరకు గురువారం ఉదయం 52వ వార్డు శాంతి నగర్ సచివాలయం క్రింద గల కమ్యూనిటీ హాల్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సమక్షంలో ఎమ్మెల్యే జయ సీఈ సుధాకర్ల జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ 52వ అధ్యక్షులు జియ్యాని మారుతి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీదేవి వర్మ మల్ల ధనశ్రీ, గొర్లె అప్పలస్వామి నాయుడు గునిశెట్టి శ్రీనివాసరావు క్రిస్ 52, 56, 57, 89, 90, 91 92వార్డులకు సంబంధించిన మంజూరు కాబడిన ఇళ్ళ పట్టాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఆడారి ఆనంద్కుమార్ చేసే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఆడారి ఆనంద్కుమార్ జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి మనిషికి కూడు గుడ్డ గూడు అవసరమనే లక్ష్యంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అదే విధంగా నియోజకవర్గంలో ఆడారి ఆనంద్కుమార్ యువత, మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున అందించే సంక్షేమ పథకాలు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వార్డ్ కార్పొరేటర్లు మండల పార్టీ ప్రెసిడెంట్లు, జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గృహసారథులు, జెసిఎస్ సైన్యం, కోఆర్డినేటర్లు యువత పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్ విడుదల

జగదాంబ, జనవరి 18,ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గురువారం మొబైల్ యొక్క కొత్త శకానికి నాందిపలుకుతూ తన తాజాగెలాక్సీ ఎస్ 24 అల్ట్రా,గెలాక్సీ ఎస్ 24ప్లస్,గెలాక్సీ ఎస్24 స్మార్ట్ఫోన్ల కోసం ప్రీ-బుకింగ్లను ప్రారంభించింది. గెలాక్సీ ఎస్24 సిరీస్ సార్వత్రికమైన కమ్యూనికేషన్ల సాధ్యం చేస్తుంది. గెలాక్సీప్రొవిజనల్ ఇంజిన్తో సృజనాత్మక సేవపును పెంచుతుంది, గెలాక్సీ ఏఐమెరుగైన కమ్యూనికేషన్ ఎల్ కనుఅంటరాలో మాన్యువల్గాపనులకోసం కొత్తప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అవరోధం లేకి కమ్యూనికేషన్ గెలాక్సీఎస్ 24 సిరీస్, ఫోన్,యొక్క అత్యంత ప్రాథమిక భాద్యతను మెరుగుపరుస్తుంది. పునర్నిర్వచిను ఐది. లైవ్ట్రాన్స్లేట్తో కమ్యూనికేషన్, టూవే, రియల్ టైమ్వాయిస్, స్థానిక యాప్లోని ఫోన్కాల్ టెక్స్ట్ అనువాదాలు ఉంటాయి.ఇంటర్ప్రెటర్తో, ప్రత్యక్ష సంభాషణలునస్ప్లిట్ స్క్రీన్ వీక్షణలో తక్షణమే అనువదించవచ్చు.

## చెత్తలు తొలగింపుపై ఆదేశాలిచ్చిన జివిఎంసి కమిషనర్కు కృతజ్ఞతలు

గోపాలపట్నం, జనవరి 18,ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలోగల సీతమ్మపేట 25వ వార్డు జివిఎంసి పాఠశాల ఎదురుగా స్థానికులు వేస్తున్న చెత్తా,చెదారాల కారణంగా అటుగా వెళ్ళే విద్యార్థులు, పాదచారులకు, స్థానికంగా నివసిస్తున్న వారికి ఎంతో అసౌకర్యం, అనారోగ్యాల బారినపడ్డారు. అయితే జివిఎంసి పారిశుద్యకార్మికులు సమ్మె విరమించినా ఈప్రాంతంలో ఉన్న డస్ట్బిన్ నుంచి బయటికి పడిన వ్యర్థాలపై బుధవారం వార్త దినపత్రికలో వచ్చిన వార్తా కథనంపై స్పందించిన జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో స్కూలు ఎదురుగాఉన్న డస్ట్బిన్తోపాటు అక్కడ చెత్త అనేది లేకుండా పరిశుభ్రం చేయించి, ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దుర్వాసన లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ పరిస్థితి చక్కదిద్దిన కమిషనర్ శ్రీసాయికాంత్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖలో ఎమ్మెల్యే కాలేజీకి జరిమానా

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆశీల్మెట్టలోని తన కార్యాలయ భవనంలో జూనియర్ కళాశాల (రామబాణం) నిర్వహిస్తున్నారు. అనధికారికంగా కొనసాగించడంపై ఇంటర్ బోర్డు తీవ్రంగా పరిగణించింది. ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఆర్.సత్యనారాణ స్పందించి షోకాజ్నోటీసు జారీ చేశారు. 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఇలా ఉండగా ఇంటర్ బోర్డు రూ.2.5 లక్షల జరిమానా విధించింది.

## సేవ చేసే అంగన్వాడీలను హెచ్చరిస్తారా

### టీడీపీ యువ తేజం ఆడారి కిషోర్ కుమార్ మండిపాటు

### -అంగన్వాడీ పోరాటానికి టీడీపీ నేత సంఘీభావం

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త



తమ హక్కుల సాధన కై పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను హెచ్చరిస్తారని వాళ్ళ సహేతుక డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి కిషోర్కుమార్ డిమాండ్ చేసారు. విశాఖపట్నం జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన శిబిరంకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సేవా దృక్పధానికి నిదర్శనం అంగన్వాడీలు వాళ్ళని గౌరవంగా చూసుకోవాలని అధికారు లకు సూచించారు. భారత దేశంలో అత్యంత ఓర్పు సహనం శక్తి ఉన్న వాళ్ళు మహిళలేనన్నారు. భారత దేశంలో గ్రామ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ సర్వే సంక్షేమ సధకాలు పంపిణీ సహ అన్ని పనులూ కేవలం అంగన్వాడీలకే చెప్పారని అలాంటిది వాళ్ళకనీస డిమాండ్లను నెలవేర్చక పోవడం పాలకుల నిర్లక్ష్యం అన్నారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి యుగపురుషుడు ఎన్టీఆర్

### వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి -తెలుగుజాతి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ -ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళు అర్పించిన టీడీపీ శ్రేణులు

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని యలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురువెళ్లి తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో కేవలం 9నెలలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. తెలుగుజాతి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన మహానీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని అందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు.

### ఎన్టీఆర్ వీరాభిమాని ఆడారి కన్నారావుకు సన్మానం



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి దివంగత నేత నందమూరి తారక రామారావుకు వీర అభిమానిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ బస్ స్టాప్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దాడి ముసిలినాయుడు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ళ రాజేష్, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు,టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వుల్లింగుల గోవిందు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష్, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, వెలగ మురళి, పెంటకోట శ్రీరామ్మూర్తి, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, పూసర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో జగన్ ప్రభుత్వాన్ని గద్దించాలి

### తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ .. -ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎదురులేని మనిషి ఆడియో ఆవిష్కరణ -జగన్ ప్రభుత్వ వైఖరితో ప్రజలు విసిగిపోయారు :జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివ శంకర్

విశాఖసిటీ, జనవరి 18 ప్రభాతవార్త



దివంగత నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీని గద్దె గించేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఎదురులేని మనిషి ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని డాబాగార్డెన్స్ లో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర భంగా రామ్ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్జగన కొనసాగిస్తున్న దుష్ట పాలనను అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆర్కే బీచ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ 28వ వర్ధంతి వేడుకలు పార్లమెంట్ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ భారీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ జనసేన అనకాపల్లి ఇంచార్జి పరుచూరి భాస్కరరావు పార్టీ నాయకులు దాడి రత్నాకర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అమర్ రహే ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ అనే నినాదాలతో పార్టీ కార్యాలయంలో ఈనాటికి జీవిస్తున్నారని ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు కాకుండా ఇతర దేశస్తులు కూడా ఉన్న ఎన్టీఆర్ ని కీర్తిస్తున్నారనిబడుగు బలహీనహరిజన గిరిజనులను రాజ్యాంగపరమైన పదవుల్లో అవకాశాలు కల్పించారని 1983లో అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రిగా కూడా గుడ్డ నీడ అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్న మహనీయులని, ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన వాడే నిజమైన నాయకుడని అలా ఉద్భవించిన వాడే ఎన్టీఆర్ కులాలు మతాలకు ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ కులాలు, మతాలకు ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ని ఆరాదిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈకార్ యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, మాదంశెట్టి నీలబాబు, కడిమిశెట్టి నరసింగరావు, కర్రి దివాకర్ రావు మల్ల సురేంద్ర, మల్ల శివన్నారాయణ, కుప్పిలి జగన్ బోడి వెంకటరావు, మల్ల గణేష్, దూలం ప్రసాద్ గుడాల సత్యనారాయణ పూడి త్రినాధరావు, సిలపరశెట్టి బాబి వేగి దొరబాబు, ఆళ్ల ప్రవీణ్, మద్దాలభీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో రెస్టారెంట్ల తనిఖీ



యలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పలు రెస్టారెంట్లపై అనకాపల్లి జిల్లా ఆహార భద్రతాధికారి శ్రీజ తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా యలమంచిలి పట్టణంలోని రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించి వాటిని నాణ్యతను పరిశీలించడానికి కొన్నింటిని సీట్ చేసి వాటిని ల్యాబ్కు పంపించి వచ్చిన రిజల్ట్స్ ఆధారంగా లోపాలున్నట్లయితే ఆ రెస్టారెంట్ సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆహార భద్రతలో ఎటువంటి అనుమానాలు ఉన్న తమకు సమాచారం అందించవలసిందిగా అధికారి శ్రీజ తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఇద్దరు వైద్యాధికారులకు షోకాజ్ నోటీస్



పాడేరు,జనవరి 18, ప్రభాతవార్త

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు. మండలంలోని ఈదులపాలెం ప్రాధమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. పి.హెచ్.సి.వైద్యాధికారులు ఇద్దరు విధులకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.పి. శ్రీను, డా.ఎం.నరసింహలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఓపి రిజిష్టరును తనిఖీ చేశారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. పి.హెచ్.సి పరిధిలో ఉన్న గర్భవతులు ఎంతమంది ఉన్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. గర్భవతులకు రెగ్యులర్గా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రసవ సమయానికి వారం రోజుల ముందుగా ఆసుపత్రి చేర్పించి సుఖ ప్రసవం జరిగేలా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది గిరిజనుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు.ఈనెల 22న 300 సెల్ టవర్లు ప్రారంభం ఈనెల 22న 300 మొబైల్ టవర్లను ముఖ్యమంత్రి పర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని ప్రాజెక్టు అధికారి చెప్పారు. పాడేరు మండలం ఈదుల పాలెం, దుంబ్రిగుడ మండలంలో ముఖ్యమంత్రి పర్చువల్గా ప్రారంభిస్తారని చెప్పారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సభ ఏర్పాటు స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, డి.ఇ అనుదీప్, రిలయన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త




ఎస్.రాయవరం మండలం గోకులపాడు జాతీయ రహదారిపై ఒక ప్రైవేట్ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. గురువారం రాత్రి కృష్ణాజిల్లా పామరు మండలం అరుండల పేట గ్రామానికి చెందినవీ. క్రాంతి కిరణ్(57) గోకులపాడులో బంధువుల ఇంటికి వచ్చాడు. వచ్చిన క్రాంతి కిరణ్ రోడ్డు దాటే ప్రయత్నం చేసే సమయంలో విశాఖపట్నం నుంచి పాయకరావుపేట వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో క్రాంతి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సై ప్రసాద్ స్థలానికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ పీసీసీ చీఫ్గా షర్మిల నియామకం...

7వ పేజీ తరువాయి...

దృష్టిసారించారని వివరించారు. వైసీపీ వై నాట్ 175 అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుందని, తమ పార్టీ టీడీపీ మాత్రం వై నాట్ పులివెందుల అంటుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లారని, కానీ ఏపీ సీఎం జగన్ మాత్రం పెట్టుబడులపై దృష్టిసారించడం లేదని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. కేవలం 2019లో ఒక్కసారి మాత్రమే దావోస్కు వెళ్లారని సీఎం జగన్పై మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు ఇతర చోట్లకు తరలి వెళుతున్నాయని గంటా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం చంద్రబాబు దావోస్ వెళ్లేవారని ఆయన రావు గుర్తుచేశారు. ఆంధ్రా యూనివర్సిటీని వైసీపీ సర్కార్ రాజకీయాలకు కేంద్ర బిందువుగా మార్చిందని గంటా శ్రీనివాస్ విమర్శించారు. విద్యా సంస్థల్లో రాజకీయాలకు తావివ్వొద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సెర్చ్ కమిటీ వేసి వీసీలను నియమించామని గుర్తుచేశారు. జగన్ సర్కార్లో ఒక సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే వీసీ అవుతున్నారని మండిపడ్డారు.

## నలుగురు వైసీపీ కార్పొరేటర్లు సస్పెన్షన్

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గానికిచెందిన నలుగురు కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు జీవీఎంసీ 29వ వార్డు కార్పొరేటర్ ఊరుకూటి నారాయణరావు, 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ జైన్ కుమార్, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్లను సస్పెండ్ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సు మేరకు పార్టీ అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఆ ప్రకటనలో పేర్కొంది.

## అర్హులు అందరికీ సంక్షేమం ...

విశాఖపట్నం, జనవరి 18,ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం 89వ వార్డు (బక్కన్నపాలెం-01) సచివాలయం కోడ్ (21086041) 18-1-2024-లక్ష్మివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో 6వ వార్డు (బక్కన్నపాలెం 01)లో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవంతి, ప్రియాంక పర్యటించారు. 6వ వార్డు 41వ సచివాలయంలో పర్యటనకు విచ్చేసిన అవంతికి ప్రియాంకకి వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు ఆధ్వర్యంలో అశేష ప్రజానీకం నాయక కార్యకర్త సముదాయంతో జై జగన్ జై అవంతి నినాదాలతో అడుగడుగునా సాదర స్వాగతం పలకారు. పర్యటనలో భాగంగా ఐన్యూస్ వారి నూతన సంవత్సర కాలమాన పట్టికను అవంతి ప్రియాంక చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. పర్యటనలో భాగంగా అవంతి 6వ వార్డు బక్కన్నపాలెం 01 సచివాలయంలో మొదటి రోజు (7 క్లస్టర్)లలో 550 ఇళ్ళు గడపగడపకు వెళ్ళి ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలను మీ అభిప్రాయం తెలుపమని ప్రజలను అవంతి అడగగా వైసిపి ప్రభుత్వం పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు ముక్తకంఠంతో సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా ప్రియాంక మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ హక్కులను గత ప్రభుత్వాలు కాలరాస్తే వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో ఆయన పొందుపరిచిన మహిళా రిజర్వేషన్లు ను తూచ తప్పకుండా ఆమలు చేసి ప్రజాప్రతినిధులుగా అలాగే నామినేటెడ్ పదవుల్లో 55 శాతం రిజర్వేషన్లు పెట్టి మహిళలకు పెద్ద పీట వేయడం జరిగిందని, అందులో భాగంగా ఈరోజు నేను కార్పొరేటర్కి గలిగానని, మహిళలకు తమ కాళ్ళు మీద వారు నిలబడేలా వాళ్ళు చిరు వ్యాపారులుగా ఎదిగాలని జగనన్న ఆసరా చేయూత ఇలా పలు పథకాలు అమలు చేయడం తో పాటు మహిళా డీమార్ట్లు ఏర్పాటు చేసి మహిళా సార్థకారకతకు నాంది పలికారని, గత ప్రభుత్వాలు రుణ మాఫీ చేస్తామని చెప్పి చేయలేదని జగనన్న అయితే ఇచ్చిన మాట రుణమాఫీ చేశారని, జగనన్న మహిళా పక్షపాతి కనుక మన మహిళలు అంతా కలిసి ఆయన అందించే మంచి పాలనను అందరికి చెప్పి ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అవంతి గారిని గెలిపించాలని,ఇక్కడ అవంతి గారు గెలిస్తేనే అక్కడ జగన్ గారు ముఖ్యమంత్రి అవుతారని ఎలక్షన్ ఒక్క రోజు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా వాటి వైపు తావివ్వకుండా వివక్ష చూపని అవినీతి రహిత పాలన అందించే పాలనకే మీ అందరి సపోర్ట్ చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అనంతరం అవంతి లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం విద్య వైద్యంకి అతి ప్రాముఖ్యతను ఇచ్చి దానితో పాటుగా ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వంలో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అదికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుందని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా అంతేకాక ఆయన మహిళ అక్క చెల్లిళ్ళుకు పదవుల్లో పెద్దపీట వేయడంతో పాటు వారికి పలు పథకాలు పెట్టి చిరు వ్యాపారులుగా చేసి వారి కాళ్ళమీద వారు నిలబడి యజమానురాలుగా చేసిన గొప్ప ఘనత జగనన్నదే అని, కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెపో మాపో అంటూ కాటికి కాళ్ళు చాటుకున్న పండు ముదుసలి వరుకూ కావాల్సిన సుభిక్ష వంతమైన పాలన అందించారని అలాంటి నాయకుడైన జగనన్నకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ కోలనీ ఉత్కర్ష్ అపార్ట్మెంట్లలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అవంతి అడుగగా ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీకి అవుట్ లేదు దాని వలన నీరు నిలువ అవుతుందని (ఇది నిర్మాణం చేయడానికి చాలా కాలం నుంచి కోర్టు లో సమస్య ఉంది) అంత వరుకూ వేరా విదంగా తాత్కాలిక మైన డ్రైనేజీ అవుట్ లెట్ నిర్మాణం చేపట్టాలని, స్థలం ఉంది ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఉత్కర్ష్ అపార్ట్మెంట్లో, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, శివాలయం దరిలో స్థలం ఉంది చిన్న పిల్లలు ఆడుకునే నిమిత్తం పార్క్ నిర్మాణం చేపట్టాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సమస్యలు పరిష్కారంకై శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక, 6వ వార్డు వైసిపి శ్రేణులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



అగనంపూడి, జనవరి 18, ప్రభాతవార్త

ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా 85వ వార్డు పెదమడక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు నెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు టి హర్షవర్ధన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వార్డు మాజీ అధ్యక్షులు మామిడి నర్సింగరావు బందం అప్పలరాజు జయరాజు పసుపులేటి శ్రీను, వంకర రాము, దానబాల పైడికొండ హనుమంతురావు, మడుగుల బైరాగి, మాదుగుల అప్పలనాయుడు, మిదిటిపాటి పైడిరాజు, మింది కనకరావు, బి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. 85వ వార్డు పరిధిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా 85వార్డులో పరిధిలో స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా 85వ వార్డులో వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో అగనంపూడి శివాలయం దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహంనకు మినీ జగదాంబ లో ఉన్న విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా సామాజికంగా సమాజంలో తెలుగువారు ఎదుగుదలకు ముఖ్య కారకులు రామారావు ని అటువంటి మహానుభావుడిని తెలుగు వారందరూ ప్రపంచంలో ఎక్కడున్నా పూజిస్తారని కార్యకర్తలందరూ ఆయన సిద్ధంతాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈసందర్భంగా వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహానీయుడని పేదవారికి కూడు గుడ్డ గూడు ఉండాలనే నినాదంతో ముందుకి సాగారని అన్నారు. ఈకార యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు , బలిరెడ్డి సత్యనారాయణ, శీరంశెట్టి బాబ్జి, మొల్లి కోటి మేడిశెట్టి వెంకటేస్, డొక్కా రమేష్, కత్తి తిలక్, గొడ్డి గురుమూర్తి, మాడిశ వెంకట్రావు, పొన్నగుంటి వెంకటరమణ, ఉరుకూటి రామనాయుడు, ముచ్చురాజు ఎలమంచిలి వీరప్పారావు, బండారు చందు రమేష్, ఈగల నరసింగరావు, ఉరికూటి రాజు, తలారి శ్రీనివాసరావు, పూడి సత్యరావు, గజ్జల నూకరాజు వడ్డాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, జనవరి 18, ప్రభాతవార్త

33/11 కెవి పైనాపిల్ కాలనీ ఎస్ఎస్‌లో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణపురం, ఎస్ఎస్ఎన్ నగర్, కామాక్షి నగర్, సిఐడి ఆఫీసు, జెఎన్ఎన్‌యుఆర్ఎం బ్లాక్స్, శ్రీకాంత్‌నగర్ లే-అవుట్, కనకమహాలక్ష్మి నగర్, రాజీవ్‌నగర్, పోలీసు స్టేషన్, టీబీసీ పాయింట్, ఆరిలోవ ఆఖరి బస్టాండ్, పాండురంగపురం, నెహ్రూనగర్, దుర్గాబజార్, లక్ష్మీనగర్, శివాజీ నగర్, ప్రగతి నగర్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులందరూ గమనించి సహకరించాలని కోరారు.

## తూర్పులో స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘననివాళులు

ఆరిలోవ, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 9, 12, 13 వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. స్థానిక 9వ వార్డు పరిధిలోగల జోడుగుళ్ళపాలెంలో వార్డు ఇంఛార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు స్వీట్స్‌తో పాటు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం గోవింద్ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోను ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారన్నారు. వార్డు అధ్యక్షులు అక్కరబోయిన రాం బాబు, ఐటీడీపీ ఇంఛార్జు బాదరు బాలరాజు, మైలిపిల్లి శ్రీను, గరికిన సూకర్రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ, రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం, పైనాపిల్‌కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం హౌసింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తేదేపా శ్రేణులు మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి, యల్లమల్లి సురేష్, వడిసెల శ్రీను, ఒకెట్టి గురుమూర్తి, పంగా రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

కశింకోట జనవరి 18,ప్రభాతవార్త



గురువారం ఆంధ్రుల అభిమాన నటుడు,టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28 వర్ధంతి వేడుకలు కశింకోటలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పేదలకు,రిక్షా కార్మికులకు వారు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, కోట్ని బాలాజీ,ఉగ్గిన రమణ మూర్తి,పెంటకోట రాము,వేగి గోవిందకృష్ణ,సిద్దిరెడ్డి శ్రీనివాసరావు,కాండ్రేగుల సతీష్,తాకాశి కృష్ణ,వేగి దొరబాబు,మందపాక సుబ్బారావు,సోమేశ్వర రావు,జగన్నాధం,టీడీపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,ఎన్.టీ.ఆర్ అభిమానుల తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు

### కశింకోట సీఐ వినోద్ బాబు హెచ్చరిక

కశింకోట జనవరి 18,ప్రభాతవార్త



మండలంలో అసాంఘిక కార్యక్రమాలు అయిన పేకాట,గుట్కా, కోడిపందాలు వంటివి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని కశింకోట సీఐ వినోద్ బాబు హెచ్చరించారు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కశింకోట జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. అలాగే మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని విలేకరుల సమావేశంలో మండల ప్రజలను కోరారు మండల ప్రజలు పోలీసు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## పంచాయతీల బడ్జెట్‌పై ముగిసిన శిక్షణలు

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ సమావేశ మందిరంలో రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన పంచాయతీల బడ్జెట్‌లను వినియోగంలో ఏవిధలు ఎంత ఖర్చును ముందుగా ఎలా ప్రణాళిక వేసుకోవాలనే అంశంపై యంఇటి మనోహార్ వివరించారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది, ఇంటిపన్నులు, ట్రైడ్ నిధులను త్రాగునీరు, శానిటేషన్, అన్‌టైడ్ నిధులతో రహదారులు, ఇతర పనులకు ఎలా ప్రణాళిక తయారు చేసి వినియోగించాలనే అంశాలపై యంఇటి శ్రీనివాస సుబ్రమణ్యం తెలిపారు. పంచాయతీల నిధులను ఉపయోగిస్తున్నదు ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలని యంపిడిఓ విజయరంగారావు అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ విజయ రంగారావు, తంటికొండ యంపిటిసి అడ్డగడ్డ సర్వలాదేవి, సర్పంచుల సమైఖ్య అధ్యక్షులు సుబ్బలక్ష్మి, మిరియాల గణలక్ష్మి, మిరియాల సత్యవతి, బూసరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, (గ్రేడ్.5 కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కశింకోట యువకుడు అదృశ్యం



కశింకోట జనవరి 18,ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట గోవింద కాలనీకి చెందిన సూరిశెట్టి ఉమామహేశ్వరరావు అని యువకుడు అదృశ్యమైనట్లు కశింకోట పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది కశింకోట సీఐ వినోద్ బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఉమామహేశ్వరరావు అనకాపల్లిలో ఒక వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడని తెలిపారు.బుధవారం యధావిధిగా వస్త్ర దుకాణానికి బయలుదేరి వెళ్లి నేటికి తిరిగి రాలేదని ఉమామహేశ్వర అన్నయ్య కశింకోట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సీఐ వినోద్ బాబు తెలిపారు.

## ప్రమాదంలో సర్వం కాలిపోయిన గిరిజన కుటుంబానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పార్టీ శ్రేణులు సహాయం : మంటలనుండి ప్రాణాలతో బయటపడ్డ శతాధిక వృద్ధురాలు

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో ఈనెల 16 తేదీ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కతనపల్లి ముసలయ్య అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు సర్వం కాలిపోయింది. ముసలయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వైసిపి పార్టీ శ్రేణులు కలిపి రూ.20 వేలు నగదు, బియ్యం, కూరగాయలు, వస్త్రాలు, పాత్రలను గురువారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఆద్వర్యంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, పార్టీ శ్రేణులు అందించారు, గ్రామ యూత్ సభ్యులు రూ.12 వేలు సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తుమ్మల వెంకట్రావు, చోడి శ్రీనివాస్, మడకం కమలాదేవి, నెల్లిపూడి ప్రసాద్, పిప్పల వెంకటరమణ, గరికి రాజులమ్మ, కతనపల్లి రఘుపతి, గుర్రం కృష్ణ, బర్రి ఏలియా, దాసరి అబ్బు, స్థానికులు పాల్గొన్నారు.

### ప్రాణాలతో బయటపడ్డ శతాదిక వృద్ధురాలు



చెరుకుంపాలెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కతనపల్లి ముసలయ్య అనే గిరిజనుడు తాటాకు ఇల్లు సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. ఈఇంటిని చేరి తాటాకుపాకలో ఉన్న గర్రి రాజులమ్మ (120)సం. నడవలేని స్థితిలో పాకుతూ దట్టమైన పొగలు, మంటలు మద్య ప్రాణాలతో బయట పడింది. కుడికాలు మంటల వల్ల కొద్దిగా గాయం అయ్యింది. ప్రస్తుత రోజుల్లో శతాధిక వృద్ధులు ఉండటం అరుదు. ఈవృద్ధురాలును చూడటానికి జనాలు తరలివస్తున్నారు.

## ఫీల్డ్‌అసిస్టెంట్ కుటుంబానికి రూ.5లక్షలు బీమా మంజూరు

### ఉపాధి హామీ ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయితీ ఫీల్డ్‌అసిస్టెంట్ కోటం రాంబాబు(49)సం. గత సంవత్సరం నవంబరు మూడో తేదీన ఉపాధి హామీ పనుల పర్యవేక్షణకు వెళ్ళి, అకస్మాత్తుగా పడిపోవడంతో జెడ్డంగి పిహెచ్‌సికి తరలించారు. ప్రాధమిక చికిత్స చేసి హైబిపి, పక్షవాతం లక్షణాలు ఉన్నాయని రిఫర్ చేసారు. మెరుగైన వైద్యానికి తరలిస్తుండగా మృతి చెందటం జరిగింది. రాంబాబు మరణంపై ప్రభుత్వం ద్వారా రూ.5లక్షలు భీమా మంజూరు అయ్యిందని ఏపిఓ సురేస్‌కుమార్ తెలిపారు. ఈభీమా సొమ్ములు మృతుని భార్య కోటం రామలక్ష్మి బ్యాంకు ఖాతాలో రూ.5లక్షలు జమచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

## ఎన్టీఆర్ పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి

రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త



టిడిపి పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.నందమూరి తారకరామారావు పాలనలోనే గిరిజన ప్రాంతంఅన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల టిడిపి పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్ర అల్లూరి జంక్షన్ వద్దపెద్దిరాజు, ముప్పన కేశవ్ అద్యక్షతన గురువారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలను వేసి పార్టీ శ్రేణులు నివాళులను అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేసారు. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో కిలో రూ.2 బియ్యం, పించన్లు, గిరిజనుల విద్య కోసం ఆశ్రమ పాఠశాలలు, రిజర్వేషన్లు, పలు సంక్షేమ పధకాలు అమలుల్లోకి వచ్చాయన్నారు.అనంతరం అంగన్వాడీ 38 రోజులు దీక్షలు చేస్తున్న దీక్షాశిబిరాన్ని వెళ్ళి సంఘీభావం ప్రకటించారు. టిడిపి జెడ్‌పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి అస్వస్థతతో మాకాడ బుల్లమ్మను పరామర్శించారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, ముప్పన మోహన్, జెట్టి అప్పారావు, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, పెదిరెడ్ల సత్యనారాయణ, ముప్పన సావిత్రి, జెట్టి మధుశేఖర్, మరిచర్ల శ్రీనివాస్, ఎవీరబాబు, అద్దేపల్లి చిన్నారావు, చెక్కా లోవరాజు, బి.వి.ఎస్.ఎన్.గుప్త, పినపోతల ఈశ్వరరావు, గొడవర్తి వెంకట్రావుచౌదరి, నాగబాబు, నెల్లిపూడి రాజారావు, నక్కా రాజు, అప్పన్న, షేక్ బాబ్జి, అడిగర్ల దేవుడు, కర్రి ముత్యాలు, కర్రి రాజుబాబు, వరదా సత్తిబాబు పాల్గొన్నారు.

## ఐసిడియస్ ముందు బైఠాయింపు : ఫోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చిన అంగన్‌వాడీలు


రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించే వరకూ నిరవదిక సమ్మె విరమించబోమని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అంగన్వడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ అద్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి అన్నారు. గురువారం అంగన్‌వాడీ దీక్షా శిబిరం నుండి ర్యాలీగా ఐసిడియస్ కార్యాలయానికిచేరుకుని అక్కడ బైఠాయించి నినాదాలతో నిరసన తెలిపారు.ఐసిడియస్ సిడిపిఓ ఎల్.దేవమణి ఇచ్చిన ఫోకాజ్ నోటీసులకు వివరణ ఇచ్చి నకలును తీసుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపుదోరణితో వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు, ఇతర సౌకర్యాలను కూడా అంగన్‌వాడీలకు వర్తింప జేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు టి.శ్రీను, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, రమణి, రమణ, రత్నం, చిన్నమ్ములు, సుందరమ్మ, నాగమణి, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, విశాఖపట్టణంలో సింహాచలం అనే ప్రాంతంలో, నగర నడిబొడ్డు నుండి 11 కి.మీ. దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపైన ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయం సముద్రమట్టానికి 244 మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ప్రస్తుత ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఒడిషాకు చెందిన తూర్పు గంగా రాజు లాంగుల నరసింగ దేవ కళింగ వాస్తుశిల్పం ప్రకారం నిర్మించారు, 1268లో అతని కుమారుడు భానుదేవ చేత ప్రతిష్ఠించబడింది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయం. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియ నాడు (మే నెలలో) వస్తుంది. సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్దం వరకు కనిపిస్తుంది. కాని భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం పర్వతం అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడిని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాల ప్రయత్నించి, కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతిసారీ ప్రహ్లాదునిని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా, ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించుమని స్తంభాన్ని పగలగొట్టగా విష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొనివచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థలపురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటగా వరాహనరసింహ స్వామి విగ్రహన్ని ఆరాధించాడు. ఆ తరువాతి కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణి పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహం నరుడు, సింహం రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహం తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనం కప్పబడి లింగాకృతిలో స్వామివారి నిత్యరూపం ఉంటుంది. ప్రతి సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.



సా.శ.1087: సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీవైష్ణవ సంప్రదాయం కనబడుతుంది. సా.శ.1198 వాయు స్ఫటికామలాభవపుషే సింహాచలస్థాయినే సింహాద్రి నాధుని స్ఫాటికామలాభ వపువుగా వర్ణించబడింది. సా.శ.1266 గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. సా.శ.1268 ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. సా.శ.1286 సా.శ.1201, 1291 రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. సా.శ.1293 అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు చాదడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పణ్యారాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతుంది. సా.శ.1342 స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి. సా.శ.1350 వీరనరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం. సా.శ. 1371 సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్లు చెబుతోంది. సా.శ.1394 సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. ఈదేవాలయం లాంగూల గజపతిచే నిర్మించబడిందని పలు శాసనాలు తెలుపుచున్నాయి.ఈ ఆలయం లోని శాసనకాలం సా.శ.1100 నుండి 7శతాబ్దాలవరకు వ్యాప్తం. తూర్పుగాంగులు, రెడ్డిరాజులు, నందపురాన్ని పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేకదానాలు గావించిరి.శక సం.1438, 1441లలో కృష్ణ దేవరాయలు స్వామిని సేవించాడు. శక సం.1438లో కృష్ణదేవరాయలు చిన్నాదేవీ తిరుమలదేవీ సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకార వస్తువులు కైంకర్యంలను అర్పించాడు. అనేక గ్రామాలను సా.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశం వారు ఈ ప్రదేశంపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. సా.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్యనైవేద్య రాగభోగాలను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నంగా జరుగునిమిత్తం నరవ అను గ్రామాన్ని సమర్పించాడు. మిధ్య యుగాన ఈక్షేత్రం విద్యా కేంద్రమని పెక్కు శాసనాలవలన తెలుస్తుంది.శక సం.1275లో గంగానరసింహ భోగకాలాన పురాణాలు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చునిమిత్తం శృఈ భంఢారాన 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదం చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించాడు. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదేవిధంగా నారాయణా సేనాపతి నిబంధంల నిచ్చాడు. కూచిమంచి తిమ్మకవి (1690–1757) కట్టమూరి కామేశ్వరకవి (1830–90) సింహాచల మాహాత్మ్య శ్రీ లక్ష్మీనృసింహ చరిత్ర అనుపేర పేర రచించిన ప్రబంధం సింహచల మహాత్మ్యం వర్ణించారు. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసాల కావ్యంగా తెలుగులో రచియించి గౌరీవల్లభునికి అంకితమిచ్చాడు.

ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు – వారు సమర్పించిన కానుకలు విశిష్టాద్వైతంనకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుతం గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు. సా.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో అతని పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనాల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్దంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్దంలో తూర్పు గంగా సామ్రాజ్యాధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలో నున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయలు గజపతి ప్రతాప రుద్రుదుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాన్ని రెండు సార్లు (సా.శ.1516, సా.శ.1519లో) దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేసాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణాలను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారం ఆలయంలో ఉంది. 14–15 శతాబ్దాలలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకొని, సింహాద్రి నాథుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయల విజయ ధ్వజం శిలా శాసనం ఉంది. ఇదేకాక, క్షేత్ర పరిసరాలలో సా.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలా శాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్దాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖంగా కాకుండా, పడమర వైపు ముఖాన్ని కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారం ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తే, పడమర ముఖద్వారం విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుండి గాలి గోపురం మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారంలో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం పై ప్రతిష్ఠితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైంది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్పస్తంభాన్ని కౌగిలిం చుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం. .పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది. సింహాచలం కొండల మధ్యలో దేవుని గుడి ఉంది. సింహగిరి జలసమృద్ధి గల ప్రాంతం. ఈ కొండలపై సహజసిద్ధమైన జలధారలు ఉన్నాయి. వీటిలో కొన్ని గంగధార, ఆకాశధార, చక్రధార, మాధవధార. భక్తులు ఈ ధారలలో స్నానాలు చేసి, దైవదర్శనం చేసి తరిస్తారు. స్వామికి తలనీలాలు సమర్పించుకొన్న భక్తులు సమీపంలోని గంగధారలో స్నానంచేసి దైవదర్శనానికి వెళతారు. ప్రధాన దేవాలయానికి ఈశాన్య భాగంలో సహజసిద్ధమైన నీటి సెలయేరు ఉంది. స్వామి కల్యాణం తరువాత ఈ ఘట్టంలో స్నానం ఆచరిస్తాడు. ఈ ధారపై యోగ నరసింహ స్వామి విగ్రహం ఉంది. సింహగిరికి మెట్ల మార్గంలో వస్తే కనిపించేది భైరవ వాక. ఆడివివరం గ్రామంలో మెట్ల వద్ద భైరవ ద్వారం ఉంది. ఇక్కడ భైరవస్వామి విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎటువంటి పూజలు పునస్కారాలు అందుకోదు. 13–16 శతాబ్ధాల మధ్య ఈ ప్రాంతం భైరవపురంగా ప్రాముఖ్యత పొందింది. వరాహ పుష్కరిణి సింహగిరి కొండ క్రింద ఆడవివరం గ్రామంలో ఉంది. ఉత్సవమూర్తులను సంవత్సరానికి ఒకమారు తెప్పోత్సవం నాడు ఇక్కడికి తీసుకొని వచ్చి నౌకావిహారం చేయిస్తారు. ఈ పుష్కరిణి మధ్యలో ఒక మండపం ఉంది. మాధవస్వామి దేవాలయం ఉంది. గిరిప్రదక్షిణం సమయంలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు. సంవత్సరం పొడుగునా సింహాచలేశునికి ఉత్సవాలు పండుగలు జరుగుతూనే ఉంటాయి.



# తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ



శృంగవరపుకోట, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్థంతి సందర్భంగా గురువారం ఎస్.కోటలోని ఆటోస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆనాడు టీడీపీ పార్టీని స్థాపించి ప్రపంచలోనే తెలుగునాడు ఖ్యాతిని సాటి చెప్పారని ఎంతో మంది పేదల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఇక టీడీపీ పార్టీతోనే రాష్టాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యఓఉడు జీ.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మాజీ వైస ఎంపిపి రమణాజీ, నాయకులు కె మల్లేశ్వరరావు, ఐ.శ్రీనివాసరాజు, బీశెట్టి అరుణ, కాపుగంటి శ్రీనివాసరావు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ కిరణ్ పలువురు టీడీపీ కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జి, బూత్ కన్వీనర్లు, తెలుగుయువత, తెలుగు మహిళ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ చలవ వల్లే ప్రజల్లో రాజకీయ చైతన్యం

## నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు నెల్లిమర్లలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

నెల్లిమర్ల, జనవరి 18 ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాజకీయ చైతన్యం నేర్పింది స్వర్గీయ ఎన్‌టి రామారావు అని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు.ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు గురువారం నెల్లిమర్ల, జరజాపుపేట, రామతీర్థం గ్రామాల్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తో పాటు పార్టీ నాయకులు నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్, మొయిద జంక్షన్ ప్రాంతాల్లోని ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట, మండలంలోని రామతీర్థం గ్రామాల్లో జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కిలో రెండు రూపాయిలకు బియ్యం పథకం చారిత్రాత్మకమైనదని గుర్తు చేశారు. పేద ప్రజల పార్టీగా తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ స్థాపించారని అన్నారు. సంక్షేమ పాలనకు టిడిపి ప్రభుత్వం నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు.జరజాపుపేటలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని సువ్వాడ రవిశేఖర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు ఇచ్చాపురం పార్టీ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు,పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌తో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రెడ్డి వేణు, తెలుగు యువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి,పార్టీ నాయకులు ముడిమంచి లక్ష్మణరావు, రాజగిరి వాసు,కాళ్ల రాజశేఖర్,మద్దిల శ్రీను,పోలుబోతు సత్యనారాయణ,నల్లి వెంకటరమణ, కోటపాటి తిరుపతిరావు, గురాన అసిరినాయుడు, చక్రధర్, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి, కృష్ణవేణి, మాత గోపి పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏఓ పూర్ణిమ

నెల్లిమర్ల, జనవరి 18 ప్రభాతవార్త



మండలంలోని మొయిద గ్రామంలోని మొక్కజొన్న పంటను మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ గురువారం పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగును గుర్తించినట్లు ఆమె తెలిపారు. ఈ పురుగు ఆశించిన పంటలో ఎకరాకు ఒక లీటర్ వేప నూనె, క్లోరో పైరిపాస్ 500 మి.లీ పిచికారీ చేయాలని ఆమె సూచించారు. పురుగు ఉధృతంగా ఉంటే ఈమామేక్టిన్ బెన్జోయెట్ ఎకరాకు 80 గ్రాములు సాయంత్రం వేళల్లో మొక్క ఉడిలో ఆకులు బాగా తడిచేలా పిచికారీ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పాల్గొన్నారు

# గజపతినగరంలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

గజపతినగరం, జనవరి 18 ప్రభాతవార్త



గజపతినగరంలో గురువారం టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు జరిగాయి.స్థానిక జాతీయ రహదారిపై ఉన్న ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు బండారు బాలాజీ, పివివి గోపాలరాజు తదితరులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ చలవతోనే ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. ఎన్‌టిఆర్ ను తెలుగు ప్రజలు మరిచిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజీ , గోపాలరాజులతో పాటు టిడిపి మండల కమిటి అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు,మోహన్బతదితరులు పాల్గొన్నారు

# టిడిపి నేత కరణం వర్గీయుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం



గజపతినగరం,జనవరి 18 ప్రభాతవార్త

టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలు గజపతినగరంలో గురువారం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ వర్గీయులు నిర్వహించారు. గజపతినగరంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లెంక సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు మీసాల అప్పలనాయుడు, కృష్ణ, మాజీ సర్పంచ్ రామునాయుడు,జామి మండల నాయకుడు పెదబాబు, మాజీ సర్పంచ్ లెంక చిన్నంనాయుడు పాల్గొన్నారు.పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా గుడివాడలో ఉండడంతో అక్కడ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బెదిరింపులకు బెదిరేదిలేదు

## అంగన్‌వాడీల సంఘం నాయకురాలు లక్ష్మి

గజపతినగరం,జనవరి 18 ప్రభాతవార్త



అంగన్‌వాడీలపై ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు భయపడేది లేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి తేల్చిచెప్పారు. ఎస్మా ప్రయోగించడం దారుణమని అన్నారు. ఇందుకు సంబంధించి ఐసిడిఎస్ అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీలు గురువారం శిబిరం నుంచి మెంటాడ రోడ్డులోని అంగన్‌వాడీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వివరణ పత్రాలను ఐసిడిఎస్ పిఓకు అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ బెదిరింపులకు లొంగేదిలేదని అన్నారు. ఐకమత్య పోరాటాలతోనే డిమాండ్ల సాధన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంనాయకురాళ్లు సుభాషిణి, సెక్టార్ నాయకురాళ్లునారాయణమ్మ, రాములమ్మ, వాణి,పోర్ల పద్మ, ఆర్.దమయంతి,సుజాత, జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పించిన పడాల అరుణ

గజపతినగరం,జనవరి 18 ప్రభాతవార్త



స్వర్గీయ ఎన్‌టిఆర్ మహనీయుడు అని జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సభ్యురాలు, మాజీమంత్రి పడాల అరుణ అన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె గురువారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంక్షేమ పథకాల సారధి ఎన్‌టిఆర్ అనిఅన్నారు. ఎన్‌టిఆర్ అమరుడైనప్పటికి తెలుగు వారి గుండెల్లో నిత్యం నిలిచిఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మునకాల జగన్నాథరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బొబ్బిలిలో ఎన్‌టిఆర్ వర్ధంతి



బొబ్బిలి, జనవరి 18 ప్రభాతవార్త

పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్దంతి కార్యక్రమంలో ఎన్‌టిఆర్ సర్కిల్ నందు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు ఆద్వర్యంలో 28వ వర్దంతి కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు మాట్లాడుతూ దివంగతనేత ప్రపంచ ప్రఖ్యాత నటసార్వభౌముడు ఎన్‌టిర్ ఆషయసాధశనకు మావంతు కృషి చేస్తామని, మళ్లీ తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం వచ్చేవిధంగా మేమంతా నడుము భిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు,అల్లాడ బాస్కరరావు,రౌతురామమూర్తినాయడు, ఫ్లోర్ లీడర్ గెంబలిశ్రీనివాసరావు, రాంబర్కి శరత్ కుమార్, పువ్వలశ్రీనివాసరావు తదిర కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



బలిజిపేట, జనవరి 18 ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా టీడీపీ పార్టీ మంల అధ్యక్షుడు పెంకి వేణునాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వారితో పాటు సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జిలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. జై ఎన్టీఆర్ అమర్ రహే అనే నినాదాలు చేశారు.

# తప్పుడు ఆరోపణలు కాదు సమస్యలు పరిష్కరించండి



శృంగవరపుకోట, జనవరి 18 ప్రభాతవార్త

అంగన్వాడీలపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఎస్.కోట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెలో పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని గత 38 రోజులుగా అంగన్వాడీలు న్యాయ బద్దంగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం చర్చలు రూపంలో కాలయాపన చేస్తుందే తప్పా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. అంతేకాకుండా సమ్మెకు నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం లేనిపోని జీవోలు విడుదల చేస్తుందని ఇది పద్ధతి కాదన్నారు. సిఐటియు యూనియన్ జల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీలపై రాజకీయ వేదింపులు అరికట్టాలని జగన్ ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. అంగన్వాడీలపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2 ను వెనుక్కి తీసుకోవాలని సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, యూనియన్ అనుబంద సంఘం అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు డి.శ్యామల కె.వి. లక్ష్మి, మాణిక్యం, సుశీల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు పరిశోధనా పత్రాలు తప్పనిసరి!



నెల్లిమర్ల, జనవరి 18 ప్రభాతవార్త

ప్రతి అధ్యపకుడు తప్పనిసరిగా పరిశోధన పత్రాలు సమర్పించాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి అన్నారు. పరిశోధన, పరిశోధనా పత్రాల తయారీ అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యశాలను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఉత్తమ నైపుణ్య విద్యలో సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నాక్ ర్యాంకింగ్‌కు పరిశోధనా పత్రాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్‌బాబు, ఐకూ ్యఎసిడిఎస్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డీన్లు ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ అచార్యులు, డాక్టర్ సన్నీడియోల్, ప్రొఫెసర్ మురళి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

గరివిడి, జనవరి 18 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గంలో స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చీపురుపల్లిలో మండల టీడీపీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, గరివిడిలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యఓఉడు సారిపాక సురేష్‌ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. చీపురుపల్లి ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కామునాయుడు తదితరులు నివాళులర్పించారు. గరివిడి ఎన్టీఆర్ బృందావనం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి బలరాం, సారిపాక సురేష్, యజ్జిపురపు సత్యం, సత్తిరాజు, తూట శ్రీను, శీరపు శ్రీను తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే గుర్ల, మెరకముడిదాం మండలాల్లోను ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు వేడుకగా జరపుకొన్నారు. పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం తీర్థం పుచ్చుకున్న గద్దె

గరివిడి, జనవరి 18 ప్రభాతవార్త



చీపురుపల్లి మాజీ శాసనసభ్యుడు గద్దె బాబూరావు గురువారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ఎపి టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో బాబూరావు దేశం తీర్థం పుచ్చుకున్నారు. గద్దే గత మూడేళ్ళుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా కొనసాగి ఇటీవల భారతీయ జనతాపార్టీకి గుడ్‌బై చెప్పారు. గద్దె టీడీపీ నుంచి చీపురుపల్లి ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎన్నికయ్యారు. ఇంత కాలం బిజెపిలో కొనసాగిన బాబూరావు మళ్ళీ టీడీపీలో చేరి సొంత పార్టీలోకి వెళ్ళారు.

# ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు వడ్డీరాయితీ

పార్వతీపురం, జనవరి 18 ప్రభాతవార్త



జిల్లాలో పేదలందరికీ ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు రూ.89.55 కోట్లు వడ్డీ రాయితీ జమ అయిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ఇళ్ల లబ్దిదారులు గురువారం రాయితీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో జగనన్న ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం సుమారు రూ.89.55 కోట్లు వడ్డీరాయితీని మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతీ పథకం పేద వారికి ఖచ్చితంగా అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జిల్లాలో జగనన్న ఇంటి స్థలం పొంది, ఇళ్లు కట్టని వారు వెంటనే ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలన్నారు. జిల్లాలో సుమారు 25,419 మందికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది వారిలో సొంతంగా ఇళ్లు కట్టుకున్న 7660 మంది లబ్దిదారులకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు రాయితీ విడుదల జరిగిందన్నారు. అనంతరం లబ్దిదారులకు వడ్డీ రాయితీ చెక్‌ను కలెక్టర్ అందజేశారు. గృహ నిర్మాణ పథకం సంచాలకులు రమేష్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్థంతి సభ

మక్కువ, జనవరి 18 ప్రభాతవార్త



మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం మక్కువ మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు వర్ధంతి సభను నిర్వహించారు. మక్కువ ప్రధాన కేంద్రంలో గల రామా నరిర్సంగ్ హోం వద్ద మక్కువ మండలంలో గల 21 పంచాయతీల నాయకుల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామారావుకి మండల తెలుగుదేశం పార్టీ తరపున, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం నర్సింగ్‌హోంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రానున్న రోజులలో నందమూరి తారకరామారవు కలలు గన్న నవ సమాజ స్థాపన, పేదరిక నిర్మూలనకు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలుగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు, చింతల తవిటినాయుడు, బొంగు వాసుదేవరావు, పి.మల్లేశ్వరరావు, జి భూషణరావు, బూడిశెట్టి గౌరీశంకరరావు, మిండి సింహచలం, మిండి శ్రీనివాసరావు, మత ఆస గోదావరి, రౌతు రామారావు, వెన్నల జగన్నాథం, అల్లు నారాయణరావు, కొల్లి బలరాం, నలపు పోలినాయుడు, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించి జిల్లా విద్యాశాఖాధికారి

పాచిపెంట, జనవరి 18 ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల నేపథ్యంలో పాచిపెంట మండలంలో బొర్ర మామిడి పాఠశాల (పోలింగ్‌స్టేషన్) మౌళిక సదుపాయాలను జిల్లా విద్యావాఖాధికారి ఎస్.ప్రమ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల విద్యాశాఖాధికారి-2తో మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఏ ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయించాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆయన ప్రత్యేకంగా ఎన్నికలు నోటిఫికేషన్ రాకపోయినప్పటికీ పార్వతీపురం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

# జిల్లాలో మలేరియా అధికారి పర్యటన

పార్వతీపురం, జనవరి 18 ప్రభాతవార్త



జిల్లాలో గురువారం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఎం.శాంతిప్రభ ఆకస్మిక పర్యటన చేశారు. ఆమెతో పాటు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు తన సిబ్బందితో కలిసి గుమ్మిడిగూడ, చింతలపాడు గ్రామాలు దుడ్డుఖల్లు పిహెచ్‌సి, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గ్రామాల్లో దోమల వ్యాప్తి ప్రదేశాలను గుర్తించి సచివాలయ సెక్రటరీల ద్వారా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. దోమ తెరల వినియోగంపై ఆరా తీశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పరిశీలించారు. గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాంను తనిఖీ చేశారు. జ్వర నిర్ధారణ పరీక్షలు గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని మలేరియా, డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టి, డ్రైడే కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని వైద్యాధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పిహెచ్‌సి, సిహెచ్‌సిల్లో ఒపి నిర్వహణ, ల్యాబ్ పరీక్షల రికార్లుఉ తనిఖీ చేసి జ్వరాలు ఏ మేరకు నమోదు అవుతున్నాయని పరిశీలించారు. జ్వరాలు గుర్తించి సత్వరమే చికిత్స అందించాలన్నారు. సంబందిత క్షేత్ర స్థాయి సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్, వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర తనూజ, సబ్ యూనిట్ అధికారి నారాయణరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

కురుపాం, జనవరి 18 ప్రభాతవార్త



మండలంలోని గురువారం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఎం.శాంతి ప్రభ ఆకస్మిక పర్యటన చేశారు. ఆమెతో పాటు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహనరావు తన సిబ్బందితో కలిసి కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో దోమల వ్యాప్తి ప్రదేశాలను గుర్తించి సచివాలయ సెక్రటరీ ద్వారా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అక్కడ ప్రజలతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. దోమతరల వినియోగంపై ఆరా తీశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలని, మలేరియా, డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టి డ్రైడే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు.సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర బి.శోభారాణి,ఎఎంఒ సూర్యనారాయణ, వైద్యాధికారి తనూజ, సబ్‌యూనిట్ అధికారి నారాయణరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి రోజు ఎస్ఎస్ఆర్‌పేటలో టీడీపీలో చేరికలు



గుర్ల, జనవరి 18 ప్రభాతవార్త

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సోలిపిసోమరాజుపేట గ్రామంలో పలువురు వైఎస్సార్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో 20 కుటుంబాలు చేరాయి. గురువారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి మండల నేతలు పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసమే దృష్టి సారించారన్నారు. ఆయన ఆశయ సాధనలో మన రాష్ట్ర సంక్షేమం కోసం పని ఏసిన నాయకుడు చంద్రబాబునాయుడని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు గెలుపుపై కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. వైఎస్సార్‌పాలనపై ప్రజలు విసిగి వేశారిపోయారని అందుకే ఈ గ్రామంలో 20 కుటుంబాలు పార్టీలో చేరారన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నిరుపేదలకు సుమారు వంద మందికి బట్టలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అర్గనైజింగ్ సెక్రటరీ టి.కిరన్‌కుమార్‌రాజు, ఆ పార్టీ అద్యక్షుడు చనమల మహేశ్వరరావు, గొర్లె రామునాయుడు, పిల్లా అప్పలనాయుడు, నియోజవకర్గ ఐటీడిపి అధ్యక్షుడు నాగుపల్లి నారాయణరావు, కమ్మిండి శ్రీరాములు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విజయనగరం, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు కోట జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూసపాటి అశోక్‌గజపతిరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన నాయకులు తరువాత కాళ్లనాయుడు మంది జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూసపాటి అశోక్‌గజపతిరాఉ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'సలార్' సక్సెస్ సెలబ్రేషన్స్..

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ లేటెస్ట్ భారీ పాన్ఇండియా మూవీ సలార్ పార్ట్1 సీస్‌ఫైర్..ఇటీవల ప్రేక్షకులముందుకు వచ్చింది.. మంచి సక్సెస్ అందుకుంది.. ప్రశాంత్‌నీల్ గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కిం చారు.. ఈచిత్రంలో శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటించింది.. కీలకపాత్ర ల్లో పృధ్వీరాజ్, సుకుమా రన్, జగపతిబాబు, శ్రియా రెడ్డి, బాబీసింహా నటించా రు.. ఈమూవీ సక్సెస్‌ను తాజాగా బెంగళూరులో టీం గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది.. ఈసందర్భంగా హీరో ప్రభాస్,దర్శకుడు ప్రశాంత్‌నీల్, నిర్మాత విజయ్ కిరగంధూర్ కలిసి ఉన్న ఫొటో వైరల్ అవుతోంది.. హోంబలే సంస్థ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈమూవీ సెకండ్ పార్ట్ సలార్ శౌర్యంగ పర్వం. వచ్చేఏడాది సెట్స్ మీదకు వెళ్లనుందని తెలుస్తోంది.




## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ హీరోయిన్‌గా యంగ్ హీరోయిన్ శ్రీలీల ముఖ్యపాత్రలో నటించిన చిత్రం భగవంత్ కేసరి.. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. గత ఏడాది దసరా కానుకగా విడుదలైన ఈచిత్రం బాలయ్య కెరీర్‌లో మరో మాస్ హిట్‌గా నిలిచింది.. ఆయన కెరీర్‌లో హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. ఈచిత్రం బిగ్‌స్క్రీన్ తర్వాత ఓటిటిలో కూడ వచ్చింది.. అదిరే స్పందన అందుకుంది... ఇపుడు స్మాల్ స్క్రీన్‌పై వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా రాబోతోంది.. ఈసినిమా శాటిలైట్ హక్కు లను జీతెలుగు సొంతం చేసుకుంది... ఈచిత్రం జనవరి 28న సాయంత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా సా.5.30 గంటలకు ప్రసారంకానుంది..

## 'నా సామిరంగ' వసూళ్లు

అక్కినేని నాగార్జున హీరోగా యంగ్ హీరోయిన్ ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నా సామిరంగ.. దర్శకుడు విజయ్ బిన్నీ తెరకెక్కిం చారు.. ఈచిత్రం రిలీజ్ రోజు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోది.. అక్కడి నుంచి మంచి



సాలిడ్ వసూళ్లు అందుకోవటం స్టార్ట్‌చేసింది.. నాలుగోరోజు వసూళ్లు రాబట్టుకుంది. మొత్తం 4వ రోరజు షేర్ రూ.3.17 కోట్లు అందుకుంది.. అలాగే మొత్తం 4 రోజుల షేర్ రూ.15.63 కోట్లుగా ఉంది... ఈచిత్రం ఒక్క తెలుగు రాష్ట్రాలనుంచి రాబట్టుకుంది.. ఇక వరల్డ్‌వైడ్‌గా రూ.30.3 కోట్ల గ్రాస్‌ను నా సామిరంగ అందుకుని అదిరే రన్‌తో వరల్డ్‌వైడ్‌గా దూసుకెళ్తోది.

## 'గేమ్ ఛేంజర్' లేటెస్ట్ బజ్



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్.. శంకర్ దర్శకత్వంలో ఈచిత్రం తెర కెక్కుతోంది.. ఈమూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు.. శ్రీకాంత్, అంజలి, ఎస్‌జె సూర్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. గేమ్ ఛేంజర్ మూవీని అక్టోబర్ 2న గాంధీ జయంతి లేదా అక్టోబర్ 12న దసరా సందర్భంగా రిలీజ్ చేసేలా ప్లాన్‌చేస్తున్నారి తెలిసింది. మార్చికల్లా ఈ మూవీ షూటింగ్ పూర్తకానుందని తెలి సింది.. పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. అన్నివర్గాలను ఆకట్టు కునేలా దర్శకుడు శంకర్ అద్భుతంగా గ్రాండియర్ స్టైలో చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తోంది..

## కియారా అద్వానీ.హబ్బీ సిద్ధ్ బర్త్‌డే వేడుక

అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.హబ్బీ సిద్ధ్ బర్త్‌డే వేడుక ఘనంగా జరిగింది. సిద్ధార్థ్ మల్హోత్రా తాజాగా తన 39వ పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు.. కియారా అద్వానీ పెళ్లిచేసుకున్న తర్వాత తన మొదటి పుట్టినరోజును జరుపుకున్నారు. ఆయన తన పుట్టినరోజును ముంబైలోని తన ఇంటిలో ఘనంగా చేసుకున్నారు. కియారా ఇపుడు అర్ధరాత్రి తన కేక్ కటింగ్ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్‌చేసి సోషల్‌మీడియాలో సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు



తెలియజేసింది. ఇన్‌స్టాలో కియారా హ్యాపీ బర్త్‌డే లవ్.. అని రాసి ఉన్న వీడియో మాంటేజ్‌ను షేర్‌చేసింది. ఇది సిద్ధార్థ్ -కియారా తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా కౌగిలింతలు, ఘాడమైన ముద్దుకు సంబంధించినఫొటోలు షేర్‌చేయగా అవి అంతర్జాలంలో సునామీ సృష్టించాయి.. సిద్ధ్ రంగురంగుల టీషర్ట్‌లో కన్పించగా, కియారా బ్లాక్ కలర్ దుస్తుల్లో కన్పించింది.. ఈ వేదికపై సిద్ధార్త్ తన బర్త్‌డే కేక్‌ను కత్తించారు.. ఒక ఫిల్మ్‌రీల్ కూడ కేక్ చుట్టూ చుట్టి, దానిపై సిద్ధార్త్ ఫొటోలో పోస్టర్లు ముద్రించి ఉన్నాయి. ఈ ఫొటోల్లో కరణ్ జోహార్, శకున్ బాత్రా, కాస్టింగ్ డైరెక్టర్ షానూ శర్మ, కాజల్ ఆనంద్ తదితర స్నేహితులు కూడ హాజరయ్యారు.. సిద్ధార్త్, కియా ముంబై ఇంటికి సంబంధించిన ఫొటోలు కూడ చూడవచ్చు... ఇల్లు తెలుపు, లేత గోధుమరంగు, గోధుమ రంగుల్లో అలంకరించి ఉంది.. షేర్షా చిత్రం సెట్స్‌లో ప్రేమలో పడిన తర్వాత సిద్ధార్థ్-కియారా గత ఏడాది ఫిబ్రవరిలో జైసల్మేర్‌లోని సూర్యగఢ్ ప్యాలెస్‌లో రాయల్ హిందూ స్టయిల్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. కెరీర్ పరంగాచూస్తే సిద్ధార్థ్ త్వరలో స్ట్రీమింగ్ కానున్న వెబ్‌సిరీస్ ఇండియన్ పోలీస్ ఫోర్స్‌తో తన డిజిటల్ రంగం ప్రవేశం చేయనున్నారు. రోహిత్‌శెట్టి తెరకెక్కించిన ఈ సిరీస్‌లో వివేక్ ఒబెరాయ్, శిల్పాశెట్టి కీలకపాత్రల్లో నటించారు.. ఓటిటి ప్లాట్‌షామ్ అమెజాన్ ప్రైమ్‌వీడియోలో ఇది ప్రసారం అవుతుంది.. కరణ్ జోహార్ ప్రొడక్షన్‌లో యోధాలోను సిద్ధ్ నటిస్తున్నారు.




## 'కుర్చీ మడతపెట్టి' సాంగ్.. 50 మిలియన్ వ్యూస్

సూపర్‌స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరుకారం.. ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్స్‌తో కొనసాగుతోంది.. ఈమూవీలో శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లు గా నటిం చారు.. త్రివిక్రమ్ దర్శక త్వంలో తెరకెక్కింది.. హారిక, ,హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్‌గా నిర్మించిది.. తాజాగా ఈసాంగ్ యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్ అందు కుని మరింతగా దూసుకెళ్తోంది... థమన్ నుంచి మాస్ బీట్ అందించిన ఈసాంగ్‌ను సాహితి చాగంటి, శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు.



## దేశంలో ఎవ్వరికీ దక్కని గౌరవం 'నందమూరి' సొంతం

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఫిలింనగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన రూపా, ఎమ్మెల్యే మాగంటి గోపీనాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి.ప్రసన్న



కుమార్, ఎఫ్ఎన్‌సిసి సెక్రటరీ మోహన్ ముళ్లపూడి, మాజీ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నందమూరి మోహనకృష్ణ మాట్లా డుతూ, మరణం లేని తెలుగుజాతి గౌరవం మా నాన్నగారు నందమూరి తారక రామారావుగారు భౌతికంగా మా నుంచి దూరమై 28 ఏళ్ల గడిచినా మనసా , ఆలోచనల్లోనూ, వాచా మా మాటల్లోనూ , కర్మణా మా చేతల్లోనూమాతోనే ఉండి మమ్మల్నిముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ అనేమూడు అక్షరాలుసంచలనం అన్నారు.

## ఎన్టీఆర్ 'మనదేశం' 75 సంవత్సరాల వేడుకలు

నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి పురస్కరించుకుని 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల విజయోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యం లో మనదేశం.. చిత్ర నిర్మాత శ్రీమతి కృష్ణవేణి, ఆ చిత్ర దర్శకు డు ఎల్‌వి ప్రసాద్ కుమారుడు రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాధ్‌ను ఈసందర్భంగా సత్కరించారు.. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్ధన్ మాట్లా డుతూ, ఇవాళ్ల మనదేశం సినిమా 75 సంవత్సరాల వేడుకలు, ఎన్టీఆర్ వర్ధంతికార్యక్రమం రోజున జరుపుకుంటున్నా మన్నారు.. ఎందరో నాయకులు వస్తారు, వెళ్తారు.కానీ ప్రజలకు సేవ చేసిన వారే చిరకాలం గుర్తుంటారని అన్నారు. అలాంటి గొప్ప నాయ కుడు ఎన్టీఆర్ అని అన్నారు. నిర్మాత ఆదిశేషగిరిరావు మాట్లాడు తూ, తెలుగు సినిమా రంగంపై ఎన్టీఆర్ వేసిన ముద్ర చెరగనిది అని అన్నారు. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్ గా, దర్శకుడిగా తెలుగు సినిమా అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ రాజకీయనాయకుడిగా ప్రజాసేవ చేశారన్నారు. కార్య క్రమంలో నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ, ఎన్టీఆర్ మనమధ్య లేకున్నా, ఆయన ఆశీస్సులు ఎపుడూ మనతోనే ఉంటాయన్నారు.




శ్రీమతి కృష్ణవేణి, ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ విశ్వనాధ్, నిర్మాతల మండలి తుమ్మల ప్రసన్నకుమార్, సీనియర్ జర్నలిస్టు, కమిటీ సభ్యుడు భగీరధ దొప్పలపూడి రామమోహనరావు, ఆట్లూరి నారాయణరావు, విక్రమ్ పూల, మండవ సతీష్, శ్రీమతి సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నా జీవితంలో అతిపెద్ద పొరపాటు అదే!

సమంత రూత్‌ప్రభు... సినిమాల్లోఎంత బిజీగా ఉన్నప్పటికీ యాడ్స్, షూట్‌లో పాల్గొనటంతో పాటు సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేయటం , స్టేజ్ షోల్లో కన్పించటం చేస్తూనే ఉంది.. ఇది ఈమె షేర్ చేసే ఫొటోలు, కొటేషన్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ అమ్మడి ఫొటోలు, వీడియోలు ఎంతగా పాపులారిటీని సొంతం చేసుకు న్నాయో అనేవిధంగా ఈమె వ్యాఖ్యలు కూడ అందరికీ ఆసిక్తిని రేకెత్తిస్తున్నట్టు ఉంటాయి. తాజాగా ఆమె షేర్ చేసే ఫొటోలు, కొటేషన్స్ అందరి దృష్టిని ఎంతగా పాపులారిటీని సొంతం చేసు కున్నాయో అదేవిధంగా ఈమె వ్యాఖ్యలు కూడ అందరిలో ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటాయి.. తాజాగా ఫ్యాన్స్‌తో చిట్‌చాట్ చేసిన సమంత ఆ సమయంలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.. మీ జీవితంలో చేసిన అతిపెద్ద పొరపాటు ఏంటనే ప్రశ్నకు సమాధానం సమంత స్పందించారు.. దీనికి ఆమె ఆసక్తికరమైన సమాధానం చెప్పింది.. 'నేను నా ఇష్టాలను అయిష్టాలను తెలుసుకోవటంలో ఫెయిల్ అయ్యాను.ఆ సమయంలో సరైన నిర్ణయం తీసుకోక పోవటం అతి పెద్దపొరపాటుగా నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. నాతో ఉన్న వారితో , నాజీవిత భాగస్వామి వల్ల ఎక్కువగా ప్రభావితం అయ్యి నా ఇష్టాలను, నా అయిష్టాలను గుర్తించలేకపోయాను అన్నట్టుగా సమంత పేర్కొన్నారు. ఒకానొక సమయంలో తాను చాలా పెద్ద తపుప చేశానని, ఆ తప్పు మళ్లీ చేయకూడదని భావిస్తున్నానని పేర్కొంది.. వ్యక్తిగత జీవితంలో ఇష్టాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా వెళ్లకపోవటం అనేది జీవితంలో అతిపెద్ద తప్పుడు నిర్ణయం అవుతుందని, అదే అతిపెద్ద పొరపాటు అవుతుంది అన్నట్టుగా సమంత చేసిన వ్యాఖ్యల అర్థం అన్నట్టుగా నెటిజన్స్ డీకోడ్ చేస్తున్నారు..

## రికార్డు స్థాయిలో..ఓటిటి హక్కులు!

గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం దేవర... కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోంది.. రెండు భాగాలుగా ఈచిత్రాన్ని ప్లాన్‌చేస్తున్నారు.. ఈచిత్రం ఓటిటి హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే..




రీసెంట్‌గానే మేకర్స్ అధికారికంగా అనౌన్స్‌చేసిన సంగతి తెలిసిందే. ఇపుడు ఓ షాకింగ్ ఫిగర్ ఈ సినిమా విషయంలో వైరల్ అవుతోంది.. ఈసినిమా ఓటిటి హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.1.55 కోట్లు చెల్లించి సొంతంచేసుకున్నట్టు ఓ టాక్ వైరల్‌గా మారింది.. ఈ మాసివ్ ప్రాజెక్టు పాన్ఇండియా భాషల్లో ఓటిటి డీల్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈసినిమాను నిర్మిస్తు న్నాయి.

## రణ్వీర్‌సింగ్‌చే 'ది గోట్ లైఫ్' సెకండ్ పోస్టర్

మలయాళ స్టార్‌హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా ది గోట్ లైఫ్... (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్‌యాక్టర్స్ తాలిబ్ ల్ బలూపి, రిక్ అబే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మాలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజి యస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మిం చింది.. ఏప్రిల్ 10న ది గోల్ లైఫ్ సినిమా పాన్ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. సెకండ్ పోస్టర్‌ను బాలీవుడ్ హీరో రణ్వీర్ సింగ్ సోషల్‌మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఇది తప్పకుండా చూడాల్సి న సినిమా.. అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సందర్భంగా క్యాప్షన్ పెట్టారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ చాలా ఎమోషనల్‌గా ఉంది.. 90వ దశకంలోజీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ది గోట్ లైఫ్ (ఆడుజీవితం)లో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం..



# ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం

కంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆయన స్టాట్యూకి దండలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి డా.హరిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీకి తెలియచెప్పిన మొట్టమొదటి నాయకుడు తారక రామారావుని ఆయన ఆశయాలు ఆకాంక్ష నెరవేర్చుట కొరకు తెలుగు ప్రజలు ఎప్పుడు సన్నద్ధమై ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య మాదిన రామారావు జగదీష్ పట్నాయక్ టివి రమణ మరి పాటు పూర్ణ అప్పారావు సనపల సనపాల కామేషా పాల్గొన్నారు.

# బెంతో ఒరియాల బైక్ ర్యాలీ

కంచిలి, జనవరి 18, ప్రభాతవార్త



బెంతో ఒరియాలకు గడచిన ఇరవై సం.లుగా జరుగుతున్న అన్యాయానికి నిరసనగా బెంతో ఒరియాలు కవిటి హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద బైక్ ర్యాలీ ప్రారంభం చేసి కవిటి, కంచిలి, ఇచ్చాపురం తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుల ధృవీకరణ పత్రాలు రెవెన్యూ శాఖ వారు బెంతో ఒరియాలకు జారిచేయని కారణంగా విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ఉన్నత రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వారు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల కౌన్సిలింగ్‌లలో అనర్హులుగా మిగిలిపోయారు. కులధృవీకరణ లేని కారణంగా బెంతో ఒరియా విద్యార్థులకి ప్రభుత్వం అందించే ఫీజ్ రియంబర్స్‌మెంట్ జగనన్న విద్యా దీవెన మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతీ సారి కమిటీలు వేసి నివేదికలు బహిర్గతం చేయకుండా కాలయాపన చేసి మోసం చేస్తున్నారు అని వాపోయారు. కవిటి, కంచిలి, ఇచ్చాపురం మండలాల్లో నిజమైన బెంతో ఒరియా లు నివసిస్తున్నారు అని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ సహాయక కార్యదర్శి వారు జారీ చేసిన నివేదికలను కూడా తహశీల్దార్‌కి చూపించి అందించారు. ఈ ప్రాంతలో బెంతో ఒరియాలు ఉన్నారు. అని ఎన్ని నివేదికలు రెవెన్యూ శాఖ వారికి చూపించిన సరే తమ కులం మీద ప్రభుత్వంకి తప్పుడు నివేదికలు స్థానిక రెవెన్యూ శాఖ వారు పంపిస్తున్నానని ఇకనైనా దయచేసి ఈ కవిటి, కంచిలి, ఇచ్చాపురం మండలాల్లో నిజమైన బెంతో ఒరియాలు నివసిస్తున్నారని మేము అందజేసే నివేదికలను ప్రభుత్వ ఉన్నతాధి కారులకు పంపించి మాకు కులధృవీకరణ, నివాస ధృవీకరణ పత్రాలు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ఐకు ప్రాధేయ పడ్డారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చొని రెవెన్యూ డిపార్ట్మెంట్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే మేము చేసే ఈ శాంతి యుత పోరాటంను ఉధృతం చేస్తాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బెంతో ఒరియా సంఘం కార్యదర్శి శివ బిసాయి, ఉపాధ్యక్షులు మోహన్ సాహు, డా.జగబంధు దొళాయి, బృందావన్ సాహు, గొంగాధర్ సాహు, మనోహర్, మోహన్ మజ్జి, ఖేత్రో దొళాయి, రజనీ కుమార్ దొళాయి తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ఎంజీఆర్

## సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

పాతపట్నం, జనవరి 18, ప్రభాతవార్త



నియోజకవర్గం కేంద్రంలో ఎంజీఆర్ క్యాంప్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహనీయుడిని స్మరించుకున్న అనంతరం ఎంజీఆర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్ అని అలాగే సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీగల నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు కార్యక్రమంలో 5 మండలాల తెలుగుదేశం పార్టీ, జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,ఎంజీఆర్ యువసేన సభ్యులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సుబ్రహ్మణ్య ఆవరణ అర్చన పూజలు

కోటబొమ్మాలి, జనవరి 18, ప్రభాతవార్త



కోటబొమ్మాలి మండలం పెద్ద బమ్మిడి గ్రామపంచాయితీ నిమ్మాడ జంక్షన్‌లో గల శ్రీ దుర్గా భవాని సన్నిధానంలో సన్నిధాన వ్యవస్థాపకులు శ్రీవిద్యోపాసకులు రామాయణం సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఋత్విక్కులు రామాయణం అనంతశర్మ, రామాయణం బలరామ శర్మ, ప్రసాద్ శర్మ, తదితరులు శ్రీ సుబ్రహ్మణ్య ఆభరణార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా రామాయణం సూర్య నారాయణ శర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం శ్రీ దుర్గాభవాని సన్నిధానంలో శ్రీ సుబ్రహ్మణ్య ఆవరనార్చన కార్యక్రమం గురువారం నుండి ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమం ఆదివారం మహా పూర్ణాహుతితో ముగించడం జరుగుతుంది తెలిపారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ మండపం ఆవాహన పూజలతో గురువారం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే గురువారం ఉదయం రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు అనంత శర్మ బలరామ శర్మ ప్రసాద్ శర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెమ్మలంటూ సంక్రాంతి లేకుండా చేశారు

కోటబొమ్మాళి, జనవరి 18, ప్రభాతవార్త



రాష్ట్రంలోని మహిళలంతా మా అక్క చెల్లెమ్మలంటూ ఓట్లుకోసం ప్రేమ ఒలగపోసి జీతాలు పెంచమన్న అంగన్వాడీలను పండగ పూట కూడా రోడ్లమీద కూర్చోబెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అంగన్వాడీలన్నారు. గురువారం స్థానిక ఐడీసీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ చేపడుతున్న సమ్మె 38వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము సమమ్మె మొదటు పెట్టి 38 రోజులవుతున్న చర్చలు పేరుతో తూతూ మంత్రంగా చర్చలు జరిపి మేము జీతాలు పెంచలేమంటూ మాయమాటలు చెబుతూ ఈ ప్రభుత్వంలో మేము ఉద్యోగం చేసూకత కుటుంబము, పిల్లలతో పండగ జరుపుకోలేని రోజులు గడపాల్సి వస్తుందని ఇలాంటి ముఖ్యమంత్రిని ఈ 76 సంవత్సరాలు స్వాతంత్ర వచ్చిన తరువాత ఉన్నదూ చూడలేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ నాయకురాలు దుంపల సుదర్శన తదితరులు పాల్గొన్నారు. ఇటీవల కలెక్టర్ అంగన్వాడీలకు పంపిన సోకాజ్ నోటీసులకు స్థానిక ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతికి అంగన్వాడీలు వివరణ పత్రాలు అందజేశారు. అంతకు ముందు అంగన్వాడీ దీక్ష శిభిరానికి సిఐటియు జిల్లా నాయకులు దుప్పల గోవిందరావు సంఘీభావం తెలిపారు.

# కొత్తమ్మతల్లి సన్నిధిలో అన్నదానం

కోటబొమ్మాళి, జనవరి 18, ప్రభాతవార్త



స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి దేవస్థానంలో గురువారం దాతల సహాయంతో సుమారు 500 భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి తరువాత గురువారం కావటంతో కొత్తమ్మతల్లిని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ అలయ కార్యనిర్వాహణాధి కారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ఉచిత ప్రసాధం పంపిణీ చేశారు. భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఈ వారం అమ్మతల్లిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, మంచినీరు, ఉచిత ప్రసాదం అందజేశామని ఆయన తెలిపారు.

# బెంతోరియాలకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలి

ఇచ్చాపురం, జనవరి 18, ప్రభాతవార్త



నియోజకవర్గంలో గల బెంతొరియా లకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆ సామాజిక వర్గం నాయకులు డిమాండ్ చేశారు. కవిటి నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తహశీల్దార్ గురు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. టౌన్ ఎస్ఐ గోవిందరావు బందోబస్తు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రజిని కుమార్ దోలాయి, శివ బిసాయి, మోహన్ సాహూ సుమన్ బిశాయి తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషునికి ఘన నివాళి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోవిందరాజులు

కోటబొమ్మాళి, జనవరి 18, ప్రభాతవార్త



పేదల పెన్నిధి, తెలుగుదేశంపార్టీ వ్యవ స్థాపకుడు, దివగంత ముఖ్య మంత్రి, ప్రముఖ సినీనటుడు నంద మూరి తారక రామారావు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని, తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటి చెప్పిన మహనీయుడని, ఆయన ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా స్థానిక పాతబస్ స్టాండ్ అవరణంలో నిర్మించిన పార్కులో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి, మండల పరిషత్ అవరణలో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి, టిడిపి కార్యాలయ అవరణలో ఉన్న ఎన్‌టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహానికి మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆద్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కీర్తికి 9 నెలల్లో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్‌టీఆర్ యని, ముఖ్యమంత్రిగా నిరుపేదల అభ్యున్నతికి ఆయన యనలేని కృషి చేశారని తెలిపారు. ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ టెక్కలి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు పూజారి శ్కైలజ, మాజీ ఏఎంసీ చ్కెర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు లక్ష్మణరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కల్లి లక్ష్మణరెడ్డి, పట్ట సింహాచలం, జెడ్‌పీటీసీ ప్రతినిధి నంబాళ్ళ శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర జలవలనరుల సంఘ డ్కెరెక్టర్ కర్రి అప్పారావు, లాడి శ్రీనివాస్, పార్టీ నాయుకులు నాళ్ళ ఆదినారాయణ (చిన్ని), టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసీ అద్యక్షులు జి. నర్సింగరావు,బాడాన రమణమ్మ, వాన లక్ష్మి, దేవాది సింహాద్రమ్మ, సాసుమంతు ఆనందరావు, హనుమంతు అప్పలరాజు, సీనియర్ కార్యకర్తలు గంగు సుందర్శన్, చింతల సింహాచలం, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : సిఐ కొత్తూరు

కొత్తూరు, జనవరి 18,ప్రభాతవార్త



ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే ఎవరికైనా చర్యలు తప్పవని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్ వేణుగోపాల్ ఎంఎ అహ్మద్‌లు సంయుక్తంగా అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తూరుకు చెందిన పారాపురం గ్రామశివారున ప్రధాన రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమంలో కొత్తూరు సిఐ ఆర్ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్ ధరించడం ట్రిపుల్ రైడింగ్ సీట్ బెల్ట్ లైసెన్స్ ఇన్సూరెన్సు తదితర పత్రాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా యువత అతివేగంగా వాహనాలు నడపరాదని ఆయన పలు సూచనలు అందించారు. అలా కాకుండా తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న సంగతిని మరువరాదని ఆయన పలు సూచనలు అందించారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ కేసుల్లో ఇరుక్కొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సిఐ ఆర్ వేణుగోపాల్ వెంట ఎస్సై ఎంఎ అహ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో గ్రామపంచాయితీలు

మెలియాపుట్టి, జనవరి 18, ప్రభాతవార్త



గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో నడాలంటే శాస్త్ర స్థాయి అధికారులు ప్రజాప్రతి నిధులు సమన్వయంతో కలిసి పని చేయాల్సి ఉంటుందని ఎంపీడీవో చంద్రకుమారి అన్నారు. కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు పంచాయితీ స్థాయి అధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పలు అధికారులతో పాటు ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్ పాల్గొని పంచాయతీలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడానికి పలు విషయాలను తెలియజేశారు. సౌకర్యాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి వెనకంజ వేయకుండా నిధులు విడుదల చేస్తూ ఉందని దానిని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రకుమారి ఈవో పిఆర్ డి తారకేశ్వరి ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి తిరుపతి పట్నాయక్, పలువురు కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యూఎల్ఐపీతో ప్రీమియం రైడర్ మినహాయింపు అంటే ఏమిటి? ఎందుకు ఎంచుకోవాలి?

టెక్కలి, జనవరి 18, ప్రభాతవార్త

దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి, పెట్టుబడిదారులు విభిన్న ఆర్థిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. ఈక్విటీ, స్థిర ఆదాయ సాధనాలు, టర్మ్ ప్లాన్ అలాగే యూఎల్ఐపీ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్) వారి పోర్ట్‌ఫోలియోలో ఉంచుకుంటారు. పదవీ విరమణ, ఉన్నత విద్య, ఇల్లు కొనడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలతో ఈ ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు కాబట్టి, ఈ బీమా పాలసీలను ఆపరేషనల్ గా ఉంచడం అత్యవసరం. అయితే, పాలసీదారుల్లో కొందరు లేదా వారి నామినీలు మరణం వంటి దుర దృష్టకర సంఘటన జరిగినప్పుడు తమ పాలసీ కొనసాగింపును కోల్పోవచ్చు. కానీ, ఎంత కష్టమైనా పాలసీ లాప్స్ కావటాన్ని మాత్రం తప్పక నివారించాలి. వైవర్ ఆఫ్ ప్రీమియం రైడర్ కొనుగోలు చేయ డం ద్వారా ఇది సాధ్యం చేయవచ్చు. వైవర్ అఫ్ ప్రీమియం అనేది ఒక ముఖ్యమైన రైడర్, ఇది ప్రీమి యం చెల్లించనందుకు పాలసీ లాప్స్ కాకుండా చూసుకోవడానికి బీమా ప్లాన్‌తో పాటు కొనుగోలు చేయ డానికి ప్రోత్సహించబడుతుంది. మరో మాటలో చెప్పాలంటే, పాలసీదారుడు ఈ రైడర్‌ని ఎంచుకున్న ప్పుడు, పాలసీదారు మరణించిన తర్వాత ముగిసే యులిప్, పాలసీ కాలం ముగిసే వరకు కొనసాగుతుంది.

# శత శాతం హామీలు అమలు చేసిన సీఎం జగన్

హిరమండలం, జనవరి 18, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను 100కి 100 శాతం నెరవేర్చారని హిరమండలం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా హిరమండలం వంశధార నిర్వాసితులకు అదరపు నష్టపరిహారం రూ.216.75 కోట్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని నష్టపరిహారం తీసుకున్న ప్రతినిర్వాసితులు సంక్రాంతి పండుగను చాలా ఘనంగా జరుపుకున్నారని ఆయన అన్నారు. రామరాజ్య స్థాపన కోసం ప్రజల వద్దకు పాలన.. ఉండాలని ఉద్దేశ్యంతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. విద్య ఆరోగ్యం పట్ల ఆయన చేసిన కృషి మరువలేనిది అని గతంలో ముఖ్యమంత్రి పలాస వచ్చిన సందర్భంగా హిరమండలం మండలానికి గర్ల్స్ హైస్కూల్ మంజూరు చేస్తారని హామీ ఇచ్చారని తెలియజేశారు. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి కలెక్టర్‌కి ఇవ్వటం జరిగిందని చెప్పారు. దబ్బ గూడ గిరిజన గ్రామానికి పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి రోడ్డును కూడా మంజూరు చేసి పనులు పూర్తి చేయించారని గిరిజనుల గ్రామాల్లో గిరిజనులుకు భూమి పట్టాలను పంపిణీ చేశారని, ఆయా గ్రామాల్లో గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ప్రతి అవ్వకు ప్రతి తాతకు రూ.3వేలు పెన్షన్ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత, దేశంలో జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని అలాగే పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతిని ఎమ్మెల్యేగా మళ్ళీ గెలిపించాలని ప్రజలును కోరారు. హిర మండలం పిఎస్సి చైర్మన్ ఏవి సురేష్ మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్లి చిన్నారావు గొట్ట సర్పంచ్ ప్రతినిధి వంజారాపు జ్యోతి, ఆర్ అండ్ ఆర్ ఆర్టీసీ కాంప్లెక్స్ సర్పంచ్ ప్రతినిధి ఎందవ ప్రసాద్ ఉప సర్పంచ్ వెలమల బాలరాజు సచివాలయాల కన్వీనర్లు మీసాల శంకర్రావు వారణాసి సింహాచలం పెద్దిన బుల్లి పొట్నూరు సింహాచలం నక్క ఆనందరావు తొనంగి మాధవరెడ్డి బూర శ్రీనివాసరావు పుల్ల వెంకటరమణ గొర్లె సురేష్ సిమ్మ తేజ అంబావిల్లి ఎంపీటీసీ ప్రతినిధి లుకాలాపు ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.

# ఎన్టీఆర్ పేదల దేవుడు



ఇచ్చాపురం, జనవరి 18, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు పేదల దేవుడు అని ఎమ్మెల్యే బెందాలం అశోక్ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, రాష్ట్ర కార్యదర్శి సాలీనా ఢిల్లీ, నందికి జానీ, కౌన్సిలర్లు ఆసి లీలరాణి, పత్రి తవిటయ్య, దిలీప్, కాళ్ల జయదేవ్ యాదవ్, సుభాష్ రౌలో, సదానంద పండా, లోపిటి పద్మనాభం, నర్తు అప్పారావు, సాడి సహదేవ్ రెడ్డి, సంతోష్ రథో, కొండ శంకర్ రెడ్డి లోహిదాసు, గణపతి, మోహన్ రావు, జిలాని, కృష్ణయ్య, కురాస్వామి, కాళ్ళ అర్జున్ తిప్పన భాస్కర్, వెంకట్రావు, ధర్మరాజు, రెయ్యి జానీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# నిరుపేదల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్ ఇన్‌చార్జ్ జయక్రిష్ణ

సీతంపేట,జనవరి 16 ప్రభాతవార్త



బడుగు,బలహీన,నిరుపేదల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు అని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీడీపి కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు ఎన్‌టిఆర్ హయాంలో నిరుపేదలు ఎదుర్కొంటున్న ఆకలికేకలను గుర్తించి రూ.2కే కిలోబియ్యం ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.బడుగు,బలహీన వర్గాల కోసం అప్పట్లో అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత నందమూరి తారకరామారావుదేనని అన్నారు.ఆయన ఆశయాలను పునికిపుచ్చుకొని నేడు నారా చంద్రబాబునాయుడు ఆ దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,తెదేపా సీనియర్ నాయకులు నాగేశ్వరరావు,బీసి సెల్ అధ్యక్షులు ఆర్ రంగనాథం,ఎస్సీ సెల్ అధ్యక్షులు గంటా సుధ,పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన

సీతంపేట,జనవరి 18 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పక్కాగా ఉండాలని ఐటిడిఎ పీవో,ఎన్నికల రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి సూచించారు.గురువారం మండలం లోని ఆడలి,వజ్జాయిగూడ,కోడిశ గ్రామాలను సందర్శించి అక్కడ పోలింగ్‌బూత్‌లలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.ఆమె పరిశీలనలో పోలింగ్‌బూత్‌ల్లో కొన్ని సౌకర్యాలు లేకపోవడం పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసారు.

## సికెల్‌సెల్ ఎనిమియా టెస్ట్‌లు చేయాలి

ఐటిడిఎ పరిధిలోని అన్ని గిరిజన గ్రామాల్లో సికెల్‌సెల్ ఎనిమియో టెస్ట్‌లు చేయాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు.గురువారం మండలంలోని జిల్లేడుపాడు గ్రామంలో వైద్య సిబ్బంది చేస్తున్న టెస్ట్‌లను పీవో పరిశీలించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు సికెల్‌సెల్ ఎనిమియో వ్యాధి పై గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు.సికెల్‌సెల్ పరీక్షలను గ్రామస్థులందరూ చేయించుకోవాలని సూచించారు.వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆడలీ వ్యూపాయింట్ నిర్మాణ పనులను పీవో కల్పనకుమారి పరిశీలించారు.పనులు నత్తనడకన సాగుతుండడం పై పీవో అసంతృప్తి వ్యక్తం చేసారు.దీనికి బాధ్యులను చేస్తు సంబంధిత ఏఇ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు.ఈ పరిశీలనలో పీవోతో పాటు డిఇ క్రిష్ణకుమార్,ఏఈ నాగభూషణరావు,సిబ్బంది ఉన్నారు.

# కొనసాగుతున్న నిరవధిక సమ్మె

సీతంపేట,జనవరి 18 ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతు వారు చేస్తున్న నిరవధిక సమ్మె 38వ రోజుకు చేరింది.దీనిలో భాగంగా గురువారం సంజాయిషీ నోటీసులు చేతిలో పట్టుకొని నిరసన శిబిరంలో పాల్గొన్న అంగన్‌వాడీ ఉద్యోగులందరు నిరసన తెలిపారు.తమ డిమాండ్‌లు పరిష్కారమయ్యేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ పార్వతీ,ఎ దర్శిమిలు పేర్కొన్నారు.ఈ శిబిరంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం కాంతారావు,వర్కర్‌లు పాల్గొన్నారు.

# పేదలు పెన్నిధి ఎన్‌టిఆర్

## ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్

కవిటి,జనవరి18ప్రభాతవార్త



పేదలు పెన్నిది సంక్షేమ పలాల వారది మాజీ ముఖ్యమంత్రి నందమూర్తి తారక రామారావు అంటూ ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్‌పాటు మాజీ జెడ్‌పిటిసిలు బెందాళం రమేష్,పొందల క్రిష్ణారావులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.ఈమేరకు గురువారంనాడు స్వర్గీయ ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భముగా కవిటి పాతబస్టాండ్‌లోగల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అలానే కవిటి సిహెచ్‌ఎన్‌సిలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భముగా ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్‌తోపాటు పలువురు దేశంనేతలు రక్తదానం శిబిరం నిర్వహించి అందులో రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భముగా ఎమ్మెల్యే ఆశోక్ మాట్లాడుతూ దేశంలోనే పేదలకు సంక్షేమ పథకాలును ఏర్పాటు చేయడం,రాజకీయ ప్రావీణ్యత కల్పించడం అణగారిని వర్గాలకు అన్ని రంగాల్లో ఉత్తములు తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే చెల్లిందని ఘంటాపథం తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ జిల్లాకోప్సన్ సదానందరౌళో,నేతలు కొర్రాయి వాసుదేవరావు,మాజీ ఎఎంసి ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ,మండలపార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్,బార్ల చిన్నబాబు,బెందాళం విజయక్రిష్ణ,ప్రగడ మణిబాబు,వజ్జ రంఆరావు,జిల్లా తెలుగుదేశం వ్యయసాయ కార్యదర్శి పుల్లట సంతోష్,నర్తు పురుషోత్తంలతోపాటు పలువురు మాజీ ఎంపిటిసిలు సర్పంచ్‌లు నేతలు పాల్గొన్నారు.

# రాజకీయాల కతీతంగా బెంతులకు న్యాయం జరగాలి

## ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్-బెంతులకు అండగా నిలుస్తాం:కడియాల ప్రకాష్

కవిటి,జనవరి18ప్రభాతవార్త



రాజకీయాల కతీతంగా బెంతులకు న్యాయం జరగాలంటూ ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్‌తోపాటు కవిటి ఎంపిపి ప్రతినిధి,వైసిపి మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,అలానే కవిటిమండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావులు ముక్తకంఠంతోపాటు పిలుపు నిచ్చారు.గురువారంనాడు బెంతులు చేపడుతున్న ఎస్‌టి కుల దృవీకరణ పత్రాల మంజూరు విషయంపై చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భముగా స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ సంఘీబావం తెలిపారు.అనంతరం వైసిపి మండలపార్టీ అధ్యక్షులు ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్‌తోపాటు మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావులు సంయుక్తంగా మండల సర్పంచ్‌లుతోపాటు సంఘీబావం తెలిపారు.ఈ సందర్భముగా వారంతా ఒకేబాట...ఒకే మాట అంటూ ఆర్థిక,సామాజిక విధ్యా,రాజకీయ పరంగా వెనుకబడి ఉన్న బెంతుల న్యాయమైన కోర్కె తీరాలంటూ అన్నారు.ఎమ్మెల్యే డాశోక్ మాట్లాడుతూ బెంతులకు తెలుగుదేశంపార్టీ అధికారాల్లో ఉన్నప్పుడు న్యాయం జరిగిందని అన్నారు.ఎది ఏమైనా వారి న్యాయమైన కోర్కె విషయంలో రాజకీయాలు లేకుండా చిత్తశుద్దితో వారికి జరగడంలో అందరం సహకరించాలని కోరారు.ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ మాట్లాడుతూ బెంతుల విషయంలో ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ విషయంలో వారికి జరిగిన అన్యాయంపై చిత్తశుద్దితో మనమంతా వారికి వెన్నుదన్నుగా నిలిచివారి న్యాయమైన కోర్కె సాదించేందుకు మేమంతా పార్టీ తరుపున ప్రయత్నాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో సర్పంచ్‌లు బద్రి ప్రకాష్,పూడి హరిప్రసాద్,రవి ప్రధాన్,బైపల్లి హనుమంతు,ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య,మాజీ ఎంపిపి పిఎం తిలక్‌లతోపాటు మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,పొందల క్రిష్ణారావు,మాజీ జిల్లాకోప్సన్ సదానందరౌళో,కొర్రాయి వాసుదేవరావు,బార్ల చిన్నబాబు,బావన రవిలతోపాటు పలువురు తెలుగుదేశం ప్రజాప్రతినిధులు,నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Army No: 5025650N, Rank :RFN/GD **Peddinti Chandra Rao, S/o late Peddinti Chinna Dandasi** at Savara Marripadu Village, Marripadu Post, Meliaputti Mandal Srikakulam District, A.P-532215. After marriage my wife name **PEDDINTI LALITHA, W/o Peddinti Chandra Rao,** but her name is **JANNI LALITHA,** W/o **Peddinti Chandra Rao.** For Prof of FSD name I want change **JANNI LALITHA** Date of birth is17-06-1993. This is inform to all public, vide affidavit dated : 12.01.2024 for all purposes.

19-1Pg10:Layout 1 1/1/02 5:57 AM Page 1



# క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్

## సింగిల్స్‌లో ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** భారత్‌లోజరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో భారత స్టార్‌షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత పొందాడు. గురువారం ముగిసిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్‌లో ప్రణయ్ 20-22,21-14, 21-14 తేడాతో భారత్‌కే చెందిన ప్రియాంశు రజావత్‌ను



ఓడించాడు. తొలిసెట్‌లో ధాటిగా ఆడిపైచేయి సాధించిన రజావత్ ఆ తర్వాత తేలిపోయాడు. ప్రణయ్ వరుస రెండు సెట్లు గెలిచి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లాడు. ఇక పురుషుల రెండో రౌండ్‌లో భారత స్టార్ షట్లర్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు 21-14, 21-15తేడాతో యంగ్ పొహన్ లుచింగ్ యావో(తైవాన్)లపై విజయం సాధించారు. రెండుసెట్లలోనూ దూకుడుగా ఆడిన సాత్విక్‌చిరాగ్‌లు ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశమివ్వకుండా గేమ్‌ను సొంతంచేసుకుని క్వార్టర్స్‌కు చేరారు. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో థాయిలాండ్ స్టార్‌ప్లేయర్ కున్లావత్ వితిద్సరన్ 21-16,20-22, 21-23 తేడాతో హాంకాంగ్:కు చెందిన లీచెక్‌యీచేతిలో ఓడిపోయాడు. మరోమ ఆచ్‌లో మూడో సీడ్ లిషి ఫెంగ్ ఛూఐనా క్రీడాకారిణి 14-21, 21-13, 9-21 తేడాతో అన్‌సీడెడ్ ప్లేయర్ జపాన్‌కు చెందిన కోకి వటనబె చేతిలో ఓడిపోయాడు.

ఫిబ్రవరిలో ఎఫ్‌ఐఎమ్

# వరల్డ్ చాంపియన్‌షిప్

## తొలిసారిగా పాల్గొంటున్న ఐఎన్‌డిఇ రేసింగ్ టీం

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎఫ్‌ఐఎమ్ వరల్డ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా ఓభారతీయ రేసింగ్ టీమ్ పాల్గొనబోతుంది. హైదరాబాద్‌కు చెందిన కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ఈజట్టును సొంతం చేసుకుని తొమ్మిదేళ్ల కాలానికి ఒప్పందం చేసుకుంది. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌డిఈ జట్టును ప్రకటించింది. ఇండి రేసింగ్ నుంచి ఐశ్వర్య, సాంద్రా గోమెజ్‌లు రైడ్ చేయనున్నారు. ఈసందర్భంగా రేసింగ్ వ్యవస్థాపకులు అబిషేక్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌పై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇండి రేసింగ్ ప్రారంభంతో రేస్‌ట్రాక్‌లో మాత్రమే కాకుండా సుస్థిరత్వం, లింగసమానత్వం, వినూత్నత స్ఫూర్తిని ప్రోత్సహించడంలో కొత్త పుంతలు తొక్కలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. భారతదేశం యొక్క మొట్టమొదటి గ్లోబల్ మోటార్ స్పోర్ట్స్ టీమ్‌ను స్థాపించడం ద్వారా కొత్తతరం భారతీయ రైడర్‌లను ప్రేరేపించాలని అనుకుంటున్నామన్నారు. రేసర్ ఐశ్వర్య ప్రిస్సే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ ప్రాతినిథ్యం వహించడం, వారిని గర్వపడేలా చేసే లక్ష్యంలో భాగస్వామ్యం కావడం ఒక ప్రత్యేక అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.కాగా ఈరేసింగ్ ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్‌లాండ్‌లలోని ట్రాక్‌లను అధిగమించి ,భారతదేశానికి చేరుకోవడంతో ముగుస్తుంది.



# మరో రెండు పొట్టికప్‌లు షురూ

## నేటినుంచి ఐఎల్‌టి20, బిపిఎల్20

**న్యూఢిల్లీ:** పొట్టిక్రికెట్ అభిమానులకు మంచి మజా ఇచ్చేందుకు కొన్ని దేశాల ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. టి20 ప్రపంచకప్‌కు ముందుఅన్ని జట్లకు సన్నాహకంగా జరిగే లీగ్‌క్రికెట్ ఇప్పటికే షురూ అయింది. తాజాగా మరో రెండు లీగ్‌లు శుక్రవారం నుంచి మొదలవుతున్నాయి. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్ వేదిగా రేపటినుంచి ఇంటర్నేషనల్ లీగ్ టి20తోపాటు బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌ప్రీమియర్ లీగ్‌లు మొదలవుతాయి. ఇప్పటికే ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ లీగ్, దక్షిణాఫ్రికాలో ఎస్20ద్వారా పొట్టిక్రికెట్ అభిమానులకు టి20 వినోదం అందుతుంటేరేపటి నుంచి మరింతగా డోస్ పెరుగుతుంది. అరబ్బుల అడ్డా యుఎఇ, అబూదాబి, షార్జాలు వేదికగా ఐఎల్‌టి20 మొదలవుతోంది. మొత్తం 34 మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఈ లీగ్‌లో ఇది రెండోసీజన్. ఆరుఫ్రాంచైజీలు ఉన్న ఈ లీగ్‌సైతం మినీ ఐపిఎల్ వంటిదే ఆరింటిలో నాలుగు ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్, అబూదాబి నైట్‌రౌఐడర్స్, దుబాయ్‌కానయపిటల్స్, గల్ఫ్‌జెయింట్స్ భారత వ్యాపారులకు చెందినవే. గల్ఫ్‌జెయింట్స్ ఆదానిఫ్రాంచైజీ విజేతగా నితలిచిన ఈ సీజన్‌లో ఈసారి పలువురు అంతర్జాతీయ స్టార్‌క్రికెటర్లు వస్తున్నారు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్‌ప్రకటించిన డేవిడ్ వార్నర్‌తోపాటు కివీస్‌పేసర్‌ట్రెంట్ బౌల్ట్, విండీస్ వీరులు సునీల్‌నరైన్, ఆండ్రీ రసెల్, డ్వేన్‌బ్రావో, హెట్మెయిర్, మార్టిన్‌గప్టిల్ వంటి వాళ్లు రానున్నారు. 19నుంచి ఫిబ్రవరి 17వరకూ ఈలీగ్‌లోని మ్యాచ్‌లు దుబాయిలో 15, అబూదాబిలో 11, షార్జాలో ఎనిమిది మ్యాచ్‌లు జరుగుతాయి. రాత్రి 8 గంటలనుంచి మ్యాచ్‌లు మొదలవుతాయి. జీఛానెల్‌లో ఈ ప్రసారాలువస్తున్నాయి. ఇక పదోసీజన్‌గా బంగ్లాప్రీమియర్‌లీగ్ బిపిఎల్19నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ సాగుతాయి. ఏటుజట్లు వస్తునానననయి.పాక్‌ప్లేయర్ బాబర్ ఆజమ్ వంటి స్టార్‌లు ఉన్నారు. ఖుల్నా టైగర్స్, దర్దంతో డాకా, కొమిలి యా విక్టోరియన్స్,ఛతోగ్రామ్ ఛాలంజెర్స్, సిష్లట్ స్ట్రైకర్స్, ఫార్చ్యూన్ బారిస్టల్, రంగాపూర్‌రైడర్స్ పోటీల్లో ఉనాననయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న ఎస్ఎ20, ఐఎల్టీ ముగిసాకా మరికొందరు ఆటగాళ్లు బిపిఎల్‌కు వస్తారు.

# అఫ్ఘాన్‌కెప్టెన్ సమ్మతితోనే రోహిత్ రెండోసారి బ్యాటింగ్

## ఇంతకూ రిటైర్ట్ హార్ట్ అయినట్లా లేక రిటైర్డ్ నాటౌటా?




**బెంగళూరు:** భారత్ ఆఫ్ఘన్ జట్లమధ్య బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగినమూడో టి20 మ్యాచ్ అత్యంత నాటకీయంగా ముగిసింది. రెండుసార్లు సూపర్ ఓవర్‌కు దారితీసిన ఈమ్యాచ్‌లో భారత్ అద్వితీయమైన విజయం సాధించింది. తొలిసూపర్‌ఓవర్‌లో రోహిత్‌శర్మ అజ్మతుల్లావేసిన ఓవర్‌లో రెండు భారీ సిక్సర్లు బాది ఆరోబంతికేక్రీజును వదిలేసాడు. ఆ సమయంలోరింకూసింగ్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రోహిత్ ఎందుకు బయటకు వెళ్లాడు? రోహిత్ రిటైర్డ్ హార్ట్‌గా ఔట్ అయ్యాడా? అలా వెళ్తే రెండోసారి ఎందుకు బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇంతకూ నిబంధనలు ఏమిటి? అన్న చర్చసాగుతోంది. 17 పరుగులుచేయాల్సి ఉండగా మొదటి సూపర్‌ఓవర్‌లో భారత్ ఐదు బంతుల్లో 15పరుగులుచేసింది.చివరి బంతికి రెండు సింగిల్స్ తీయాల్సి ఉంటే అలిసిపోయిన హిట్‌మ్యాన్ పెవిలియన్‌కు చేరాడు. అయితే ఇది రిటైర్డ్ ఔట్, రిటైర్డ్ నాట్‌ఔట్ అనేది క్లారిటీలేదు. కానీ రోహిత్ రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ సూపర్ ఓవర్‌లో ఔట్ అయితే తర్వాత సూపర్‌ఓవర్‌లో బ్యాటింగ్‌కు రావడానికి ఆస్కారం లేదని ఉంది. ఇక్కడ డిస్మిస్ అనేదే కీలకం. అయితే రోహిత్‌ఔట్ కాలేదు.టీమిండియా హెడ్‌కోచ్ ద్రావిడ్ తోపాటు ఇతరనరకికెట్‌పండితులు రోహిత్‌నిర్ణయాన్ని రిటైర్డ్ ఔట్‌గానే పిలుస్తున్నారు.ఇక క్లాజ్ 25.4.2 ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ గాయం లేదా అస్వస్థతకారణంగా క్రీజును వదిలితే తిరిగి మరో సూపర్‌ఓవర్‌లోనూ బ్యాటింగ్‌కు రావచ్చు. అలాకాకుండా ఆ బానయటర్‌రిటైర్‌నడ నాటౌట్‌గానే పరిగణిస్తారని ఉంది. అయితేప్రత్యర్థి జట్టు సారధి సమ్మతితోమళ్లీ బ్యాటింగ్‌కు రావచ్చు అనికూడా ఉంది. ఈప్రకారం రెండోసారి రోహిత్ ఆఫ్ఘన్‌సారధి ఇబ్రహీం జద్రాన్ సమ్మతితోనే వచ్చాడని స్పష్టం అవుతోంది.



# డీప్‌ఫేక్ విడియోపై సచిన్ ఫిర్యాదు!

**ముంబయి:** సెలబ్రిటీల డీప్‌ఫేక్ విడియోలు ఆందోళన కలిగిస్తున్నాయి. మాస్టర్ బ్లాస్టర్‌సచిన్ టెండుల్కార్‌కు సంబంధిం చిన డీప్‌ఫేక్ విడియో ఇటీవల నెట్టింట్లో వైరల్ అయింది. ఈ వ్యవహారంలో ఒక గేమింగ్‌కంపెనీ యజమానిపై ముంబయి పోలీసులు కేసులునమోదుచేసారు. ప్రముఖ నటి రష్మిక డీప్‌ఫేక్ విడియోసంచలనం కలిగించింది ఆ తర్వాత ఎంతో మంది సెలబ్రిటీలు ఈ టెక్నాలజీ బాధితులయానయరు. సినీప్రముఖులు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. తాజా సాంకేతికతను వినియోగించుకుని కొందరు సచిన్ టెండూల్కర్ డీప్‌ఫేక్‌ను సృష్టించారు. స్కై వార్డ్ ఏవియేటర్ క్వెస్ట్ అనే గేమింగ్ యాప్‌కు సచిన్‌ప్రచారంచేస్తున్నట్లు అందులో ఉంది. అయితే ఈ విడియోలో ఉన్నది తాను కాదంటూ వివరణ ఇచ్చారు. టెక్నాలజీని విచ్చలవిడిగా దుర్వినియోగంచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సచిన్ పిఏ ముంబయి క్రైమ్ బ్రాంచ్‌పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ వ్యవహారంలో తాజాగా ఈ గేమింగ్‌కంపెనీయజమానిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# రడుకాను, రిబాకినాకు షాక్

## రెండో రౌండ్‌లోనే ఓటమి



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ రెండో రౌండ్‌లోనూ పస్టార్ ప్లేయర్లకు షాకులు తప్పడంలేదు. గత ఏడాది మూడు సర్జరీలతర్వాత కొదినదరోజులకే టెన్నిస్ రాకెట్‌పట్టుకున్న బ్రిటన్ స్టార్ ప్లేయర్ ఎమ్మా రడుకానుతోపాటు గత ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ రిబాకినాలా పోరాటం రెండోరౌండ్‌లోనే ముగిసింది. మెల్‌బోర్న్‌లోని షోకోర్ట్ 2 వేదికగా ముగిసిన మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌పోరులో రడుకాను, 4-6, 6-4, 4-6 తేడాతో చైనాకు చెరందిన యఫన్ వాంగ్‌చేతిలో ఓటమి చవిచూసింది. ఆట జరుగుతున్నంతసేపు రడుకాను అలిసిపోయినట్లు కనిపించింది. రెండోరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. గత ఏడాది మహిళల సింగిల్స్ రన్నరప్ కజకిస్తాన్‌క్రీడాకారిణి రిబాకినా పోరాటంకూడా రెండోరౌండ్‌లోనే ముగిసింది. మరో స్టార్‌ప్లేయర్ పోలండ్ సంచలనం టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌మాత్రంమూడో రౌండ్‌కు చేరింది. రాడ్‌లీవర్ ఎరీనాలోజరిగిన మ్యాచ్‌లో గత సీజన్ రన్నరప్ రిబాకినా 4-6,6-4,6-7 తేడాతో రష్యాకు చెందిన అన్నా బిల్కినోవాచేతిలో ఓడింది. గ్రాండ్‌స్లామ్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘ బ్రేక్‌గా సాగిన ఈమ్యాచ్‌లో రిబాకినాకు షాక్ తప్పలేదు. రెండు గంటల 46 నిమాషాలపాటు సాగిన ఈపోరులో రిబాకినా బిల్కినోవా ఢీ అంటే ఢీ అన్నట్లుగా పోరాడినా చివరికి కజకిస్తాన్ అమ్మాయికి ఓటమి తప్పలేదు.

# జైస్వాల్,పటేల్‌ల దూకుడు

## ఐసిసి ర్యాంకుల్లో టాప్‌టెన్‌లో చోటు

**దుబాయి:** ఐసిసి తాజాగా విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తాచూపించారు. బ్యాటింగ్‌లోయశస్విజైస్వాల్, బౌలింగ్‌లో అక్షర్‌పటేల్ టాప్‌పదిలోకి దూసుకువచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌తో రెండో టి20లో మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన యశస్వి ఏడుస్థానాలు మెరుగుపడి ఆరోస్థానానికి రాగా ఇదే సిరీస్‌లో విశేషంగా రాణించిన అక్షర్‌పటేల్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకి ఐదోప్లేస్‌కు చేరాడు.అఫ్ఘన్ సిరీస్‌లో ఆడనప్పటికీసూర్యకుమార్‌యాదవ్ టాప్‌ప్లేస్‌ను కాపాడుకోగా ఆఫ్ఘన్ సిరీస్‌కు దూరమైన రుతురాజ్ ఓస్థానం కోల్పోయి తొమ్మిదోప్లేస్‌కు చేరాడు. ఆ జాబితాలో ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజమ్, ఎయిడెన్ మార్క్‌రమ్‌రెండునుంచి ఐదుస్థానాల్లో నిలిచారు.బౌలింగ్‌ఫరంగాచూస్తే ర్యాంకింగ్స్‌లో అక్షర్‌పటేల్ ఎఫెక్ట్‌సహచర బౌలర్ రవిబిష్ణోయ్‌పై పడింది. ర్యాంకింగ్‌లో బిష్ణోయ్ ఏకంగా నాలుగుస్థానాలు పడిపోయి ఆరోప్లేస్‌కు చేరాడు. జింబాబ్వే సిరీస్‌లో రాణించిన లంకబౌలర్లు హసరంగ తీక్షణ ఒకటిరెండుస్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా మూడోస్థానానికి వచ్చారు. అదిల్‌రషీద్ అగ్రస్థానంలో ఉంటే అకీల్ హొసేన్ ఓస్థానం మెరుగు పడి రెండోస్థానానికి చేరాడు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మరో సారి అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ఓ దశలో 900 పాయింట్ల మేర నష్టపోయిన సెన్సెక్స్ తర్వాత మళ్లీ కొంత కోలుకుంది. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 21,450పాయింట్ల స్థాయి దిగువన ముగిసింది. క్రితం ముగింపు 71,500.76 పాయింట్లతో పోలిస్తే 400 పాయింట్లకుపైగా నష్టపోయి 71,018.86 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 313.90 పాయింట్లు నష్టపోయి 71,186.86 పాయింట్లు వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 109.70 పాయింట్లు నష్టపోయి



21,462.25 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 2 పైసలు బలపడి రూ.83.12 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 78.29 డాలర్లు ఉండగా, బంగారం ఔన్స్ ధర దర 2011 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పసిడి నిల్వల్లో అమెరికా టాప్..నెదర్లాండ్స్ లాస్ట్

## టాప్ పది దేశాల్లో తొమ్మిదోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఏ దేశంలో అయినా సరే ఖజానాలో బంగారం నిల్వలు ఎక్కువ ఉన్నాయంటే ఆ దేశం ఆర్థిక స్థిరత్వానికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతిదేశం కూడా ఎంతోకొంత బంగారం నిల్వచేస్తుంటాయి. వీలున్నప్పుడల్లా వాటిని పెంచుతుంటాయి. దేశ కరెన్సీ విలువను కూడా బంగారం నిల్వలు ప్రభావితంచేస్తాయి. సురక్షితమైన పెట్టుబడి సాధనంగానూ దీన్ని పరిగణిస్తారు. అత్యధిక బంగారం నిల్వలు ఉన్న దేశాల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. అమెరికాలో అయితే 8133.46 టన్నులు బంగారం ఉంది. వాటి విలువ 4,89,133.74 మిలియన్ డాలర్లుగా ఉంది. జర్మనీలో అయితే 3352.65 టన్నులు కాగా విలువలు 2,01,623.07 మిలియన్ టన్నులుగా చెపుతున్నారు. ఇటలీలో అయితే 1,47,449.64 మిలియన్ డాలర్ల విలువైన 2451.84 టన్నుల బంగారం ఉంది. అలాగే ఫ్రాన్స్‌లో 1,46,551.80 మిలియన్ డాలర్ల విలువైన 2436.88 టన్నులు పసిడి నిల్వలుంటే రష్యాలో 1,40,287.50 మిలియన్ డాలర్ల విలువైన 2332.74 టన్నుల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. చైనాలో అయితే 1,32,795.43 మిలియన్ డాలర్ల విలువైన



21.91.53 టన్నుల బంగారంఉంది. స్విట్జర్లాండ్‌లో 62,543.91 మిలియన్ డాలర్ల విలువైన 1040 టన్నుల బంగారం ఉంటే జపాన్‌లో 50,875.51 మిలియన్ డాలర్ల విలువైన 845.97 టన్నుల బంగారం ఉంది. ఇక భారత్‌పరంగా చూస్తే 48,157.71 మిలియన్ డాలర్ల విలువైన 800.78 టన్నుల బంగారు నిల్వలున్నాయి. నెదర్లాండ్స్‌లో 36,832.02 మిలియన్ డాలర్ల విలువైన 612.45 టన్నుల బంగారం ఉంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో ఉంటే చిట్టచివరి రెండు స్థానాల్లో భారత్ నెదర్లాండ్స్ ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం పెరగాలంటే ఇలాంటి దేశాల్లో బంగారం నిల్వలను కూడా సమృద్ధిగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ఆర్థికరంగ నిపుణులు సూచిస్తున్నారు.

# ఐపిఒకు స్విగ్గీ కసరత్తు..!

**బెంగళూరు, జనవరి 18:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒకు రానున్నది. ఇందుకోసం సెబీకి దరఖాస్తు చేసేందుకు కసరత్తులు చేస్తోంది. బహుశా మార్చి ఏప్రిల్ నెలల్లోనే ఐపిఒకు రావచ్చన్నది అంచనా. అయితే ఎంతమేర ఐపిఒ ఉంటుందన్నది మాత్రం స్పష్టం చేయలేదు. ఐపిఒతోపాటు ఆఫర్‌ఫర్‌సేల్, కొత్తగా ఇష్యూ వంటివి కూడా ఉంటాయి. అలాగే డిఆర్‌హెచ్‌పి, ఆర్‌హెచ్‌పి ఫైలింగ్‌కు ముందే ప్రతి ఐపిఒ ప్లేస్‌మెంట్ కూడా తీసుకోవచ్చని అంచనా. స్విగ్గీలో వినియోగరంగ ఇంటర్నెట్ దిగ్గజం ప్రోసస్ 32శాతం వాటాలు కలిగి ఉంది. అంతేకాకుండా ఈ ఇష్యూద్వారా తన వాటాలను కూడా లిక్విడేట్ చేయవచ్చని అంచనా. అమెరికా కేంద్రంగా ఉన్న ఇన్వెస్కో ఇంక్, స్థానికంగా బుండి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ స్విగ్గీ మాతృకగా ఉంది. ఇటీవలే ఈ సంస్థ నుంచి మరోసారి నిధుల సమీకరణ కూడా చేపట్టింది. స్విగ్గీ ఫుడ్ డెలివరీ వ్యాపారం లాభాలదిశగా ఉందని సిఇఒ శ్రీహర్ష మాజేటి వెల్లడించారు. కంపెనీ ప్రారంభించిన తొమ్మిదేళ్లలోనే లాభాలదిశగా ఉంది. ప్రపంచంలోని ఫుడ్ డెలివరీ సంస్థల్లో స్విగ్గీ కూడా ఒకటిగా నిలిచింది.




# 6 లక్షల టిసిఎస్ టెక్కీలకు అప్‌డేట్..

**న్యూఢిల్లీ, జనవరి 18:** గడచిన కొన్ని నెలలుగా దేశంలోని టెక్ ఉద్యోగులు అనేక ఆందోళనలను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి వ్యాపారాల్లో వస్తున్న నూతన మార్పులు దీనికి కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెద్ద సంచలనంగా మారిపోయింది. ఇప్పటికే ఇది అనేక రంగాల్లో ఉద్యోగుల కోతలను ప్రేరేపిస్తూ భయాలను పెంచుతోంది. ప్రస్తుతం టెక్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు దీనిని ముఖ్యమైన ఆయుధంగా వాడుకుంటున్నాయి. మార్కెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీలో అనుభవం ఉన్న పరిమిత సంఖ్యలో నైపుణ్యం కలిగిన కార్మికులు ఉండడం వల్ల భారతీయ ఐటి కంపెనీలు ఈ





రంగంలో ఎక్కువ ప్రాజెక్టులను చేపట్టలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ పరిస్థితిలోఇండియాలోని అతిపెద్ద ఐటిసేవలు, సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా ఉన్న టాటాలకు చెందిన టిసిఎస్ తన 5 లక్షలకుపైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు టెక్ పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పని చేసే అవకాశాన్ని కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ వద్ద పనిచేస్తున్న టెక్కీలకు తగిన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి వెల్లడించారు. ఇటీవలి మూడవ త్రైమాసిక ఫలితాలను విశ్లేషిస్తే డిసెంబర్ ముగిసేనాటికి టెక్ దిగ్గజం వద్ద మొత్తంగా 6,03,305మంది ఉద్యోగులు ఉన్నారు. జనరేటివ్ ఏఐ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. దీనికితోడు అప్లికేషన్ ప్రాంతాలు చిన్నవిగా ఉన్నాయి. ప్రస్తుతం 250 ఉత్పాదక ఏఐ ప్రాజెక్ట్‌లపై పనిచేస్తున్నట్లు టిసిఎస్ కొన్ని నెలల కిందట ప్రకటించింది. భవిష్యత్తులో ఏఐ అవసరాలకు అధిక డిమాండ్ ఉండే అవకాశం ఉన్నందున టిసిఎస్ ఇప్పుడు ఈ టెక్నాలజీపై పెట్టుబడి పెడుతోంది. టిసిఎస్ ఏఐ డాట్ క్లౌడ్ డివిజన్ ప్రెసిడెంట్ శివ గణేశన్ మాట్లాడుతూ ఉద్యోగులను ఏఐ నైపుణ్యంతో సన్నద్ధం చేయడంతో పాటు సరైన కంపెనీలతో భాగస్వాములుగా మార్చడం ఈ ప్రయాణంలో తొలి అడుగన్నారు.

# 'బోయింగ్' విమానాలకు ఆకాశ ఎయిర్ ఆర్డర్

**ముంబై, జనవరి 18:** పౌరవిమానయాన రంగంలోకి నూతనంగా అడుగుపెట్టిన 'ఆకాశ ఎయిర్' తన సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా 150 'బోయింగ్ 737 మ్యాక్స్' విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. 'మాక్స్ 10, 'మాక్స్ 8-200' శ్రేణి విమానాల కోసం తాజా ఆర్డర్ చేసినట్లు పేర్కొంది. కాగా 2021లో ఆకాశ ఎయిర్ 72 బోయింగ్ 737 మాక్స్‌లను బుక్ చేసుకుంది. గతేడాది మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. ఈ మొత్తంలో ఇప్పటికే 22 విమానాలను బోయింగ్ డెలివరీ చేసింది. ఇప్పుడు అదనంగా మరో 150 లోహ విహంగాల కొనుగోలుకు సిద్ధమైంది. తాజా ఆర్డర్‌తో కలిసి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. రానున్న ఎనిమిదేళ్లలో వీటి డెలివరీలను అందుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. 2022లో ఆకాశ ఎయిర్ తన సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం విమానయాన రంగంలో దీని మార్కెట్ వాటా 4శాతంగా ఉంది. ఇప్పటివరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఈ సంస్థ, త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం కనీసం 20 విమానాలు నడిపే ఎయిర్‌లైన్‌కే అంతర్జాతీయ కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభిస్తుంది. ఈ యేడాదిలోనే దోహా, రియాద్‌కు తొలి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఆకాశ ప్రణాళికలు చేస్తోంది.


# 20 నెలల గరిష్టానికి ఎల్‌ఐసి

**ముంబై, జనవరి 18:** ప్రభుత్వ యాజమాన్యంలోని ఎల్‌ఐసి సంస్థ ప్రపంచంలోని టాప్-5 ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటిగా ప్రస్తుతం కొనసాగుతోంది. ఐపిఒగా మార్కెట్లోకి అనేక అంచనాలతో వచ్చిన ఇన్సూరెన్స్ దిగ్గజం ఆ తర్వాత ఇన్వెస్టర్ల సొమ్మును నిండా ముంచి కొంత నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇదంతా అధిక వ్యాల్యుయేషన్ల వల్లే జరిగిందని తర్వాత తెలిసింది. కానీ ఇప్పుడు మాత్రం పెట్టుబడిదారులకు మంచి సమయం వచ్చిందని చెప్పుకోవచ్చు. గడచిన రెండు నెలలుగా ఎల్‌ఐసి స్టాక్ భారీగా పెరిగింది. ఈ కాలంలో షేరు ధర దాదాపు 45శాతం పెరిగి రూ.615 నుంచి రూ.893కి చేరుకుంది. అలాగే గత మంగళవారం స్టాక్ తొలిసారిగా బిఎస్ఇలో రూ.900 మార్క్‌కు చేరింది. దాదాపు 20 నెలల తర్వాత ఈ స్థాయికి షేర్ ధర చేరుకుంది. చాలా కాలం తర్వాత స్టాక్ గరిష్టాలకు చేరుకోవడంతో చాలా మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో షేర్ ధర స్వల్పంగా క్షీణతను నమోదు చేసింది. చాలా కాలంగా నష్టాలతో నిరాశకు గురైన పెట్టుబడిదారులకు ప్రస్తుత ర్యాలీలో మంచి ఊరట లభించింది. ప్రస్తుతం కంపెనీ ఈక్విటీ షేర్ల మార్కెట్ విలువ దాదాపు రూ.5.60 లక్షల కోట్లకు చేరుకుంది. దీంతో భారతదేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఎల్‌ఐసి 10వ స్థానానికి చేరుకుంది. ఎస్‌బిఐ తర్వాత విలువైన ప్రభుత్వ సంస్థగా కొనసాగుతోంది.




# ఇండస్ ఇండ్ బ్యాంకు నిరకలాభం రూ.2301 కోట్లు

**ముంబై, జనవరి 18:** ప్రైవేటు రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకు త్రైమాసిక ఫలితాల్లో నికరలాభం 17.2 శాతం పెరిగినట్లు ప్రకటించింది. అక్టోబరు డిసెంబరు కాలానికి గాను 2301 కోట్ల నికరలాభాలు ఆర్జించినట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు మాత్రం రూ.2277 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేసారు. అయితే నిపుణుల అంచనాలను సైతం అధిగమించి బ్యాంకు మంచి పనితీరు చూపింది. నికర వడ్డీ ఆదాయం కూడా 17.8శాతం పెరిగి రూ.5295 కోట్లకు చేరింది. నికరలాభాలు రూ.2301 కోట్లుకాగా స్థూల నిరర్ధక ఆస్తులు 1.92శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో 1.93శాతం నుంచి స్వల్పంగా తగ్గాయి. అలాగే నికర నిరర్ధక ఆస్తులపరంగా 0.57శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో చూస్తే 0.57శాతంగా ఉంది. వీటిలో ఎలాంటి మార్పులు లేవు. అయితే బ్యాంకు ఆర్థిక పరిపుష్టి మాత్రం పెరుగుతున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. మార్కెట్లు ముగిసిన తర్వాత ఆర్థిక ఫలితాలు వెలువడటంతో బ్యాంకు షేర్లపై పెద్దగా ప్రభావం చూపించలేదని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.